జనవరి, 2014

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 5 సంచిక: 12 పేజీలు: 68 వెల: రూ. 20/-

## గ్రామాభ్యుదయానికి సంక్రాంతి సంబరాలు ప్రతీక - రైతుల ఆనందానికి వేదిక



## నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు




మన టివి (సాప్‌నెట్) చానెల్ ద్వారా పంచాయితీ రాజ్ శాఖలో నూతనంగా ఎంపికైన వార్డు సభ్యులకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ వి. నాగిరెడ్డి ఐ.ఏ.ఎస్., పంచాయితీరాజ్ కమీషనర్ శ్రీ డి. వరప్రసాద్ ఐ.ఏ.ఎస్., అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని ఐ.ఏ.ఎస్., సెంటర్ హెడ్ ప్రా॥ సూర్యనారాయరెడ్డి



30 నవంబర్, 2013 తేదీన సివిల్ సర్వీస్-2011 బ్యాచ్‌కు చెందిన ఐ.ఆర్.ఎస్. అధికారులుకు ప్రాధమిక శిక్షణలో భాగంగా అపార్డు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలు మరియు పరిశోధనలు గూర్చి వివరిస్తున్న అపార్డు డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని ఐ.ఏ.ఎస్.



25-11-2013 తేదిన నూతనంగా ఎంపికైన ఆర్.డబ్ల్యు.ఎస్.&ఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు ప్రారంభమైన ఇండక్షన్ శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా॥ సి. నాగరాజు

ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 5 సంచిక: 12

జనవరి, 2014

ఎడిటర్
**జి.డి. ప్రియదర్శిని** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**డా॥ సి. నాగరాజు**
**హెచ్. కూర్మారావు**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ..... 2
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం క్రింద 97 లక్షల మందికి పనికల్పించాం ..... 3
గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరి ఎ.ఎం.ఆర్. అపార్డ్ సందర్శన ..... 3
మన టి.వి. (సాప్‌నెట్) ఛానెల్ ద్వారా గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు శిక్షణ ..... 4
సివిల్ సర్వీస్ 2011 బ్యాచ్ ఐ.ఆర్.ఎస్. అధికారులు శిక్షణలో భాగంగా అపార్డ్ సందర్శన ..... 5
మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం ..... 6
గ్రామీణాభివృద్ధి పై ఐదు జిల్లాల్లో సర్వే ..... 7
జనవరి 26, 1950 తేదిన గణతంత్ర రాజ్యంగా భారత్ అవతరణ - దాని పూర్వరంగం ..... 8
గ్రామ పంచాయితీలను సమర్థవంతంగా నిర్వహించడం ఎట్లా ? ..... 11
శాంతి, అహింసలతో వర్ణ వివక్షపై పోరాడిన మహోన్నత నాయకుడు నెల్సన్ మండేలా అస్తమయం ..... 15
జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం (ఎన్.ఆర్.హెచ్.ఎమ్) ..... 16
ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ ..... 20
గ్రామ పంచాయతీల పరిపాలనలో అధికారుల పాత్ర ..... 21
గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల విధులు - బాధ్యతలు ..... 22
గ్రామ ప్రణాళిక ..... 23
అసలైన పండుగ ..... 24
ప్రకృతి విపత్తులను ఎదుర్కోడంలో సైన్యం అసమాన సేవలు ..... 25
మహిళా సాధికారతలో మరో ముందడుగు ..... 27
2014 సంవత్సరంలో ప్రభుత్వ సెలవు దినాలు ..... 28
అపార్డ్ ఇస్తున్న సర్పంచుల శిక్షణపై - మహిళా సర్పంచుల అభిప్రాయాలు ..... 29
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ..... 32
ఖరీఫ్‌కు అనువైన పంటలు ..... 34
విపత్తులు - తుఫాన్లు ..... 38
నూతనముగా ఎన్నుకొనబడిన గ్రామపంచాయతీ సర్పంచులకు కొన్ని మార్గదర్శక సూత్రాలు ..... 42
పేదల ముంగిట్లో - ఉపాధి స్మార్ట్ బ్యాంకు ..... 43
జీవ వైవిధ్య చట్టం, నియమావళి దాని వినియోగం ..... 45
గ్రామీణాభివృద్ధికి బాటలు వేసే 'పులి చింతల' ..... 47
నైతిక విలువల ఆవశ్యకత ..... 48
పచ్చదనం పెంచి అనంత "పూర్" ను అనంత (పు) రంగా మార్చుకుందాం ..... 50
క్యాన్సర్ వ్యాధి - కారణాలు - నివారణ పద్ధతులు ..... 52
గోధుమ గడ్డితో ఆరోగ్యం ..... 55
భారత దేశంలో పారిశుద్ధ్యం కొరకు తీసుకోంటున్న చర్యలు ..... 56
జిల్లా శిక్షణా సభ్యుల వర్క్‌షాప్ ..... 57
రాష్ట్ర జి.ఓ. - ఎన్.జి.ఓ.ల సమావేశం ..... 57
జార్ఖాండ్ పంచాయితీ సర్పంచులకు అపార్డ్‌లో శిక్షణ ..... 58
ద్రాక్ష పంట ఎంతో లాభదాయకం ..... 59
బంజరు భూముల్లో బంగారం పండును.... ఇందిరజల ప్రభ ఓ సామాజిక ప్రగతి ..... 63

# సంక్రాంతి సంబరాలు – గ్రామాభివృద్ధికి ప్రతీక

భారత దేశం వ్యవసాయిక దేశం. నేటికీ 68.02% ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత రంగాల మీద ఆధారపడి జీవిస్తున్నారు పంటలు చేతికి వచ్చినపుడు వారి కుటుంబాలకు ఆనందానికి తగిన రూపం తెస్తుంది. సంక్రాంతి వెలుగులు ఆంధ్రుల నాగరికత, సంస్కృతికి ప్రతిబింబాలు. భోగి మంటలు ఆ కాలపు చలిని పారద్రోలి నూతన వాతావరణాన్ని సృష్టిస్తుంది. గ్రామాలలో గాదెలలో ధాన్యంతో నిండిన బస్తాలు, చిరుధాన్యాలైన కందులతో పల్లెల్లో వంటకాలతో ఆ మూడు రోజుల పండుగ ఎంతో ముచ్చటను కలిగిస్తుంది.

నూతన వస్త్రాలతో గ్రామంలో యువతీ యువకులకూ చూడముచ్చటగా గొబ్బెమ్మలు పెట్టి, గంగిరెద్దుల వారు, హరిదాసుల ఆశీర్వచనాలతో ధాన్యాన్ని ధానం చేయడం సర్వసాధారణం. కాని నేడు గ్రామాలలో కూడ నూతన సంస్కరణ జాడలు సోకి పల్లె వాతావరణాన్ని పూర్తిగా మార్చి వేసింది. ఎద్దుల బండ్ల స్థానంలో ట్రాక్టర్లు వచ్చి వ్యవసాయపు పనులకు విరివిగా ఉపయోగించడం జరుగుతుంది. కావిడితో నీళ్ళు మోసి వాడుకొనే స్థితి నుండి కుళాయిలు, పంపులు బోటిళ్ళతో ఉపయోగించి త్రాగే నీరును తెచ్చుకొనడం జరుగుతుంది. నేటి పల్లె రూపు రేఖలు కూడ మారిపోయాయి. ఇళ్ళుకూడ సిమెంటుతో చేసి రకరకాలు రంగులు వేసికొనడం. పేడ నీళ్ళు వాకిటముందు కళాపిజల్లి గొబ్బెమ్మలు పెట్టడం కూడ అరుదుగా జరుగుతుంది. అయినా మన ఆచార సంప్రదాయలను మరువక రైతుబిడ్డలు తమ పూర్వ స్థితి నుండి బయట పడకుండ నేటికి కొంత వరకు మన సంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకొనుట ముదావహం. గ్రామాలన్నీ నిండుకుండల్లా పచ్చదనం తో నిండి మన జీవిత విధానం, నడవడికలకు అద్దం పడుతుందనుట సత్య దూరం కాదు. ఆధునిక కాలంలో సంస్కృతులను కంప్యూటర్‌ల్లలో చూడముచ్చటగా చూడగలుగుతున్నాం. ఈ నేపథ్యంలో గ్రామాల స్వరూప స్వభావాలు కూడా మార్పుతో తొణికిసలాడుతుంది. ద్విచక్ర వాహనాలకు పూజలు చేసి అలంకరించు కొనడం, కోడి పందేలు, ఎడ్ల పందేలు, గ్రామ మేళాలు నిర్వహించడం జరుగుతుంది. పెద్ద భూకామందులు తమలోగిళ్ళలో వరి ధాన్యం, ఇతర పంటలతో నింపుకొని ఆయింటికి కళకళలాడడం. ఎక్కడ నుండో పిల్లలు ఈ సంక్రాంతికి తమతమ స్వస్థలాలకు వచ్చి సంబరాలు జరుపుకొనుట ఆనవాయితీగా వస్తున్న ఆచారం.

మన దక్షిణ భారత రాష్ట్రాలలో సంక్రాంతికి ఎన్నో సంబరాలు వారి వారి ప్రాంతాల ఆచారాలను బట్టి నిర్వహించడం జరుగుతుంది. సంక్రాంతి జాతరలో ఎడ్ల పందేలు నేటీకి ప్రసిద్ధి. కోడి పుంజుల పోటీలలో కోట్ల రూపాయలు చేతులు మారుతూ ఉంటాయి. ఒకప్పుడు దేశంలోనే వరి ధాన్యపు పంటకు పేరుమోసిన గోదావరి జిల్లాల స్థానాన్ని కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలు పొందాయి. నేటికి వరి పంటకు మన రాష్ట్రం ప్రసిద్ధి గాంచడం గర్వకారణం అని చెప్పవచ్చు. కొన్ని సాంప్రదాయక ఆచారాల వెనుక శాస్త్రీయ దృక్పథం కూడా దాగి ఉంది. సంక్రాంతి సందర్భాన మకర సంక్రమణ తరువాత కలిగే వాతం పోవాలంటే నువ్వుల నూనెను శరీరానికి పట్టించాలి. గుమ్మడి కాయ వంటి కూరలను తినాలి. ఇలా ఆరోగ్యరహస్యాలను సంప్రదాయాలలో బంధించారు మన పెద్దలు సంక్రాంతి నాడు పితృ తర్పణాలు వదలటం, నవ్యలక్ష్మిని పూజించడం పొలంలో కేదారనాధుడికి వ్రతం చేయడం. పొంగళ్ళు చేసినైవేద్యాల పెట్టడం సంప్రదాయం. కనుమ రోజున రైతులు తమ కష్టంలో పాలుపంచుకొన్న పశువులును పూజిస్తారు. గ్రామ దేవతలను పూజిస్తారు.

మనిషి ఎప్పుడు అనందంగా ఉండాలి. ఎంతటీ కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొవాలి. అందుకే రోజువారీ జీవితానికి భిన్నంగా గడప మంటొంది సంక్రాంతి. ఆత్యాత్మికత, భక్తి, సంస్కృతీ సంప్రదాయాలపై మక్కువ ఉండాలని, అలవాట్ల రూపంలో వీటన్నింటిని కల్పించారు - మన పెద్దలు. ఎప్పుడు ఉల్లాసంగా ఉండాలి. ఆత్మీయత ఉండాలి. కళాత్మకత ఉండాలి. సంక్రాంతి సమైక్యానికి, సహా జీవనానికి ప్రతీకగా గ్రామాలలో నిలుస్తుంది. సంక్రాంతి లక్ష్మి గ్రామీణుల జీవితాలలో స్థిర నివాసం చేయాలంటే సంక్రాంతి అందించే దివ్య సందేశాన్ని ఆచరణలో పెడదాం. గ్రామాభివృద్ధిలో భాగస్థులమై మన గ్రామాన్ని మనమే భాగు చేసుకునే రీతిలో నడుద్దాం!

( జి.డి. ప్రియదర్శిని )



# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 97 లక్షల మందికి పని కల్పించాం

**- మంత్రి మాణిక్యవరప్రసాద్**

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ 97 లక్షల మందికి పని కల్పించగా 55.3 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరిందని గ్రామీణ ఉపాధిహామీ శాఖ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ చెప్పారు.**

గ్రామీణాభివృద్ధి శాఖాధిపతి కార్యాలయంలో ది. 26.12.2013 జరిగిన ఇజిఎస్ రాష్ట్ర స్థాయిలో నిఘాపర్యవేక్షణ సంఘం సమావేశం వేశానికి మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశంలో సభ్యులైన ఎంపి బొత్స ఝాన్సి, శాసనసభ్యురాలు కమలమ్మ, ముఖ్యకార్యదర్శి రేమాండ్‌పీటర్, కమిషనర్ శశిభూషన్ కుమార్, డైరక్టర్ కరుణ, సెర్ప్‌సిఒఓ రాజశేఖర్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొని వివిధ అంశాలను సమీక్షించారు. సమీక్ష అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం 1098 మండలాలలోని 21862 గ్రామ పంచాయతీలకు చెందిన 69039 ఆవాసాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. పని కల్పించాలని దరఖాస్తుచేసుకున్న వారికి 15 రోజులలో పని కల్పించ గలుగుతున్నామని, ఒక వేళ పనిని చట్ట ప్రకారం కల్పించలేకపోతే ఇప్పటివరకూ రూ. 15 లక్షల రూపాయలు వారికి భృతి చెల్లించామని కూడా ఆయన వివరించారు. 24.2 కోట్ల పని దినాలను ఇప్పటివరకూ కల్పించినట్లు, 100 రోజుల పనిని నాలుగు లక్షల కుటుంబాలు పూర్తిచేసినట్లు చెప్పారు. 2005 సెప్టెంబరులో ఎన్.ఆర్.ఇ.జి.ఏ పథకం నోటిపై చేశారని, గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలలో పెద్దలకు 100 రోజుల పాటు ఏడాది కాలంలో పనికల్పించాలని పథకం ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి అన్నారు. ఇప్పటివరకూ 4152 కోట్ల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద ఖర్చు చేశారు. పథకం ప్రారంభం నుంచి నేటివరకు 288395.5 కోట్లు వ్యయం చేసినట్లు మంత్రి డొక్కా వివరించారు. 24 లక్షల ఎకరాల భూమి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రూ. 7672 కోట్లు భూమి అభివృద్ధికి ఖర్చుచేశామన్నారు. వలసలు పూర్తిగా తగ్గిపోయాయని, దీనికి కారణం ఉత్తరాంధ్రలో చిన్నపాటి స్టేషన్ల వద్ద రైలు హాల్టులు లేకుండా ఉన్నాయి. రైలు హాల్టులకు ఉంటే శ్రామికులు కావాలని, పని వారు లభించకపోడంతో రైలు హాల్టులు లేకుండా చేసినట్లు రైల్వే వర్గాల నుంచి వస్తున్న సమాచారంగా మంత్రి వివరించారు. తోటల పెంపకం అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలో బాగా అభివృద్ధి జరిగిందని, రైతులకు మంచి ఆదాయం లభిస్తున్నదిని ఆయన వివరించారు. కనీస వేతనాన్ని రూ. 148 నుంచి రూ. 218 వరకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపినట్లు మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు. పంచాయితీ రాజ్ భవనాల నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని భారత్‌నిర్మాణ్ పథకం కింద ప్రారంభించిన ఈ భవనాలనిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలని విజిలెన్స్ మానిటరింగ్ అధికారులకు మంత్రి సూచించినట్లు చెప్పారు.

**సి.ఎం.పి.**

# గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరి ఎ.ఎం.ఆర్. అపార్డ్ సందర్శన



**ఎ.ఎం.ఆర్ - అపార్డ్‌లో శిక్షణా కార్యక్రమాలను, కంప్యూటరీకరణ విధానాలను, గ్రామీణాభివృద్ధి పథకాలపై శిక్షణ, పంచాయతీ సర్పంచుల శిక్షణా షెడ్యూలు వాట్టి తీరుపై అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐఎఎస్ 28.12.2013 తేదీన గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రేమండ్ పీఠర్, ఐఎఎస్‌కు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. పంచాయతీ అధ్యక్షులకు శిక్షణ వార్డు మెంబర్లకు శిక్షణ ఏ విధంగా జరుగుతుంది తదితర విషయాల పై ప్రిన్సిపల్ కార్యదర్శి రేమండ్ పీటర్ శ్రద్ధతీసుకొని తెలుసుకొన్నారు.**

అదే విధంగా శిక్షణా కార్యక్రమాలను కంప్యూటరీ కరించడం సంస్థలో జరుగుతున్న అన్నీ కార్యక్రమాలను క్రోడికరించి కంప్యూటర్ దృశ్యాల ద్వారా మోనిటర్ చేయాలని ప్రిన్సిపల్ కార్యదర్శి సూచించారు. వివిధ శిక్షణా కార్యక్రమాలను తగిన రీతిలో టైమింగ్స్ నిర్ణయించి షెడ్యూల్సు తయారు చేయాలని సూచించారు. అదే విధంగా అపార్డ్‌లో జరుగుతున్న కార్యక్రమాలను పటిష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో జాయింట్ డైరెక్టర్ డా. సి. నాగరాజు శిక్షణా వసతులు, ఇతర వివరాలను ప్రన్సిపల్ కార్యదర్శికి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సెంటర్ హెడ్స్ వారి విభాగాలలో జరుగుతున్న కార్యక్రమాలను గూర్చి వివరించారు.

**సి.ఎం.పి.**

# మన టి.వి. (సాప్‌నెట్) ఛానెల్ ద్వారా గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు శిక్షణ

**పంచాయితీరాజ్ శాఖలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు గ్రామ పరిపాలనలో ప్రముఖ పాత్ర వహించు నేపథ్యంలో వార్డు సభ్యులకు బ్యాచ్‌ల వారిగా 4-11-2013 నుండి 6-1-2014 వరకూ సాప్‌నెట్, మన టి.వి ద్వారా శిక్షణా తరగతులును నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని అపార్డ్, పంచాయితీరాజ్ శాఖవారు సంయుక్తంగా నిర్వహించుతున్నారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాల్లో పాల్గొన్న పంచాయితీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ వి. నాగిరెడ్డి ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలు అనంతరం సర్పంచులందరికి మంచి శిక్షణ అందజేశామని ప్రస్తుతం వార్డు సభ్యులకు కూడా శిక్షణ ప్రారంభించామని తెలిపారు.**

ఇందుకోసం ప్రతి జిల్లాలో సుమారు 30 మంది శిక్షకుల్ని తయారుజేయడం జరిగిందన్నారు. వారు శిక్షణ జరిగే ప్రతి మండలంలో ఉండి పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. వార్డు సభ్యులుకు శిక్షణతో పాటు కొంత మెటీరియల్ కూడా ఇవ్వడం జరుగుతుందని అందులో వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు ఏ విధంగా సహాయ పడవచ్చు వంటి విషయాలు చాలా విపులంగా ఉన్నాయని వివరించారు. వచ్చే 5 సంవత్సరాలలో వార్డు సభ్యులు వారివారి గ్రామలను విజయవంతంగా నడుపుటకు నాయకత్వం వహించి గ్రామల్లో ఉన్న సమస్యలును తీర్చుటకు కృషి చేసి గ్రామ పంచాయితీలు గ్రామ ప్రభుత్వాలుగా తీర్చిదిద్దాలన్నారు. వార్డు సభ్యుల అనుమతి లేకుండా సర్పంచ్ ఒక్కపైసా కూడా ఖర్చు చేయడానికి వీలులేదని ఒక వేళ చేసినా దానిని తరువాత ఆమోదింప చేసుకోవాలన్న విషయాన్ని ప్రతి వార్డు సభ్యుడు గుర్తుంచుకోవాలన్నారు. సర్పంచ్‌కు ఉన్న అదికారాలన్ని వార్డు మెంబర్లకు కుడా ఉన్నాయని గుర్తుచేశారు.

ఈ ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న పంచాయితీరాజ్ కమీషనర్ శ్రీ డి. వరప్రసాద్, ఐ.ఎ.ఎస్., మాట్లడుతూ వారివారి గ్రామ పంచాయితీలు, వారికి సంబంధించిన వార్డులను ఎలా మెరుగుపరచాలో ఈ శిక్షణలో వార్డు సభ్యులకు నేర్పబడతాయని తెలిపారు. ప్రజల సమస్యలు ఎలా




తెలుసుకోవాలి వాటిని ఎట్లా పరిష్కరించాలి. అనే విషయాలపై ఈ శిక్షణ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. రాబోయే 3 నెలల్లో 13వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులును రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయితీలకు పంపించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ నుండి వచ్చే నిధులు, బి.ఆర్.జి.ఎఫ్ నుండి వచ్చే నిధులు, ఇటివల ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ పంచాయితీ స్వసక్తీకరణ అభియాన్ ద్వారా వచ్చే నిధులు మొత్తం రాబోయే కాలంలో పంచాయితీలు బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయన్నారు.

అనంతరం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్న అపార్డ్ కమీషనర్ జి.డి. ప్రియదర్శిని మాట్లాడుతూ పంచాయితీ రాజ్ సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు అపార్డ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్క వార్డు మెంబరు ఈ శిక్షణను ఉపయోగించుకోని తమ తమ గ్రామలను అభివృద్ధిపథం వైపునడిపించాలని కోరారు. ప్రతి గ్రామంలో తప్పని సరిగా గ్రామసభ నిర్వహించి గ్రామ సభలో అన్ని విషయాలు చర్చించే విధంగా ప్రజల్ని చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాఖ్యాతగా వ్యవహరించిన అపార్డ్ సి.డి.పి. ఏ సెంటర్ హెడ్ ప్రొ॥ ఆర్. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డు మెంబర్ ప్రజల ముందుండి వారికి దశ దిశా నిర్దేశం ఇవ్వడానికి గ్రామప్రభుత్వాన్ని నడిపే బాధ్యతను తీసుకోవాలన్నారు. మంచి పరిజ్ఞానం, శిక్షణ ఈ కార్యక్రమం ద్వారా ఇవ్వడానికి అపార్డ్, పంచాయితీ రాజ్ వారు కృషి జరుపుతున్నారని అన్నారు.

**సి.ఎం.పి.**




# సివిల్ సర్వీస్-2011 బ్యాచ్ ఐ.ఆర్.ఎస్. అధికారులు శిక్షణలో భాగంగా అపార్డ్ సందర్శన

**గ్రామీణ వ్యవస్థలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయుటలో శిక్షణ నిచ్చి, అధికారులకు తగిన మోటివేట్ (ప్రేరణ) చేసేందుకు అపార్డు పలు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.**

**అందులో డిప్యూటీ కలెక్టర్స్ వద్ద నుండి క్రింది స్థాయి గ్రామాధికారుల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాలు, అమలు తీరు, దిశ, దశను చూపించే విధంగా మార్గదర్శకతను అందిస్తుందని అపార్డు డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్. అన్నారు.**

నవంబర్ 30న ఎ.ఎం.ఆర్. అపార్డును సందర్శించిన సివిల్ సర్వీసు -2011 బ్యాచ్‌కు చెందిన ఐ.ఆర్.ఎస్. అధికారులకు అపార్డులో జరుగుతున్న వివిధ శిక్షణా కార్యక్రమాలను గూర్చి వివరిస్తూ ప్రత్యేకంగా అపార్డులో శిక్షణ పొందుతున్న, భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ఏ విధంగా తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనే శిక్షణను బివిఎన్‌విలకు అపార్డు శిక్షణ ఇచ్చిందని, వారు 2418 తమ గ్రామాలలో స్వచ్ఛందంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయుటలో చేయూతనిస్తూన్నారని ఆమె వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో బి.ఎన్.వి.లుగా నమోదు చేసుకొన్న వారు 42,480 మంది పైగా వివిధ గ్రామాలలో స్వచ్ఛందంగా సేవలను విద్యా, ఆరోగ్యం, వైద్య, పరిశుభ్రత, అంగన్‌వాడీల పనితీరు, పి.డి.ఎస్. తదితర రంగాలలో బి.ఎన్.వి. లు తమ సేవలను స్వచ్ఛందంగా అందిస్తున్నారని జి.డి. ప్రయదర్శిని సందర్శకులకు వివరించారు.

అనంతరం అపార్డులో జరుగుతున్న వివిధ శిక్షణా కార్యక్రమాలను గూర్చి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సి. నాగరాజు వివరిస్తూ అపార్డు గ్రామ పంచాయితీ సర్పంచులకు, వార్డు మెంబర్లకు శిక్షణా మెటీరియల్‌ను తయారు చేసి, వారి అధికారాలను, విధులను అమలు చేయు కార్యక్రమాలను గూర్చి వివరించారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అమలును ఏ విధంగా వీడియో కాన్ఫెరెన్సుల ద్వారాను, ఇసాట్ శిక్షణను, వివిధ ఆడియో విజువల్ పరికరాల ద్వారా శిక్షణ ఇస్తుందని తెలిపారు.

సహజ వనరుల యాజమాన్య కేంద్రం సి.ఎన్.ఆర్.ఎం. హెడ్ శ్రీ హెచ్. కూర్మారావు మాట్లాడుతూ, ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన మిలినీయం లక్ష్యాల దిశలో పేదరిక నిర్మూలన, ఆకలి తొలగింపు, మహిళాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో బి.ఎన్.వీలు ఏ విధంగా తోడ్పడుతున్నది వివరించారు.

ఈ కార్యక్రమంలో అపార్డు వివిధ శాఖల అధిపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

*- సి.ఎం.వి.*



# మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం

మండల స్థాయిలో హైడెఫినేషన్ వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును మండల స్థాయిలో పర్యవేక్షించడానికి ఎంతగానో ఉపయోగ పడుతుంది. 2000 సంవత్సరం నుండి వీడియో కాన్ఫరెన్స్ విధానం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఈ హైడెఫినేషన్ విడియో కాన్ఫెరెన్స్ విధానం ద్వారా 23 జిల్లాల్లో, 1,126 మండల కార్యాలయాలు, ఆర్డిఓ, సిపిఓ, ఐటిడిఏ కార్యాలయాలను అనుసంధానం చేస్తు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల చెంతకు చేర్చడంతో పాటు ఉద్యోగుల పని తీరులో పారదర్శకత సాధించడానికి వీలుకలుగుతుంది. పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జిల్లా అధికార యంత్రాగంతో నేరుగా పర్యవేక్షణ జరిపేందుకు సులభంగా ఉంటుంది. ప్రభుత్వం చేపట్టిన ఈగవర్నెన్స్ విధానం, మీ సేవా, వీడియో కాన్ఫరెన్స్ విధానం లాంటివి రాష్ట్రాన్ని ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దటంతో ఉపకరించాయి.

ఈ వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ప్రారంభించగానే రాష్ట్ర ముఖ్యమంత్రి తొలిసారిగా చిత్తూరు జిల్లా కలికిరి ఎమ్మార్వోతో మాట్లాడారు. ఫిర్యాదుల దినం సందర్భంగా వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరంగల్ జిల్లా జనగాం ఆర్డీఓ తో మాట్లాడి ప్రజల నుంచి తీసుకునే పిర్యాదులకు పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఐటిశాఖ మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ మీసేవా ద్వారా ప్రస్తుతం 225 సేవలు అందిస్తున్నామని మార్చి నాటికి ఈ సేవల సంఖ్య 390కి పెంచుతామని వివరించారు. మీసేవా విధానం కారణంగా మధ్య దళారీలకు అవకాశం లేకుండా ప్రజలకు నేరుగా సేవలు పొందేందుకు సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి లభిస్తున్న జనాదరణతో ప్రభుత్వం 7 వేల కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దీని ద్వారా 12 వేల మంది యువతీయువకులకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. రెవెన్యు, రిజిస్ట్రేషన్, మున్సిపాల్టీలు, పౌరసరఫరా, పోలీస్, విద్యుత్, రవాణా, విద్యా, వ్యవసాయం, కార్మిక, గనులు, ఆధార్, ఎన్నికలు, పరిశ్రమలు, వాణిజ్యం, ఐ.టి, సాంఘిక సంక్షేమం, పాఠశాలలు, విద్య, హెల్త్‌కేర్, తదితర శాఖలకు సంబంధించిన సేవలను మీసేవ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఐటి కార్యదర్శి సంజయ్ జాజు తదితర ఐటి అధికారులు పాల్గొన్నారు

- సి.ఎం.పి.

# గ్రామీణాభివృద్ధి పై ఐదు జిల్లాల్లో సర్వే



**విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు ఆర్థికంగా సామాజికంగా గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం, వరల్డ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల ఎదుగుదల (ఎ.పి.ఆర్.ఇ.జి.ఏ) ప్రాజెక్ట్‌లో బాగంగా ఎంపిక చేసిన గ్రామాలలో అపార్డ్ మరియు సెర్ప్ తరుపున 26.11.2013 నుండి సర్వేలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వం రాష్ట్రంలోని 300 మండలాలను ఎంపిక చేయడం జరిగింది. మొదటి విడతలో అదిలాబాద్, నిజామాబాద్, కర్నూల్, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాల్లోని ధర్మసాగర్, భావాని పెదరికిని, కనపర్తి గ్రామాలను సర్వేకోసం ఎంపిక చేయడం జరిగింది.**



సర్వేకోసం స్థానిక యువకులను భారత్ నిర్మాణ్ వాలంటీర్లను కార్యకర్తలుగా ఎంపికచేశారు. గ్రామాల్లో మొత్తం అందుబాటులో ఉన్న విద్య, వైద్యం, ఆరోగ్యం, జీవనస్థితి, జీవనోపాధి గురించి వివరాలు సేకరిస్తారు. ప్రజలకు సంబంధించిన కులం, మతం, లింగ బేదం, వ్యవసాయ, వ్యవసాయేతర స్థిరచర ఆస్తులు, సాంస్కృతిక చరిత్ర, సంప్రదాయాలు తదితర అంశాలపై కూడా సర్వే జరుగుతుంది. ఇందులో భాగంగా ప్రతికుటుంబానికి సంబంధించిన వివరాలు సేకరిస్తారు. ఆ వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించనున్నారు. అందులోని అంశాలు ప్రాధాన్యతా క్రమాన్ననుసరించి ఏయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చెపట్టాలో ఉన్నతాధికారులు నిర్ణయిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రపంచ బ్యాంకు సహకారంతో ఐదేళ్ళపాటు ప్రత్యేక కార్యక్రమాలు చెపడతారు.

సెర్ప్ సి.ఇ.ఓ. రాజశేఖర్ ఐ.ఎ.ఎస్., అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని ఐ.ఎ.ఎస్. ఆదేశాలు మేరకు అపార్డ్ నుండి ప్రత్యేక బృందం తయారై గ్రామాల్లో విద్య, వైధ్యం, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు అమలు తీరుతెన్నులు, గ్రామీణులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి అభివృద్ధి ఎలాంటి చర్యలు తీసుకోవాలి తదితర అంశాలపై పుర్తిస్థాయిలో ప్రత్యేకంగా సర్వే నిర్వహించిన తరువాత ప్రజల జీవన స్థితిగతులు జీవనోపాధి మెరుగుపడేందుకు అవసరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుంది. ఈ ప్రాథమిక సర్వే ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక జరగనుంది.

ఈ సర్వే కార్యక్రమాన్ని అపార్డ్ సి.ఎన్.ఆర్.ఎం. సెంటర్ హెడ్ శ్రీ కుర్మారావు పర్యవేక్షించగా, సర్వే నిర్వహణ బృంద సభ్యులుగా శ్రీ జయపాల రెడ్డి, శ్రీ రత్నాచారి, శ్రీ హలీమ్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

**- సి.ఎం.పి.**

**పూ**ర్ణస్వరాజ్ ప్రకటన-భారత స్వాతంత్ర్యోద్యమగతిలో 1921 లో మహాత్మాగాంధీ ఇదమిత్థంగా భారత జాతీయ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టటం ఒక ముఖ్యమైన ఘట్టం.

ఒక రకంగా 1919 లో జలియన్ వాలాబాగ్ మరణకాండ ఈ మలుపుకు కారణమని చెప్పవచ్చు. మహాత్మాగాంధీ ఉద్యమ నాయకత్వం చేపట్టిన తరువాత సహాయ నిరాకరణోద్యమం, పౌర ఉల్లంఘన, రాజ్యాంగ సంస్కరణల కోసం బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన సైమన్ కమిషన్ బహిష్కరణ లాంటి వాటితో ఉద్యమం బలపడి చివరికి 1928 లో లాఠీ దెబ్బలతో లాలా జలపతి రాయ్ వంటి నాయకుడు మరణించడంతో తీవ్రమయింది.

పర్యవసానంగా డిసెంబర్ 1928లో కలకత్తా కాంగ్రెస్ సభలలో మహాత్మాగాంధీచే ప్రతిపాదించబడి చర్చలు, సవరణల అనంతరం ఆమోదించబడిన తీర్మానం ప్రకారం దేశానికి ఒక సంవత్సరం లోపల డొమినియన్ ప్రతిపత్తి ఇవ్వకపోతే సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయాలని నిశ్చయించబడింది.



తేదీని స్వాతంత్ర్య దినంగా పాటించమని ప్రజలను కోరింది.

ఈ తేదీ ప్రాముఖ్యాన్ని గుర్తు పెట్టుకొనే ఉద్దేశంతో తదుపరి భారత ప్రభుత్వం భారత రాజ్యాంగం అమలుకు, భారతదేశాన్ని గణతంత్రంగా ప్రకటించడానికి జనవరి 26 1950 తేదీని ఎంపిక చేసింది.

సైమన్ కమిషన్ బహిష్కరణ తరువాత భారతదేశంలో నెలకొన్న

# జనవరి 26, 1950 తేదిన గణతంత్ర రాజ్యంగా భారత్ అవతరణ - దాని పూర్వరంగం

దీనికి స్పందనగా అక్టోబర్ 31, 1929న బ్రిటిష్ ప్రభుత్వం ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించి దీని కోసం గాంధీ, జిన్నా మోతీలాల్ నెహ్రూలతో ముందస్తు చర్చలు జరిపింది. కాని డొమినియన్ ప్రతిపత్తి పైన నిర్దుష్టమైన హామీ ఇవ్వలేమని చెప్పడంతో ఈ చర్చలు విఫలమయ్యాయి.

ఈ పరిస్థితులలో డిసెంబర్ 31, 1929 అర్ధరాత్రి కాంగ్రెస్ నిర్దేశాలకు అనుగుణంగా, కాంగ్రెస్ ప్రెసిడెంట్ జవహర్‌లాల్ నెహ్రూ లాహోర్ నగరంలో (ప్రస్తుత పాకిస్తాన్ లోనిది) రావి నది తీరంలో విశేష జన సమూహం సమక్షంలో భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర్య ప్రతిజ్ఞను చదివి వినిపించారు. ఈ సన్నివేశాన్ని డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య కవితాధోరణిలో ఇలా వర్ణించారు. "ఆ ఉత్తేజం, ఉద్రేకాల వేడి చర్చల విఫలం పట్ల నిరసన, యుద్ధభేరీ వినగానే ఎర్రబారిన జనవదనాలు అన్నీ ఆ రాత్రి శీతల వాతావరణానికి పూర్తి విరుద్ధంగా ఉన్నాయి."

దీని ప్రభావంతో ఆనాటి చట్ట సభల్లోని 172 మంది భారతీయ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలో జనవరి 26, 1930 తేదీన భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణస్వరాజ్ పేరిట సంపూర్ణ స్వాతంత్ర్య ప్రకటనను అధికారికంగా విడుదల చేసి ప్రతి జనవరి 26 తీవ్ర అలజడిని గుర్తించి బ్రిటిష్ ప్రభుత్వం ఇక మీదట రాజ్యాంగ సంస్కరణల విషయంలో భారతీయుల అభిప్రాయాలను కూడా పరిగణిస్తామని, భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి ఇచ్చే దిశలో తమ విధానం నడుస్తుందని ప్రకటించింది.

ఈ దిశలో సైమన్ కమీషన్ నివేదిక ఆధారంగా భారత ప్రభుత్వ చట్టం 1935 ను తెచ్చి రాష్ట్రాలలో ప్రజా ప్రాతినిధ్య ప్రభుత్వాల ఏర్పాటుకు వీలు కల్పించింది. శాసన సభ / మండలి ఏర్పాటుకు, ఫెడరల్ కోర్టు స్థాపనకు, కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజన ఇలాంటి వాటిని ఈ చట్టంలో పొందుపరిచారు. దీని ఫలితంగా మొట్టమొదటిసారి 1937 లో రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. దాదాపు అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

1946 కేబినెట్ మిషన్ -1946 లో ఆనాటి బ్రిటిష్ ప్రధాన మంత్రి క్లిమెంట్ అట్లీ భారత్‌కు అధికారం బదలాయింపు, రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేయటం, సంధికాలంలో ఒక తాత్కాలిక భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం అనే అంశాలపై భారతీయ నాయకులతో చర్చించటానికి కేబినెట్ మిషన్ పేరుతో ఒక బృందాన్ని ఢిల్లీకి పంపించారు.

ఈ మిషన్‌వారు వివిధ పార్టీలతో చర్చించి రెండు రకాల ప్రత్యామ్నాయాలను ముందుంచారు. మొదట కాంగ్రెస్ ఇతర పార్టీలతో సహా రాజ్యాంగ నిర్మాణ సభలో చేరటానికి మాత్రమే అంగీకరించింది.

కాని ఆ తరువాత బ్రిటిష్ ప్రభుత్వ ప్రోద్బలంతో జవహర్ లాల్ నెహ్రూ అధిపతిగా దేశానికి తాత్కాలిక సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఈ సంకీర్ణ ప్రభుత్వం మొదటి నుండి చిక్కుల్లో పడింది. భాగస్వామ్య పక్షాల మధ్య పొసగ లేదు. (ఈ పరిస్థితులు క్రమేపి తీవ్రమై దేశ విభజనకు దారి తీశాయి. అనాటి ఉద్రిక్త పరిస్థితులలో ఇండియా, పాకిస్తాన్ ఇరు దేశాల మధ్య ఒక కోటి మంది శరణార్థులుగా ప్రయాణించటం జరిగింది. ఇరు దేశాలలో మొత్తం 10 లక్షల మంది ప్రాణాలు కోల్పోవటం జరిగింది.)

కాని రాజ్యాంగ నిర్మాణ సభ మాత్రం ఏర్పాటై డిసెంబర్ 9,1946 న తన పని ప్రారంభించింది. బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం పరోక్ష ఎన్నికల ద్వారా అంటే రాష్ట్ర అసెంబ్లీ సభ్యులచే ఎన్నికైన 292 సభ్యులతో రాజ్యాంగ సభ ఏర్పాటయింది. తదుపరి పూర్వ సంస్థానాల నుండి 93 సభ్యులు, ఛీఫ్ కమిషనర్ రాష్ట్రాల నుండి 4 సభ్యులు చేరటంతో మొత్తం సభ్యుల సంఖ్య 389 కి చేరింది. దేశ విభజనతో పాకిస్తాన్ దేశానికి ప్రత్యేక రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పాటు కావడంతో 299 కి తగ్గిన సభ్యులతో రాజ్యాంగ సభ భారతదేశ రాజ్యాంగ సభగా కొనసాగింది.

భారత స్వాతంత్ర్య చట్టం 1947 బ్రిటిష్ ప్రధాన మంత్రి క్లిముంట్ అట్లీ బ్రిటిష్ పార్లమెంటులో ఫిబ్రవరి 20, 1947 తేదీన మాట్లాడుతూ జూన్ 1948 లోపున భారతదేశానికి సంపూర్ణ స్వయం పాలనాధికారం ఇచ్చేందుకు చర్యలు తీసికొంటామని, సంస్థానాల విషయం తరువాత నిర్ణయిస్తామని ప్రకటించారు.

దీనికి అనుగుణంగా జూలై 4, 1947 తేదీన భారత స్వాతంత్ర్య బిల్లు 1947 బ్రిటిష్ పార్లమెంటుచే ఆమోదించబడి జూలై 18, 1947 తేదీన బ్రిటిష్ చక్రవర్తి ఆమోదం పొందింది. అప్పటి భారత వైస్‌రాయ్ మౌంట్ బాటెన్ భారత్‌లోని వివిధ రాజకీయ పార్టీలను సంప్రదించిన తరువాత మౌంట్ బాటెన్ ప్లాన్‌తో పిలవబడిన ప్రతిపాదనల ఆధారంగా బ్రిటిష్ ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టంలోని ముఖ్యమైన సెక్షన్లు ఈ క్రింది అంశాలకు సంబంధించినవి.

☆ ఆగస్టు 15, 1947 నుండి బ్రిటిష్ ఇండియాను ఇండియా, పాకిస్తాన్ అనే రెండు స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన డొమినియన్లుగా విభజించడం.

☆ బ్రిటిష్ ఇండియా భౌగోళిక విభజన వివరాలు- బౌండరీ కమిషన్ ఏర్పాటు.

☆ కొత్త డొమినియన్లకు బ్రిటిష్ చక్రవర్తి తరపున గవర్నర్ జనరల్ నియామకం.

☆ ఆస్తులు, సైన్యం, సిబ్బంది విభజన, సిబ్బంది పెన్షన్లు.

☆ ఇరుదేశాల రాజ్యాంగ సభలకు సంపూర్ణ శాసనాధికారాలు

☆ రెండు డొమినియన్లలో కొత్త రాజ్యాంగం అమలులో వచ్చే వరకు భారత ప్రభుత్వ చట్టం 1935 అమలులో ఉండటం.

☆ సివిల్ సర్వీస్ అధికారులు, జడ్జిల కొనసాగింపు, వారి జీతభత్యాలు, సర్వీస్ నిబంధనల రక్షణ,

☆ 22 పేజీల ఈ చట్టంలో 20 అధికరణాలు, 3 షెడ్యూల్స్ ఉన్నాయి.

ఆగస్ట్ 14, 1947 తేదీ అర్ధరాత్రి రాజ్యాంగ నిర్మాణ సభ అధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాద్ మౌంట్ బాటెన్‌ను కలసి భారత రాజ్యాంగ సభ చట్టబద్ధంగా అధికారాలు గైకొందని రాజ్యాంగ సభ నిర్ణయం ప్రకారం జవహర్ లాల్ నెహ్రూను భారత ప్రధానిగా నియమించి ప్రమాణ స్వీకారం చేయించాలని కోరారు. అదే సమయంలో తన కేబినెట్ సహచరులుగా ప్రమాణస్వీకారం చేయబోయే వారి పేర్లను నెహ్రూ మౌంట్ బాటెనుకు అందజేశారు. మరుసటి రోజు అంటే ఆగస్ట్ 15, 1947 తేదీన మౌంట్‌బాటెను నెహ్రూ, ఆయన కేబినెట్ సహచరుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

భారత రాజ్యాంగ సభ తరపున డా॥ రాజేంద్రప్రసాద్ మౌంట్ బాటెనును భారత్‌లోనే గవర్నర్ జనరల్‌గా కొనసాగమని విజ్ఞప్తి చేశారు. దీనికి సమ్మతించి మౌంట్ బాటెన్ బ్రిటిష్ ప్రభుత్వ అనుమతితో జూన్ 21, 1948 వరకు భారత గవర్నర్ జనరల్‌గా వ్యవహరించారు. ఆయన తరువాత భారత్ గవర్నర్ జనరల్‌గా చక్రవర్తి రాజగోపాలాచారి పదవీ స్వీకారం చేశారు.




### భారత రాజ్యాంగ రచన

ఏ దేశమైనా సర్వ సత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర్యంగా విలసిల్లా లంటే దానికొక రాజ్యాంగం అత్యంత ఆవశ్యకం. డిసెంబర్ 9, 1946 వ తేదీన పని ప్రారంభించిన భారత రాజ్యాంగ సభ నవంబర్ 26, 1949 వరకు అంటే 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజల వ్యవధిలో 11 సెషన్సులో 166 రోజులు చర్చించి పని పూర్తి చేశారు.

తొలుత తాత్కాలిక అధ్యక్షునిగా డా॥ సచ్చిదానంద సిన్హా కొన్ని రోజులు వ్యవహరించిన తరువాత డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షునిగా, ప్రొఫెసర్ హెచ్.సి. ముఖర్జీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రాజ్యాంగ సలహాదారునిగా వ్యవహరించిన మాజీ ఐ.పి.ఎస్. అధికారి, ప్రముఖ న్యాయవేత్త బి.ఎన్.రావు ముసాయిదా కమిటీ పరిశీలనార్థం 243 అధికరణాలు, 13 షెడూల్స్‌తో కూడిన

ప్రాథమిక ముసాయిదా పాఠాన్ని తయారు చేసి ఇచ్చారు.

ఎంతోమంది ఉద్దండులు, నిస్వార్థ నాయకులు రాజ్యాంగ సభ సభ్యులుగా ఉన్నారు. రాజ్యాంగ సభ తన పని సజావుగా సాగటానికి 17 ఉపసంఘాలను ఏర్పరచుకొంది. ఈ ఉపసంఘాలలో అతి ముఖ్యమైన ముసాయిదా కమిటీకి అధ్యక్షునిగా ఎన్నికై ముఖ్యభూమికను నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అపార మేధస్సు, కఠోర శ్రమలను అందరూ ప్రశంసించారు. ముసాయిదా కమిటీ ఖరారు చేసిన రాజ్యాంగ ముసాయిదా (315 అధికరణాలు) పై 7635 సవరణ నోటీసులు సభ్యులివ్వగా 2473 సవరణ నోటీసులను రాజ్యాంగ సభ పరిశీలించింది. చివరికి రాజ్యాంగ సభ ఖరారు చేసిన ముసాయిదాలో 395 అధికారణాలు 8 షెడ్యూల్స్ ఉన్నాయి.




చిట్ట చివరగా రాజ్యాంగ పరిషత్తు జనవరి 24, 1950 తేదీన సమావేశమై రాజ్యాంగ ప్రతిని తన సభ్యుల సంతకాలతో ధృవీకరించి జనవరి 26, 1950 నుండి అది అమలులోకి వచ్చేట్టు చేసింది.

ఒక గమనార్హమైన విషయమేమిటంటే రాజ్యాంగ సభ చివరి సమావేశంలో మాట్లాడుతూ డా॥ బి.ఆర్. అంబేడ్కర్, మహావీర్ త్యాగి, బాలకృష్ణశర్మ మొదలైనవారు ఎంత మంచి రాజ్యాంగమైనా ఫలితాలు దాన్ని అమలుపరచే రాజకీయ పార్టీలు, వ్యక్తుల సామాజిక దృక్పథం, నైతికత, స్వార్థరాహిత్యం, దేశాభిమానంపైనే ఆధారపడి ఉంటుందనే విషయాన్ని భవిష్యత్ తరాలవారు గుర్తించాలని అలా కాకపోతే దేశభవిష్యత్తుకే ప్రమాదమని వక్కాణించారు.

మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే రాజ్యాంగ పరిషత్తు సమావేశాలలో తీవ్రమైన చర్చ వాదోపవాదాల అనంతరం ఆచార్య రంగా, కె. సంతానమ్, హెచ్.వి.కామత్ మహావీర్ త్యాగి, టంగుటూరి ప్రకాశం మొదలైన సభ్యుల పట్టుదల కారణంగా ఆదేశిక సూత్రాలలో భాగంగా అధికరణం 40 (గ్రామ స్వపరిపాలన పంచాయితీలు) క్రింద గ్రామ పంచాయితీలకు తగిన అధికారాలను కల్పించి స్వయం పరిపాలనా యూనిట్లుగా తీర్చిదిద్దాలనే అంశాన్ని చేర్చటం కాని దీనికి చట్టబద్ధత కల్పించటానికి నాలుగు దశాబ్దాల పైనే పట్టింది.

వివిధ దేశాల రాజ్యాంగాలతో పాటు భారత్ ప్రభుత్వ చట్టం 1935 చట్టాన్ని కూడా నిశితంగా పరిశీలించి వాటిలోని అనువైన అంశాలను కూడా స్వీకరించి తయారైన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోని లిఖిత రాజ్యాంగాల్లో అతి పెద్దది.

భారతదేశం రిపబ్లిక్‌గా అవతరించిన తరువాత రాజ్యాంగం ప్రకారం మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగి పార్లమెంటు తన కార్య కలాపాలను ప్రారంభించే వరకు అంటే ఏప్రిల్ 14, 1952 వరకు రాజ్యాంగ పరిషత్తే భారతదేశ తాత్కాలిక పార్లమెంటుగా కొనసాగింది.

### భారత రిపబ్లిక్ అవతరణ

1947 లో భారతదేశం స్వతంత్రమయ్యే తేదీ ఖరారు మాత్రం భారతీయ నాయకుల ప్రమేయం లేకుండా జరిగింది. కాని భారత్ రిపబ్లిక్‌గా అవతరించే రోజును మాత్రం భారతీయ నాయకులు, 1930 నుండి 'పూర్ణ స్వరాజ్' ప్రకటన పురస్కరించుకొని 'స్వాతంత్ర్య దినం'గా పరిగణిస్తూ వస్తున్న జనవరి 26వ తేదీగా ముందుగానే నిర్ణయించారు.

జనవరి 26, 1950 వ తేదీన ఢిల్లీలోని దర్బార్ హాల్‌లో ఉత్తేజ పూరిత వాతావరణం, అటహాసంగా భారత్ రిపబ్లిక్ అవతరణ కార్యక్రమం జరిగింది ఇండోనేషియా అధ్యక్షుడు సొకోర్నో ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఉదయం 10.18 గంటలకు గవర్నర్ జనరల్ సి. రాజగోపాలాచారి భారత్ రిపబ్లిక్ ఆవిర్భావాన్ని ఈ క్రింది పదాల్లో ప్రకటించారు.

భారతదేశ ప్రజలు నవంబర్ 26, 1949 తేదీన తమకు తాము తమ రాజ్యాంగ పరిషత్తులో భారతదేశ రాజ్యాంగాన్ని సమర్పించుకోవడం వలన మరియు సదరు రాజ్యాంగం ప్రారంభమయ్యే తేదీ జనవరి 26, 1950 గా నిశ్చయించడమైనది కావున, ఇందుమూలంగా జనవరి 26, 1950 వ తేదీ నుండి భారత్ అనబడే ఇండియా సర్వసత్తాక, ప్రజాస్వామ్య రిపబ్లిక్ అవుతుందనియు మరియు భారత యూనియన్, దాని అంతర్భాగాలైన రాష్ట్రాలు సదరు రాజ్యాంగం అనుసరించి ప్రభుత్వం, పరిపాలనలకు సంబంధించిన అధికారాలు, విధులు నిర్వహించాలని ప్రకటించడమైనది'' దీనికి 6 నిమిషాల తరువాత ఆనాటి ప్రధాన న్యాయమూర్తి ఎం.హెచ్.కానియా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌చే రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేయించారు.

దీంతో సి.రాజగోపాలాచారి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ తమ ఆసనాల ను మార్చుకొన్నారు. మొదటి రాష్ట్రపతి ఒక క్లుప్తమైన ప్రసంగం చేశారు.

అటు పిమ్మట డాక్టర్ రాజేంద్రప్రసాద్ దర్బార్ హాల్ నుండి ఇర్విన్ స్టేడియం వరకు 35 ఏళ్ళుగా సాంప్రదాయకంగా వాడబడిన గుర్రపు బంగీలో నిదానంగా ప్రయాణించి దారి పొడవునా ప్రజల అభినందనలు స్వీకరించారు. ఇర్విన్ స్టేడియంలో మిలిటరీ కవాతు స్వీకరించి మిలిటరీ విన్యాసాలను తిలకించారు.

కనుక జనవరి 26 వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తేదీగా భారతదేశం సర్వసత్తాక రిపబ్లిక్ అయిన తేదీగా గుర్తుకు తెచ్చుకొని దీనికి కారణ భూతులైన స్వాతంత్ర్య సమరయోధులను, వారి త్యాగాలను, సేవలను సంస్మరించుకొందాం. ఆ రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం నడచుకొని దేశాభివృద్ధిలో మన వంతు పాత్రను నిర్వర్తిద్దాం.

*- ఏ. నాగేశ్వరరావు, సెంటర్ హెడ్,*
*నీరు, పారిశుద్ధ్య కేంద్రం, అపార్డ్*

# గ్రామ పంచాయితీలను సమర్ధవంతంగా నిర్వహించడం ఎలా ?

## ఆంధ్రప్రదేశ్ పంచాయిత్ రాజ్ చట్టం రీత్యాగ్రామ పంచాయతీల కార్యనిర్వహణకు సూచనలు

### గ్రామ పంచాయతీకి కార్యాలయం

**ప్రతి గ్రామ పంచయితీకి ఒక కార్యాలయము, భవనము ఉండాలి.**

- గ్రామ పంచాయతీకి స్వంత భవనం లేకపోతే అద్దె ఇంటిలో ఏర్పాటు చేసుకోవాలి. ఈ కార్యాలయంలో అన్ని కులాలు, మతాలు, వర్గాల వారికి ప్రవేశం ఉండే విధంగా సాధ్యమైనంత వరకు గ్రామ మధ్య భాగంలో ఉండాలి.
- గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని, సర్పంచ్ ఉప సర్పంచ్, సభ్యుల ఇండ్లలో లేక దారి దగ్గర, బంధువుల ఇండ్లలో ఏర్పాటు చేయరాదు.

### గ్రామ పంచాయతీల ఆదాయం

- గ్రామ పంచాయతీలు ఈ దిగువ వివరించిన అంశాల ద్వారా చట్టరీత్యా ఆదాయం ఏర్పరచుకొనవచ్చు.
- ఇంటి పన్ను
- ఆస్తి బదిలీలపై (క్రయ విక్రయాలపై) సుంకం
- ఖాళీ స్థలంపై అంటే భవనాలతో ఆక్రమించబడినట్టి లేక భవనాలకు సంబంధం కానట్టి ఆక్రమిత భూములపై సంవత్సరపు అద్దె విలువలో రూపాయికి 0.02 చొప్పున లైసెన్సు.
- గ్రామ పంచాయితీ అధీనం క్రింద, నియంత్రణ క్రింద గల పోరంబోకు లేదా సాముదాయక భూముల వాడకానికి వసూలు చేసే రుసుములు, పన్నులు.
- గ్రామ పంచాయితీ అధీనంలోని చావడీలు, సత్రాలు మొదలైన భవనాల వాడకంపై వచ్చే ఆదాయం
- సీనరేజ రుసుం, ఖనిజాలు, చిన్న తరహా ఖనిజాలు మినహా గ్రామంలో త్రవ్వబడిన ఖనిజాలు, వస్తువులు మొదలైన వాటిపై ప్రభుత్వం వసూలు చేసిన సీనియరేజ రుసుం ద్వారా గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయం (శాబాదు రాళ్ళ గదులు, సుద్ద గనులు, క్వారీలు మొదలైనవి)
- లోకల్ లైసెన్సు, భూమి శిస్తుపై రూపాయికి 25 పైసలు మించకుండా వసూలు చేసే లోకల్ లైసెన్సు.
- గ్రామ పంచాయతీ నిర్వహణ క్రింద ఉన్న ధర్మాదాయముల నుండి, ట్రస్టీల నుండి వచ్చే ఆదాయం.
- అపాయకరమగు, దుస్సాహసమగు వృత్తులపై లైసెన్సు ఫీజులు విధించటం ద్వారా వచ్చే ఆదాయం.
- గ్రామ పంచాయితీ అధీనంలో ఉన్న చెరువులలోని చేపలు పట్టుకునే హక్కు కౌలుకు ఇచ్చుట ద్వారా, చెరువులలోని తుంగ, రెల్లు వేలం వేయటం ద్వారా వచ్చే ఆదాయం.
- ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్నుల చట్టం క్రింద గ్రామ పంచాయితీకి చెల్లించే మొత్తాలు.
- గ్రామ పంచాయితీ నిర్వహణ క్రింద ఉన్న రేవుల ద్వారా వచ్చే ఆదాయం.
- గ్రామ పంచాయతీ ఆధీనంలో గల పోరంబోకు భూములపై గల చెట్ల ఫలసాయం పై వచ్చే ఆదాయం.
- ప్రభుత్వం నుండి జనాభా లెక్కల ప్రకారం గ్రాంటు (జనాభా గ్రాంటు)
- గ్రామ పంచాయతీ నిధి నుండి తీసి పెట్టుబడి పెట్టటం వలన వచ్చే ఆదాయం.
  ఉదా : ఎస్టేట్ డెవలప్‌మెంట్ లోన్ బాండ్స్ పోస్టల్ సర్టిఫికేట్స్ వగైరా
- ఆదాయం వచ్చే పథకాలు చేపట్టడం వలన
  ఉదా : షాపింగ్ కాంప్లెక్సులు, పండ్లతోటలు. బంజరు దొడ్లు
- పశువులు, రహదారి ద్వారా వచ్చే ఆదాయం
- గ్రామ పంచాయతీచే నిర్వహించబడే కూరగాయల మార్కెట్లు, పశువుల సంతలు మొదలైనవి.

### సమావేశాలు

సమావేశాలు నాలుగు రకాలుగా వర్గీకరించబడినవి.

- సాధారణ సమావేశం
- అత్యవసర సమావేశం
- ప్రత్యేక సమావేశం
- అభ్యర్థన సమావేశం

**సాధారణ సమావేశం**

- చట్టం ప్రకారం సర్పంచ్ ప్రతినెలా కనీసం ఒక సాధారణ సమావేశం ఏర్పాటు చేయాలి.
- అంతకు మించి కూడా వ్యవహార నిర్వహణ నిమిత్తం సమావేశాలు జరుపుకోవచ్చు.
- సాధారణ సమావేశానికి (3) పూర్తి దినాల వ్యవధితో (అనగా సమావేశం జరిపే రోజుకు, నోటీసు అందజేసే రోజుకు మధ్యన (3) పూర్తిదినములు) సభ్యులకు అజెండాతో నోటీసు అందజేయాలి.

**అత్యవసర సమావేశం**

అత్యవసర సమావేశానికి తక్కువ వ్యవధితో సభ్యులకు అజెండాతో నోటిసు అందజేసే ఏర్పాటు చేసుకోవచ్చు.

**ప్రత్యేక సమావేశం**

ప్రత్యేక సమావేశానికి 5 దినాల వ్యవధితో సభ్యులకు అజెండాతో నోటీసు అందజేసేటట్లు సమావేశం ఎర్పాటు చేయాలి. ప్రత్యేక సమావేశాన్ని దిగువ వివరించిన కార్యాల నిమిత్తం ఏర్పాటు చేయాలి.

బడ్జెట్టు అంచనాలు, అంతిమ ఆమోదానికి ఉప సర్పంచ్ ఎన్నిక నిమిత్తం నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజ మొదలైన వాటిలో ఓ ఒక్కదాని నిర్వహణ నిమిత్తం ఇంటి పన్నుపై ప్రత్యేక పన్ను విధించుటకు.

**అభ్యర్ధన సమావేశం**

ఈ సమావేశం జరపటానికి గ్రామ పంచాయతీలో అప్పుడు ఉన్న మొత్తం సభ్యులలో 1/3 వంతు సభ్యులు రాత పూర్వకంగా సమావేశం ఎర్పాటు చేయాలని కోరాలి.

## కోరం

మొత్తం సభ్యులలో మూడింట ఒక వంతు సభ్యులు హాజరయితే తప్ప ఏ వ్యవహారాలు నిర్వహించరాదు.

## సమావేశానికి నిర్వహించవలసిన రిజిష్టర్లు

గ్రామ పంచాయతీ సమావేశాలకు

- తీర్మానాల రిజిష్టరు
- సభ్యుల హాజరు రిజిష్టరు
- నోటీసు రిజిష్టరు నిర్వహించాలి

## తీర్మానాల రిజిష్టరు - తీర్మానాలు

ప్రతి సాధారణ సమావేశానికి ఈ క్రింద వివరించిన అజెండా అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

- గత సమావేశపు మినిట్సు సభ్యులకు చదివి, వినిపించి, ధృవీకరించుట.
- గత నెల ఆదాయ వ్యయాల (పద్దుల వారి) ఆమోదం గురించి

## గ్రామ సభలు

గ్రామ సభలు ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు ఒకటి. 1వ డిసెంబరు లోగా, రెండవది 20 ఏప్రిల్‌లోగా ఈ దిగువ వివరించిన విషయాలలో పరిశీలించుటకు నిర్ణయించబడు తేదీ, స్థలం, సమయాన సమావేశం కావాలి.

- వార్షిక లెక్కల వివరణ, ఆడిట్ రిపోర్టు
- గత సంవత్సరపు పరిపాలనకు చెందిన నివేదిక
- ఆ సంవత్సరానికి సంబంధించిన పనుల కార్యక్రమం లేక బడ్జెట్టులో గాని, వార్షిక కార్యక్రమంలో గాని చేర్చని ఏదైనా కార్యక్రమం.
- ప్రస్తుతమున్న పన్నులు పెంచటానికి లేక కొత్త పన్నులకు సంబంధించిన ప్రతిపాదనలు.
- అభివృద్ధి పనులు చేపట్టుట గురించి
- ఇంటి పన్ను, బకాయిదారుల పట్టిక చదివి వినిపించుట
- ఆస్తి మార్పిడుల జాబితా సభ్యులకు చదివి వినిపించుట

గ్రామ సభ సమావేశానికి సర్పంచ్, వారు లేనప్పుడు ఉప సర్పంచు అధ్యక్షత వహించాలి. గ్రామ పంచాయతీలో రెండు లేక మూడు గ్రామాలున్నచో వరుస క్రమంగా ఒక్కొక్క గ్రామ సభ జరుపుకొనవచ్చు.

## లబ్ధిదారుల కమిటీ మరియు కార్యాచరణ కమిటీల ఏర్పాటు

- వ్యవసాయం
- ప్రజారోగ్యం
- నీటి సరఫరా
- పారిశుధ్యం
- కుటుంబ నియంత్రణ
- విద్య

## పన్నులు - వసూలు విధానం

గ్రామ పంచాయితీలకు పన్నులు విధించుట ద్వారా నిధులు సమకూర్చుకొనుట చాలా అవసరం. నిధులు లేనిచో గ్రామ పంచాయతీలు సమర్ధవంతంగా పరిపాలన సాగించలేవు. సంఘంలోని సభ్యులు తమ పాలనా యంత్రాంగానికి సామూహిక ఖర్చుల నిమిత్తం ఎటువంటి సేవను అందించకుండా నిర్భయంగా చెల్లించే దానిని పన్ను అంటారు. పన్నుకట్టే వ్యక్తికి ఆ మొత్తానికి సమానంగా గ్రామ పంచాయతీ లాభాన్ని అందించే అవసరం వీలు లేదు. కాబట్టి ప్రతి వ్యక్తి పన్ను చెల్లించుట ఆపరాదు.

## ఇండ్ల పన్ను వసూలు

- ప్రతి సంవత్సరం ఇండ్ల పన్ను డిమాండ్ నర్టిఫై చేసి బకాయిదారులకు డిమాండ్ నోటీసులు (150 రోజుల గడువుతో జారీ చేయాలి.
- డిమాండ్ నోటీసులో ఇంటి నెంబరు, పన్ను చెల్లించవలసిన కాలం, చెల్లించనిచో పర్యవసానం వివరించాలి.
- సకాలలో చెల్లించని బకాయిదారు ఆస్తిని జప్తు చేయాలి. చరాస్తి మాత్రమే జప్తు చేయాలి.
- జప్తు చేయబడిన వస్తువుల విలువ ఈ దిగువన వివరించిన అంశాలకు సరిపడ వుండాలి.
  - పన్ను మొత్తం
  - వారంటు ఫీజు
  - జప్తు చేయటానికి అయిన ఖర్చు
  - ఇతర ఖర్చులు ఏదైనా అయినచో
- వ్యవసాయదారునికి జీవనాధారమైన ఎద్దులు, అరక సామానులు, విత్తనాలు మొదలైనవి జప్తు చేయరాదు.

## లైసెన్సు ఫీజులు

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం గ్రామ హద్దులలో గల ఏ ప్రవేశం షెడ్యూలు - 3లో చూపబడిన పన్నులకు గ్రామ పంచాయతీ నుండి లైసెన్సు పొందనిచో ఎవరూ ఉపయోగించరాదని, నోటిఫికేషన్ ప్రకటించాలి. అట్టి నోటిఫికేషన్ గ్రామ పంచాయతీ ఆఫీసు

నోటీసు బోర్డునందు, గ్రామంలోని ముఖ్యమైన (3) ప్రదేశాలలో ప్రకటించాలి. నోటిఫికేషన్ లైసెన్సు రుసుంలు తరగతులుగా విభజించి నిర్ధారించాలి. నోటిఫికేషన్ ప్రకటించబడిన 160 దినాల తరువాత అమలులోనికి వస్తాయి. కల్లు, సారా దుకాణాలు కూడా గ్రామ పంచాయతీ నుండి లైసెన్సు పొందనిచో నడువనీయకూడదు.

- ఆవిరి శక్తి, నీటి శక్తి లేక ఇతర యంత్ర సంబంధమైన శక్తి లేక విద్యుత్ శక్తి వినియోగించటానికి ఉద్దేశించిన ఫ్యాక్టరీగాని, కర్మాగారం గాని, పని స్థలంను గాని నిర్మించటానికి లేక యంత్రాలను స్థాపించుటకు ఉద్దేశించేవారు ముందు గ్రామ పంచాయితీకి పర్మిషన్ నిమిత్తం రాత పూర్వకంగా దరఖాస్తు అందజేయాలి.
- దరఖాస్తుతో పాటు ప్లాను పత్రాలు (5) జత పరుచుచు సెక్షన్ 120 (2) మరియు (4) లో నిర్దేశించిన వివరణములు అందజేయవలెను.
- గ్రామ పంచాయితీ అనుమతి జారీ చేయుటకు ముందు ఈ దిగువ వివరించిన అధికారులను సంప్రదించి వారి ఆమోదాన్ని పొందాలి.
- ప్లాను ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి ఆమోదం పొందాలి.
- జిల్లా వైద్యా, ఆరోగ్య అధికారిని సంప్రదించి వారి అభిప్రాయాన్ని పరగణించాలి.
- డైరెక్టరు, పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖల అనుమతిని పొందాలి.
- డివిజనల్ పంచాయితీ ఆఫీసరుకు, సదరు ప్లాను పరిశీలనకు పంపి వారి అభిప్రాయాన్ని పొందనిదే అనుమతి యివ్వరాదు.

### వసూలు

- లైసెన్సు ఫీజుల విషయంలో డిమాండు రిజిష్టరు నిర్వహించి, డిమాండు సర్టిపై చేయాలి.
- లైసెన్సు పొందకుండా, పునరుద్ధరించకుండా వృత్తి వ్యాపారము చేసుకొను వారికి డిమాండు నోటిసులు జారీ చేయాలి.
- అప్పటికి కూడా లైసెన్సు పొదని లేక పునరుద్ధరించు కొననిచో పంచనామా చేసి కోర్టులో కేసు నమోదు చేయాలి.
- ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత లైసెన్సు ఫీజు వసూలుకు కాలదోషం పట్టును.

## గ్రామ పంచాయతీ లెక్కలు

**జమలు - ఖర్చులు**

గ్రామ పంచాయితీకి చట్ట ప్రకారం లభించిన ఆదాయ వనరులు ముందే వివరించడ్డాయి. వసూలైన గ్రామ పంచాయతీ ద్రవ్య విషయంలో ఈ క్రింద సూచనలు పాటించాలి.

- వసూలైన ద్రవ్యం క్యాష్ బుక్కులో నమోదై ట్రెజరీ ఖాతాకు చలాను ద్వారా జమకు తీసుకొనాలి. అవసరాన్ని బట్టి చెక్కులు ద్వారా విడుదల చేసుకోనాలి.
- వసూలైన ద్రవ్యం నేరుగా ఖర్చు చేయరాదు.
- పన్నులు - ఫీజులు - లీజు మొత్తాలు వసూలు చేసినపుడు వాటిని సంబంధించిన డిమాండురిజిష్టరులో రశీదు నెం. వసూలు అయిన తేదీ, వసూలైన మొత్తం వివరించాలి.
- నిర్దేశించిన నమూనా ప్రకారం వసూలు చేసిన మొత్తాలను పక్కా క్యాష్ రశీదు జారీ చేయాలి. అట్టి రశీదుపై నగదు ముట్టినట్లు, ఎందు నిమిత్తం ముట్టినది, ఏ సంవత్సరానికి సంబంధించినదో వివరించుతూ సర్పంచ్ లేదా వారి అధికారం పొందిన వ్యక్తి సంతకం చేయాలి.
- క్యాష్ బుక్కు, దానికి సంబంధించిన ఈ దిగువ వివరించిన ముఖ్యమైన రిజష్టర్లు విధిగా నిర్వహించాలి.
  - క్యాష్ బుక్కు
  - ఇంటి పన్ను ఆరియర్ డిమాండు రిజష్టరు
  - వృత్తి పన్ను డిమాండు రిజష్టరు
  - వాహనం పన్ను డిమాండు రిజష్టరు
  - మిస్సిలేనియస్ డిమాండు రిజష్టరు
  - ఆదాయం వచ్చు ఆస్థుల పన్ను రిజష్టరు
  - ఆదాయం - వ్యయాల రిజష్టరు
  - స్టాకు రిజష్టరు
  - పేబిల్స్ రిజష్టరు
  - వేతనాల బట్వాడా రిజష్టరు
  - ఆడిటు రిజష్టరు
  - బడ్జెట్ ప్రావిజను రిజష్టరు

**ఖర్చులు**

- గ్రామ పంచాయతీ నుండి చేయవలసిన ప్రతి ఖర్చుకు గ్రామ పంచాయతీ ఆమోదం పొందాలి.
- చెల్లింపులు బిల్లు ఆమోదించుట ద్వారా చెల్లించాలి.
- పార్టీలకు చేయాల్సిన చెల్లింపులు చెక్కుల ద్వారా చేయాలి.
- కొద్ది మొత్తం అనగా చిల్లర ఖర్చుల చెల్లింపులకుపకరించుటకు పర్మనెంటు అడ్వాన్సును పర్మనెంటు అడ్వాన్సు రిజష్టరులో నిర్వహించాలి. నాన్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీలు ఆయా జిల్లా కలెక్టరు నిర్దేశించిన మొత్తాలకు మించి చేతి నిల్వ ఉంచుకొనరాదు.
- చెక్కు బుక్కులు, చెక్కులు విడుదల చేయు వారి వద్దనే ఉంచుకోవాలి.
- బిల్లు చేయటానికి ప్రింటెడ్ ఫారాలనే వినియోగించాలి.
- ద్రవ్యోపహరణం, నష్టం మొదలైనవి సంభవించినచో ఆడిటరుకు, సంబంధిత పరిశీలనాధికారులకు రిపోర్టు చేయాలి.
- బడ్జెట్టు కేటాయింపు లేనిదే వ్యయం చేయరాదు. బడ్జెట్టు కేటాయింపు ఈ క్రింద విధంగా కేటాయించాలి.

| | |
|---|---|
| వ్యవసాయ స్థాపన | 30 శాతం |
| విద్యుత్ దీపాలు | 15 శాతం |
| మంచినీటి సరఫరా | 10 శాతం |
| స్త్రీ మరియు సంక్షేమ క్యాంప్ | 5 శాతం |
| అభివృద్ధి కార్యక్రమాలు | 40 శాతం |

గ్రామ పంచాయతీలో పంచాయతీ నిధులు నుండి అభివృద్ధి

పనులు అనగా రోడ్లు, మురికి నీటి కాల్వల నిర్మాణం, భవనాలు, పబ్లిక్ లెట్రిన్స్, మూత్రశాలలు నిర్మాణం, రిపేర్లు చేయ తలపెట్టినప్పుడు ముందుగా గ్రామ పంచాయితీ సమావేశాలలో చర్చించి ఆ సంవత్సరపు బడ్జెట్టు కేటాయింపు పరిమితిలోనే అంచనాలు తయారు చేయటానికి సాంకేతిక విభాగం వారిని కోరుచూ తీర్మనించాలి. తయారైన అంచనాలకు పరిపాలన మరియు సాంకేతిక ఆమోదాలు పొందాలి.

**వేలము**

ఈ దిగువ వివరించిన అంశాలు వేలం ద్వారా కౌలుకు ఇవ్వాలి.

- మార్కెట్లు
- పశువుల సంతలు
- బండ్లు నిలుచు ప్రదేశాలు
- కబేళాలు
- చేపలు పట్టుకొను హక్కు
- రేవులు

మొదలైన పై అంశాల కౌలుకు యివ్వటానికి వేలం వేయదలచినచో ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

- కార్య నిర్వహణాధికారి / సర్పంచ్ ఫీజు వసూలు చేయు విషయం నిర్ధారించుచు కౌలుకు ఇవ్వదలచిన సందర్భంలో ప్రిలిమనరీ నోటిసు దానిలో ఏ ఏ నిబంధనలకు లోబడి వేలం వేయబడునో వివరించాలి.

ప్రిలిమనరీ నోటీసులో వివరించిన నియమ నిబంధనలు గ్రామ పంచాయతీ ఆమోదం పొందాలి. అట్టి నియమ నిబంధనలు గత సంవత్సరమే ఆమోదించబడినచో, అందులో మార్పులు, చేర్పులు లేనిచో మరల ఆమోదించనవసరం లేదు. ప్రిలిమనరీ నోటిసు గ్రామ పంచాయితీ ఆమోదించి సదరు నోటీసు ప్రకటించు విధానాన్ని నిర్ణయించాలి.

## కౌలు మంజూరు చేయుటకు ప్రిలిమినరి నోటిసులో చేర్చవలసిన నియమ నిబంధనలు

- నిర్దేశించిన పైకంలో గ్రామ పంచాయతీలలో డిపాజిట్ చేయనిదే వేలం పాటలో పాల్గొనరాదు.
- గత సంవత్సరం కౌలు బకాయి వున్నవారు వేలం పాటలో పాల్గొనరాదు.
- కౌలు సంవత్సరానికి మించి యివ్వరాదు.
- వేలం ఆఖరి పాట ఖాయపరచబడిన తేదీ నుండి వారం దినముల లోగా కౌలు మొత్తంలో వేలం ప్రారంభములో చెల్లించిన డిపాజిట్/ ధరావత్తు కలుపుకొని 1/4 వంతు చెల్లించాలి. ఇట్టి మొత్తం సంవత్సరాంతపు మూడు నెలసరి వాయిదాల క్రింద సర్దుబాటు చేసుకొనాలి.

. మిగతా కౌలు మొత్తం (9)కొ స్త్రీలలో (1) వ ఏప్రిల్‌తో ఆరంభమై నెలలు కౌలునామాలో నిర్దేశించిన ప్రకారం చెల్లించాలి.

- వేలం ఆఖరి పాటను పంచాయతీ విస్తరణాధికారి ఆమోదించాలి. తరువాత జరపబడు గ్రామ పంచాయతీ సమావేశాలలో కూడా ఆమోదం పొందాలి.
- వేలం పాటను గ్రామ పంచాయితీ ఆమోదించిన (15) దినాలలోగా కౌలు దస్తావేజు వ్రాయించి రిజిష్టరు చేసుకొనాలి.
- వేలం వేయటానికి ముందు కార్య నిర్వహణ అధికారి / సర్పంచ్ ఆ కౌలు గత (3) సంవత్సరాలు ఆదాయం, ఇంకేమైనా సమాచారం ఉన్నచో అందజేయుచూ కనీస ధర నిర్ణయం, డివిజనల్ పంచాయతీ ఆఫీసరుకు రాసి పొందాలి.
- వేలం వేయు స్థలము, తేదీ, సమయం నిర్ణయించి సంబంధిత పంచాయతీ విస్తరణాధికారి తెలపాలి. వారు సదరు వేలంలో ఉప స్థితులైనచో అక్కడిక్కడే పాటదారుల సమక్షంలో ఎక్కువ పాట ఒప్పుకొనవచ్చును. వారు రాని పక్షంలో కార్యనిర్వహణ అధికారి / సర్పంచ్ గారి ఆమోదానికి పంపాలి.
- వేలం పూర్తి అయి పంచాయతీ విస్తరణాధికారి ఒప్పుకొనిన వేలములు ఒకటిగాని అంతకంటే ఎక్కువ గాని రాబోవు గ్రామీణ సమావేశంలో ఆమోదానికి ప్రవేశపెట్టాలి.
- రేవులు వేలం వేయు విషయంలో గాని, లేక చెరువులలో చేపలు పట్టుకునే హక్కు వేలం వేయు విషయంలో గాని ఆ గ్రామ పంచాయతీ ఆఫీసరు నుండి కనీస ధర నిర్ణయం పొందిన వేంటనే అట్టి మొత్తానికి వారు తీసుకొనెదరా ? లేదా ? అనే విషయాన్ని రాత పూర్వకంగా తెలిపి జవాబు పొందవలెను. వారు తీసుకొనటానికి అంగీకారం తెలిపినచో వారికి ఇచ్చి గ్రామ పంచాయతీ సమావేశంలో ఆమోదం పొందాలి.
- పైన వివరించిన ప్రకారం సహకార సంఘం తమ అంగీకారము నిర్దేశించి గడువు లోపల తెలిపినచో డివిజన్‌లో పంచాయతీ ఆఫీసరు నిర్దేశించిన కనీస ధరకు లోబడి వేలం వేయాలి.
- వేలానికి సంబంధించిన ఫైలు నిర్వహించాలి. మరియు వేలం రిజిష్టరు అమలు చేసి వసూళ్ళు చెక్ చేయాలి.

## ఆడిట్ - సర్‌ఛార్జ్

గ్రామ పంచాయితీ లెక్కలు లోకల్ ఫండ్ ఆడిట్ శాఖవారు ఆడిట్ చేయుదురు. ఆడిటరు తాను కనుగొన్న లోపాలను, తప్పిదాలను సవరించుకొని జవాబు పంపటానికి కోరుతూ కార్యనిర్వహణ అధకారి / సర్పంచ్‌కు రిపోర్టు పంపిస్తారు.

చట్ట విరుద్ధమైన ఖర్చులకు అందుకు బాధ్యులయిన వారి నుండి రాబటట్టటానికి సర్‌ఛార్జీ విధించాలి. సర్ చార్జి సర్టిఫికెట్ కొరకు కోర్టు డిక్రీతో సమానం.

## నీటి సరఫరా పథకం

గ్రామ పంచాయతీచే ఆమోదం పొందిన తర్వాత కలెక్టరు అనుమతితో నీటి సరఫరా పథకానికి 'ఒక బైలాస్' తయారు చేసుకొనాలి. దానిలో పొందుపర్చిన నియమ నిబంధనల ప్రకారంగా నల్లా కనెక్షన్లు, నీటి సరఫరా రుసుము వసూలు చేయాలి. నియమాలలో డిపాజిట్ ఎంత తీసుకోవాలి. నీటి సరఫరా రేటు నిర్ణయించుకోవాలి. ■

# శాంతి, అహింసలతో వర్ణ వివక్షపై పోరాడిన మహోన్నత నాయకుడు నెల్సన్ మండేలా అస్తమయం



ప్రపంచ దేశాలలో శాంతి, అహింస, సత్యాగ్రహం ద్వారా దుర్నీతలను తొలగించి మానవాళి మనుగడకు తోడ్పడవచ్చని నిరూపించిన మహానాయకుడు నెల్సన్ మండెలా మరణం పట్ల వివిధ దేశాల నాయకులు 6-12-2013న సంతాపం వ్యక్తం చేశారు. నెల్సన్ మండెలా మహాత్మగాంధీ చేత నిరూపించబడిన, శాంతి, అహింస, సహాయ నిరాకరణ లనే ఆయుధాలను ఎంచుకొని దక్షిణ ఆఫ్రికాలో వర్ణవివక్షతపై పోరాటం జరిపి విజయం సాధించిన మహామనీషి నెల్సన్ మండెలా. ఆనాటి దక్షిణాఫ్రికా ప్రభుత్వము అడుగడుగునా అతని ఉద్యమాన్ని అణచవేయాలని ప్రత్నించింది. అతన్ని 27 సంవత్సరాలు జైలులో ఉంచింది. అయినా మొక్కవోని ధైర్యంతో మండేలా నాయకత్వం క్రింద ఉద్యమం కొనసాగింది. చివరకు ప్రభుత్వం దిగి వచ్చి నల్లజాతీయుల డిమాండ్స్‌ను 1990లో ఒప్పకొని వారిని ప్రభుత్వ భాగ స్వాములుగా చేసెందుకు ఒప్పకొనింది. ఆ విజయం ప్రపంచ నల్ల జాతీయులకు విజయంగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. నెల్సన్ మండెలాకు, నోబెల్ శాంతి బహుమతి ని అంతర్జాతీయ ఇందిరాగాంధీ శాంతి పురస్కారంను, భారత్ ఇచ్చింది. భారత రత్నను కూడ ప్రధానం చేశారు. ఆయన భారత దేశంతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. భారత్ అఫార్థెడ్ (వర్ణవివక్ష విధానం) కు వ్యతిరేకంగా అన్ని అంతర్‌జాతీయ సమావేశాలలో మద్దతు ఇచ్చింది. 1962 తరువాత అన్ని ప్రపంచ వేదికల్లో పాల్గొని వర్ణ వివక్షపై అహింసాయుత పోరాటాన్ని మన దేశం సమర్ధించింది, మండెలాకు తృతీయ ప్రపంచ దేశాల మద్దత్తు ను కూడా గట్టింది. నెల్సన్ మండెలా మహాత్మా గాంధీని తన గురువుగా ఎంచుకొని తన పోరాటాన్ని నడిపాడు కాబట్టి ఆయన్ను ఆఫ్రికా గాంధీ అని పిలుస్తారు.

ఆయన దక్షిణాఫ్రికా తెల్ల జాతీయుల ప్రభుత్వాధి నేత డిక్లరేషన్‌తో జైలులోనే సంభాషణలు జరిపించి, బహువర్ణాల పోలింగ్ విధానంకు ఒప్పించారు. వర్ణ వివక్షత లేని పోరాటాన్ని జరిపి శాంతీయుతంగా దక్షిణఆఫ్రిక దేశంలో అపార్థెడ్‌ను అంతమొందించిన మహానాయకుడు మండెలా. ఆయనకు నివాళిని అర్పించెందుకు భారత ప్రభుత్వం తరపున రాష్ట్రపతి శ్రీ ప్రణాబ్ ముఖర్జీతో పాటు మంత్రి ఆనంద్‌శర్మ, కాంగ్రెస్ పార్టీ తరపున సోనియాగాంధీ, బిజెపి తరపున సుష్మాస్వరాజ్, వామ పక్షాలతరపున సీతారాంయేచూరి, బిఎస్‌పి తరపున శ్రీవాత్సవ లు దక్షిణఆఫ్రికాలో జరిగిన మండెలా అంతిమ సంస్కారంలో పాల్గొని నివాళులర్పించారు. భారత దేశానికి అన్ని అంశాలలో మద్దత్తునిచ్చిన మహానాయకుడు నెల్సన్ మండెలాను కోల్పోయామని పేర్కొన్నారు. ఒక సందర్భంలో మాట్లాడుతూ నెల్సమండెలా "నన్ను మహాత్మాగాంధీ తో పోల్చడం అంత సరియైనది కాదు మహాత్మా సత్యం, అహింసతో న్యాయంను గెలిపింప చేసిన మహా గొప్ప నాయకుడని" ఆయన మార్గం నాకు వెలుగును చూపించిందన్నారు.

నెల్సన్ మండెలా జూలై 18,1918లో వెమోజో గ్రామంలో అవుజొన్నలు పండే భూమి, మట్టి ఇంటిలో పుట్టారు. ఆ ఊరు క్రిల్ పర్వతాల మధ్య నున్న దక్షిణాఫ్రికాలోని బ్రిటిషు రక్షణలోనున్న కాలనీ అది. మండెలా తండ్రి గాడ్ల హెన్రీ ఎం. పకన్యిస్వా తెంబు నల్ల జాతి తెగకు అధిపతిగా ఉండేవారు. ఆయన మరణానంతరం తెంబూ తెగకు నాయకత్వాని నెల్సన్ మండెలా చేపట్టారు. ఆ తెగ వంశపారంపర్య రాజరికపుతీరులో పెరిగిన మండెలా ఎప్పుడు ఎవరికి నేను తక్కువ కాదనేనమ్మకంతో తన పోరాటంలో విజయంపొందిన మహా మనిషి నెల్సన్ మండెలా

- సి.ఎం.పి

# జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం (ఎన్.ఆర్.హెచ్.ఎమ్)



### జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం లక్ష్యాలు

- నాణ్యమైన వైద్య సేవలను అందరూ వినియోగించుకునేలా చేయడం.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్థానిక సంస్థలను కూడా ప్రజారోగ్య కార్యక్రమాలు, పథకాల్లో భాగస్వాములను చేయడం.
- ప్రాథమిక ఆరోగ్య పరరక్షణ కార్యక్రమంతో పాటు మౌలిక సదుపాయల విషయంలో పంచాయితీరాజ్ సంస్థలు, స్థానిక సమాజాన్ని ఒకే వేదికపై తీసుకురావడం.
- స్థానికంగా ప్రజారోగ్య కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రభుత్వానికి, స్థానిక ప్రజానీకానికి అనువైన యంత్రాంగాన్ని, వాతావరణాన్ని కల్పించడం.
- ఆరోగ్య పరిరక్షణా కార్యక్రమాలను విస్తృతపరచడంలో వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించే కార్యచరణ ప్రణాళికను తయారు చేయడం.

### పథకం ఉద్దేశాలు

- శిశుమరణాల రేటును, ప్రసూతి మరణాల రేటును గణనీయంగా తగ్గించడం.
- సమీకృత, సమగ్ర, ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు, పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడటం.
- అంటువ్యాధులను నిరోదించడం, అరికట్టడం, అంటువ్యాధులు కాని రోగాలు, స్థానికంగా తలెత్తే ఆరోగ్య సమస్యలను అరికట్టడం, నియంత్రించడం.
- జనాభా స్థిరీకరణ, స్త్రీ, పురుష నిష్పత్తిలో సమతుల్యత ఆధించడం.
- స్థానిక, సంప్రదాయ వైద్యం, ఆరోగ్య పరిరక్షణా పద్ధతులను తిరిగి బలోపేతం చేయడం. 'ఆయుష్‌ను' ప్రధాన ఆరోగ్య పరిరక్షణా విధానంగా రూపుదిద్దడం.

### ఈ పథకం అమలు నుంచి ఆశించే ఫలితాలు

| సూచిక | ప్రస్తుత పరిస్థితి | | ఆంధ్రప్రదేశ్‌లో (2012 నాటికి లక్ష్యం) |
|---|---|---|---|
| | దేశవ్యాప్తంగా | రాష్ట్రంలో | |
| ఐఎంఆర్ (ప్రతి వెయ్యి సజీవ జననాలకు) | 57 | 53 | 30 |
| ఎంఎఏఆం (ప్రతి వెయ్యి సజీవ జననానాలకు) | 466 | 341 | 100 |
| టిఎఫ్ఆర్ (ఒక మహిళకు ఉన్న సంతానం ప్రకారం | 2.7 | 1.8 | 1.5 |

** ఎన్‌యఫ్‌హెచ్‌ఎస్ - 111 (2005 - 06) **వార్షిక నివేదిక*

- క్షయడాట్స్ సేవలు - నయం కావాల్సిన కేసుల రేటు 2012 నాటికి 85 శాతం ఉండాలి.
- కుష్టువ్యాధి వ్యాప్తి రేటు 2012 నాటికి ప్రతివెయ్యికి 0.43 చొప్పున తగ్గిపోవాలి.
- కంటిశుక్లాల ఆపరేషన్లు - 2012 నాటికి ఏడాదికి 6 లక్షల చొప్పున పెంచాలి (ఆంధ్రప్రదేశ్‌లో).

## ఎం.ఎం.ఆర్.కింద అమలవుతున్న ముఖ్యమైన కార్యక్రమాలు

### 1. ప్రసూతి ఆరోగ్య పరిరక్షణా సేవలు

గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ కోసం మెటర్నల్ హెల్త్‌కేర్ సర్వీసెస్‌ను అందుబాటులోకి తీసుకొస్తూ ఈ క్రింది పథకాలను, విధానాలను వారికోసం అమలు చేయడం జరుగుతోంది.

**ఎ). మహిళా ఆరోగ్య కార్యకర్తలు (అక్రెడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్ (ఆషా)**

గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం, ఆరోగ్య పరిరక్షణ గురించి తెలిసిన ఒక వ్యక్తి అందరికి అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని 2005-06 లో ప్రారంభించడం జరిగింది. 21916 గ్రామాల్లో (67561 జనావాస ప్రాంతాల్లో) ప్రస్తుతం దీన్ని అమలు చేయడం జరుగుతోంది.

గ్రామపంచాయితీ ఆరోగ్య కమిటీల ద్వారా మన రాష్ట్ర వ్యాప్తంగా 55400 మంది మహిళా ఆరోగ్య కార్యకర్తలను గుర్తించడం జరిగింది. ఈ కార్యకర్తలే హెల్త్ రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేస్తారు. వీరిలో 51,900 మందికి తగు శిక్షణ ఇవ్వడంతో పాటు 31.3.2007 నాటికి నియమకాలు జరపడం కూడా పూర్తైంది. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణి స్త్రీలకు, శిశువులకు, అర్హులైన దంపతులకు వీరు సేవలందించడం జరుగుతోంది.

**బి) సమగ్ర అత్యవసర ప్రసూతి, నవజాత శిశురక్షణ (మొదటి ప్రక్రియ కేంద్రాలు (ఎఫ్.ఆర్.యులు)**

2005-06లో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో మాతా శిశువుల ప్రాణాల కాపాడ్డమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. (సిజేరియన్ అపరేషన్లు, అప్పుడే పుట్టిన బిడ్డలకు అత్యవసర వైద్య సేవలు మొదలైనవి ఈ పథకంలో ఉంటాయి).

సెమాంక్ సేవలతో యఫ్ అర్‌యులు (సమగ్ర అత్యవసర మాతాశిశు సంరక్షణా కేంద్రాలు) బలోపేతం చేయబడ్డాయి. ప్రతి సెమాంక్ కేంద్రంలోను కనీసం నలుగురు ప్రసూతి వైద్య నిపుణులు, ఇద్దరు చిన్నపిల్లల వైద్య నిపుణులు ఉంటారు. అలాగే, ఒక అనస్థెటిస్ట్, బ్లడ్ బ్యాంక్ లేదా రక్తం నిల్వ కేంద్రాన్ని అందుబాటులో ఉంచడం జరుగుతుంది. వీటికి అదనంగా మందులు, ప్రతి అవసరమైన ఇతర వస్తువుల కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కూడా ఇవ్వడం జరుగుతుంది.

ఇప్పటి వరకు 148 సెమాంక్‌లను నెలకొల్పడం జరిగింది. సుమారు 59 మంది ప్రసూతి వైద్యనిపుణులు, 59 మంది ఎంబిబిఎస్ మహిళా మెడికల్ ఆఫీసర్లను వీటిలో నియమించడం జరిగింది.

**సి) బ్లడ్‌బ్యాంక్ అండ్ బ్లడ్ స్టోరేజ్**

సిజేరియన్ సర్జరీ కేసులకు అప్పటికప్పుడు అవసరమైతే రక్తాన్ని అందుబాటులో ఉంచేందుకు ఈ పథకాన్ని 2005-06 సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగింది. సెమాంక్ సెంటర్లలో 16 కొత్త బ్లడ్‌బ్యాంకులను 89 రక్త నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. 2006-07 ఏడాదిలో 40 కొత్త బ్లడ్ స్టోరేజీ సెంటర్ల ఏర్పాటుకు సెమాంక్ సెంటర్లలో బ్లడ్‌బ్యాంకులు, రక్తనిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర స్థాయిలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటిని నోడల్ ఏజెన్సీగా నియమించారు.

**డి) నిరంతర ఎంసి హెచ్ కేంద్రాలు**

సహజ కాన్పులు చేయించడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న కేసులను గుర్తించి వాటిని ఎఫ్‌అర్‌యులకు పంపడం కోసం ఇరవైనాలుగుగంటలూ సేవలందించే లక్ష్యంతో ఈ పథకాన్ని 1997-98 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. 520 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటల ఎంసిహెచ్‌లుగా పనిచేస్తున్నాయి. అలాగే 280 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 2007-08 సంవత్సరంలో 24 గంటల ఎంసిహెచ్ కేంద్రాలుగా మార్చడం జరిగింది.

**ఇ) జననీ సురక్ష యోజన (జెఎన్‌వై)**

ప్రభుత్వ లేదా ప్రవేటు వైద్య సంస్థలు లేదా ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకోడంలో గర్భణీ స్త్రీలను ప్రోత్సహించడం కోసం ఈ పథకాన్ని 2005-06 లో ప్రారంభించడం జరిగింది. ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అరికట్టడమే దీని లక్ష్యం. ఈ పథకం క్రింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు రూ॥ 1000 చొప్పున చెల్లించడం జరుగుతుంది. ఇందులో జనని సురక్ష పథకం కింద కేంద్రప్రభుత్వం రూ. 700 సుఖీభవ పథకం కింద రాష్ట్రప్రభుత్వం రూ. 300 ఇవ్వడం జరుగుతోంది. 2006 ఏప్రిల్ 1 నుంచి పట్టణ ప్రాంతాల్లోని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు.

**ఎఫ్) ఉచిత బస్సు పాసులు**

కాన్పుకోసం ఆతర్వాత శిశువును ఆసుపత్రిలో చూపించడం కోసం గ్రామీణ ప్రాంతాల్లోని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలవారికి రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు వీలుకల్పించడం జరిగింది. వీటితో పాటు, దగ్గర్లోని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య సేవలను వినియోగించుకోడానికి కూడా ఆర్టీసీ నిరుపేదలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. 2006-07 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల మంది లబ్ధిదారులకు ఏపిఎస్ఆర్టీసీ ఉచిత బస్సుపాసులు జారీ చేసింది.

**జి) గ్రామీణ అత్యవసర ఆరోగ్య రవాణా పథకం (రూరల్ ఎమర్జెన్సీ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ స్కీమ్)**

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన గర్భిణీ స్త్రీలు, శిశువులు, చిన్నపిల్లలతో పాటు అత్యవసర వైద్య సహాయం

అవసరమైన ఇతరులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించడం కోసం ఈ పథకాన్ని 2006-07 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఈ విధంగా మహబూబ్‌నగర్, నిజామాబాద్, కర్నూల్, కడప జిల్లాలో 122 అంబులెన్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇక మిగతా 310 అంబులెన్సుల నిర్వహణను ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు అప్పగించడం జరిగింది. ఈ సంస్థను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం గుర్తించడం జరిగింది రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత ప్రజానీకం ఈ అంబులెన్సు సౌకర్యాన్ని అన్ని రకాల అత్యవసర వైద్య చికిత్స కోసం పూర్తస్థాయిలో ఉచితంగా వినియోగించుకుంటున్నారు.

## 2. శిశు ఆరోగ్య పరిరక్షణ సేవలు

ఈ క్రింది పద్ధతులు, విధానాలను ఉపయోగిస్తు శిశు పరిరక్షణ సేవలు అందించడం జరుగుతోంది.

- నవజాత శిశువుల కోసం ఇన్టెన్సివ్ కేర్ యూనిట్లు
- నవజాత శిశువుల సంరక్షణ పరికరాలు
- నవజాత శిశురక్షణ కోసం ప్రచార, చైతన్య కార్యక్రమాలు.

**ఎ) నవజాత శిశుసంరక్షణ యూనిట్లు (ఎన్ఐసియుఎస్)**

ఈ పథకాన్ని 2006-07 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. పసి పిల్లలకు, ఇప్పుడే పుట్టిన శిశువులకు అత్యవసర వైద్య సేవలు అందించడం ద్వారా శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించడం ఈ పథకం ముఖ్యోద్దేశం. అలాగే సుదూర గ్రామీణ ప్రాంతాలు, గిరిజన గూడేలతో పాటు పట్టణ ప్రాంతాల్లో శిశుసంరక్షణా సేవలు అందించడం కూడా ఈ పథకం ప్రధాన లక్ష్యాల్లో ఒకటి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 160 నవజాత శిశు సంరక్షణ యూనిట్లను ఏర్పాటు చేయాలన్నది ప్రతిపాదన. వీటిలో 3 బోధనాసుపత్రులు 23 జిల్లా ఆసుపత్రులు, 16 ఏరియా ఆసుపత్రులు, 108 సెమాంక్ కేంద్రాలు ఉన్నాయి.

- 124 పోస్టులు మంజూరు కాగా 12 చిన్న పిల్లల వైద్యనిపుణులను నియమించడం జరిగింది.
- ఎన్ఐసియుఎన్‌లకు అవసరమైన యంత్ర పరికరాలు సమకూర్చుకునే ప్రక్రియ కొనసాగుతోంది.
- ప్రతి యూనిట్‌కు ఒక స్టాఫ్ నర్సును, ఒక ఏఎన్ఎంను పద్ధతిలో నియమించడం జరుగుతోంది.
- ప్రతి యూనిట్‌కు అవసరమయ్యే మందులు, ఇతర వినియోగ వస్తువులను సమకూర్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది.

**బి) నవజాత శిశుసంరక్షణా కిట్లు**

శరీర ఉష్ణోగ్రతా మాంద్యం వల్ల శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికంటే తక్కువగా ఉన్న కారణంగా (చట్టబడిపోవడం) ఎదురయ్యే శివుమరణాలను, భాహ్య ఇన్ఫెక్షన్ల కారణంగా సంభవించే మరణాలను అరికట్టడం కోసం ఈనవజాత శిశు సంరక్షణా కిట్లను సమకూర్చడం జరుగుతోంది. 2006-07 సంవత్సరంలో ఈ పథకం అమలు మొదలైంది. ఈ పథకం కింద తక్కువ బరువుతో ప్రభుత్వాసుపత్రుల్లో జన్మించిన (ఎస్సి-ఎస్టి-దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన) శిశువుల కోసం అందజేయడం జరుగుతుంది.

నవజాత శిశుసంరక్షణా కిట్లలో రెండు బేబీ మ్యాట్రెస్‌లు, నాలుగు బేబీ జాకెట్లు, మూడుక్యాప్‌లు, మూడుజతల గ్లవ్స్, 12 బేబీ డయపర్లు మరో ఎనిమిది బేబీ బ్లింకెట్లు ఉంటాయి. ఈ కిట్లను సూక్ష్మజీవరహితంగా ఉండడంతో పాటు పిల్లలను వెచ్చగా ఉంచుతూ వారిని ఉష్ణోగ్రతా మాంద్యం, వెలుపలి ఇన్ఫెక్షన్ల నుంచి ప్రాణాపాయం లేకుండా చూస్తాయి.

**సి) నవజాత శిశురక్షణ కోసం ప్రచార, చైతన్య కార్యక్రమాలు**

వివాహం చేసుకోవాల్సిన వయసుతో పాటు నవజాత శిశువులు, పసిపిల్లల్లో ప్రమాదరక ఆనారోగ్య లక్షణాలపై తల్లిదండ్రుల్లో అవగాహన, చైతన్యం కల్పించే ఉద్దేశంతో ఈ ప్రచార కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగింది.

శిశుమరణాలు అత్యధికంగా ఉన్నట్లు 2005-06 సంవత్సరంలో గుర్తించిన ఆరు  జిల్లాల్లోను 2006-07 లో గుర్తించిన 21 జిల్లాల్లోను ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## 3. కుటుంబ నియంత్రణ బీమా పథకం

కుటుంబ నియంత్రణ విధానాలకు అంగీకరించిన వారికి బీమా సదుపాయం కల్పించడం కోసం 2005 లో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం పూర్తి వివరాలు

| క్రమ సంఖ్య | వర్తించే అంశాలు | భీమా పరిమితి |
|---|---|---|
| 1. | కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స సమయంలో ఆసుపత్రిలోనే మరణం సంభవించినా లేదా ఆపరేషన్ జరిగి డిశ్చార్జి అయిన 7 రోజుల్లోగా మరణం సంభవించినా.... | రూ. 2,00,000 |
| 2. | కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న తర్వాత 8 నుంచి 30 రోజుల్లోగా మరణం సంభవిస్తే | రూ. 50,000 |
| 3. | కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విఫలమైతే (ఒకసారి చెల్లింపుమాత్రమే) | రూ. 25,000 |
| 4. | కుటుంబ నియంత్రణ ఆపరేషన్ తర్వాత ఏవైనా, ఆరోగ్య సమస్యలు తలెత్తితే వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులు (ఆపరేషన్ జరిగిన 60 రోజుల లోపు) | చికిత్సకు వాస్తవంగా అయిన ఖర్చు రూ. 25,000 (గరిష్టంగా) |

## 4. గిరిజన ఆరోగ్య సేవలు

గిరిజన ప్రాంతాల్లో ఈ క్రింద పేర్కొన్న అదనపు ఆరోగ్య సేవలను అమలు చేయడం జరుగుతోంది.

- గిరిజన ప్రాంతాల్లో 8500 మంది ఆరోగ్య కార్యకర్తలు పనిచేస్తున్నారు.
- **ఆర్‌సి హెచ్ -2 క్రింద 2005-06 సంవత్సరం నుండి క్రింది ఆరోగ్యకార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోంది.**
- షాండి స్థాయిలో ప్రతి షాండికి వారంలో ఒకరోజు ఆర్‌సిహెచ్ వైద్య శిబిరాలతో సహా ఆర్‌సిహెచ్ వైద్య సేవల ప్యాకేజ అమలు చేయడం జరుగుతోంది.
- 3500 షాండీ క్లినిక్స్‌ను 2005-06 సంవత్సరంలో నిర్వహించడం జరిగింది. అలాగే 2006-07 సంవత్సరంలో 7000 షాండీ క్లినిక్స్‌ను నిర్వహించడం జరిగింది. ఈ పథకం కింద రూ. 79,26,645 ఖర్చు చేయడం జరిగింది.
- 43 అత్యవసర ఆరోగ్య రవాణా వాహనాలు గిరిజన ప్రాంతాల్లో ఉచితంగా సేవలందిస్తున్నాయి.
- రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన ప్రాంతాల్లో 92 మొబైల్ మెడికల్ యూనిట్లు గిరిజనులకు వారి ఇళ్ల దగ్గరే వైద్య సేవలు అందిస్తున్నాయి.
- ప్రసూతి గృహాల ఏర్పాటు మారుమూల గిరిజన తండాలు, గూడేలలోని గర్భిణీ మహిళల కోసం ఇవి ఏర్పాటు చేయబడ్డాయి. వైద్యులు అటూ ఇటుగా నిర్ణయించిన ప్రసవ సమయానికి రెండు మూడు రోజులు ముందుగానే అక్కడికి చేరుకుని వైద్యులు లేదా ఆరోగ్యకర్తలు సేవలందిస్తారు. ప్రసూతి గృహాల్లో గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవల కారణంగా, ప్రసవ సమయంలో సమస్యలు ఎదురుకాకుండా చూడడం జరుగుతుంది.

## 5. సబ్ సెంటర్ అన్‌టైడ్ ఫండ్ (నిధులు)

సబ్‌సెంటర్ స్థాయిలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య, కార్యక్రమాల అమలుతో పాటు మౌలికసదుపాయాలను మెరుగుపరిచేందుకు అవసరమైన నిధులను గ్రామపంచాయితీకి సమకూర్చేందుకు ఉద్దేశించిన ఈ పథకాన్ని 2005-06 ప్రారంభించడం జరిగింది. ఏడాది ఒక్కో సబ్ సెంటర్‌కు రూ. 10,000 చొప్పున విడుదల చేయడం జరుగుతుంది.

ఈ మొత్తాన్ని వినియోగించేందుకు గ్రామ సర్పంచ్, ఎన్ఎంల జాయింట్ అకౌంట్‌లో జమచేయడం జరుగుతుంది.

## 6. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణకు నిధులు

2006-07లో ఈ పథకాన్ని మొదలు పెట్టడం జరిగింది.



**ఈ పథకం ముఖ్య ఉద్దేశాలు**

- కేంద్రంలో చిన్న చిన్న రిపేర్లు చేయడానికి
- క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి
- సైంటిఫిక్, బయో మెడికల్ వ్యర్థాలను తొలగించే ఏర్పాట్లు చేయడానికి
- ఎంసిహెచ్ఏ (ఎంఅడ్ఎఫ్), ఆషా కార్యకర్తలతో ఎన్ఆర్‌హెచ్ఎం సమీక్ష కార్యక్రమాలకు అయ్యే ఖర్చును భరించడం కోసం.
- కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సిఫారసు చేసిన ప్రయాణ, రవాణ ఖర్చులు భరించడానికి వీటి కోసం ఒక్కో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రూ. 90,000 చొప్పున బడ్జెట్ కేటాయించడం జరిగింది.

## 7. సిహెచ్‌సిల నిర్వహణకు నిధులు

ఈ పథకాన్ని 2006-07 లో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం లక్ష్యాలు

- సిహెచ్‌సిలను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దడం
- సిహెచ్‌సి పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచడం
- సైంటిఫిక్, బయోమెడికల్ వ్యర్థాలను తొలగించే ఏర్పాట్లు చేయడం
- క్షేత్రస్థాయి సిబ్బందితో ఎన్ఆర్‌హెచ్ఎం సమీక్షా సమావేశాలకయ్యే ఖర్చును భరించడం
- కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సిఫారసు చేసిన ప్రయాణ, రవాణ ఖర్చులు భరించడానికి.

## 8. ఆసుపత్రుల అభివృద్ధి సంఘాలు (రోగి కళ్యాణ సమితి)

ఈ పథకాన్ని 2006-07లో ప్రారంభించడం జరిగింది. కొన్ని విస్తృతి ప్రయోజనాలను ఆశించి ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది. ఆ లక్ష్యాలు

- ఆరోగ్య సంస్థలు, ఆసుపత్రులను బాగుపరచు పరికరాల స్థాయినిపెంచి సేవలను ఆధునీకరించడం.

**తే**దీ. 01.12.2013న ప్రపంచ ఎయిడ్స్ నివారణా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం కోక్కిరేణి గ్రామంలో భారత్‌నిర్మాణ్ వాలంటీర్లు, అంగన్‌వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ప్రజలకు ఎయిడ్స్ ఒక భయంకర వ్యాధి ఇది బ్లేడు ద్వారా, రక్తం ద్వారా లేదా వారితో లైంగిక చర్య ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని ప్రజలకు తెలియజేసారు.



# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

ఎయిడ్స్ వ్యాధి మొదట మామూలుగా ఉండి తరువాత తీవ్ర రూపం దాల్చుతుందని కాబట్టి దీనిని నివారించడం మనందరి బాధ్యతగా ప్రజలకు గుర్తు చేశారు. అదే విధంగా ఎయిడ్స్ వ్యాధి హెచ్.ఐ.వి వైరస్ ద్వారా శరీరంలోకి సంక్రమిస్తుందని ఎయిడ్స్ వున్న ప్రతివారిలోనూ హెచ్.ఐ.వి. వైరస్ ఉంటుందని కాని హెచ్.ఐ.వి. వున్న వారందరిలో ఎయిడ్స్ రాక పోవచ్చని ప్రజలకు తెలియజేశారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ ఒక సామాజిక సమస్యగా మారిందని, ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేనందున దీనిని నివారించుకోవడం మనందరి బాధ్యత అని ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్గించారు.

ఈ కార్యక్రమంలో భారత్‌నిర్మాణ్ వాలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**- ఎం. సురేష్, జిల్లా శిక్షణా మేనేజర్, ఖమ్మం జిల్లా.**

- క్రమశిక్షణను పాటింపచేస్తూ సిబ్బంది కార్యకలాపాలను పర్యవేక్షించడం.
- ఆసుపత్రి భవనాలను విస్తరించే నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం.
- ఆసుపత్రి స్థలాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వినియోగించుకోవడం.
- ఆరోగ్యసంస్థలు, ఆసుపత్రులను నడపడంలో కమిటీలకు భాగస్వామ్యం కల్పించడం.
- సైంటిఫిక్, బయోమెడికల్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చేయడం.
- వైద్యులకు, సిబ్బందికి తగు శిక్షణ అందేలా చర్యలు తీసుకోవడం.
- రాయితీ కల్పించిన ఆహారం, మందులు రోగులకు వారి సహాయకులకు అందేలా చూడడం.
- జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సరిగ్గా అమలయ్యేలా చర్యలు తీసుకోవడం.
- వైద్య సంస్థలు లేదా ఆసుపత్రులు - యంత్రసామాగ్రి, వైద్య పరికరాలు సరైన వినియోగం, సమయానుగుణ నిర్వహణ, ఎప్పటికప్పుడు అవసరమైన మరమ్మత్తులు చేయించడం.

ఎన్ఆర్‌హెచ్‌ఎం క్రింద ఒకసారి కార్పస్ గ్రాంటుగా భారత ప్రభుత్వం ఆసుపత్రుల అభివృద్ధి సంఘాలకు నిధులు అందిస్తోంది. జిల్లా ఆసుపత్రులకు రూ. 5లక్షలు, ఏరియా ఆసుపత్రులు లేదా సిహెచ్‌సిలు లేదా ప్రాథమిక ఆరోగ్యకుంద్రాలకు ఒక్కోదానికి రూ. ఒక లక్ష చొప్పున గ్రాంటు ఇస్తున్నారు. రాష్ట్రవాప్తంగా అన్ని జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మొత్తం 1620 ఆసుపత్రి అభివృద్ధి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది.

### 9. గ్రామస్థాయి పారిశుద్ధ్య కమిటీలు

గ్రామాల్లో వైద్య సేవలను పరిపూర్ణంగా వినయోగపడేలా చూడ్డం కోసం ఈ పథకాన్ని 2006-07లో మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయంతంగా అమలుచేయడం కోసం గ్రామస్థాయిలో పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా చూడడంతోపాటు గ్రామల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యాన్ని కాపడడం ఈ కమిటీల బాధ్యత.

గ్రామ పారిశుద్ధ్య, ఆరోగ్య కమిటీలు గ్రామ పాంచాయితీ సర్పంచ్ అధ్యక్షుడుగా వార్డుమెంబర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎన్ఎంలు ఇంకా మహిళలు, ఆరోగ్య కార్యక్తలు, ఎంపి హెచ్‌ఏలు (ఎం) ఎంపి హెచ్‌ఏలు (ఎఫ్) లు సభ్య కన్వీర్లుగా ఏర్పాటు చేయబడ్డాయి. ■

# గ్రామ పంచాయతీల పరిపాలనలో అధికారుల పాత్ర

పంచాయతీ పరిధిలో పరిపాలన సంబంధమైన వ్యవహారాలు, ఆర్థిక పరమైన వ్యవహారాలు జరుగుతాయన్న విషయం మనకు తెలుసు. అయితే ఈ వ్యవహారాలన్నీ పంచాయతీరాజ్ చట్టము, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహించడంలో ప్రజా ప్రతినిధులకు అధికారులు సహాయకులుగా ఉండి, పరిపాలన సాఫీగా, సక్రమంగా జరగేలా కృషి చేయడానికి పంచాయతీరాజ్ శాఖలోని అధికారులకు గ్రామ పంచాయతీ పరిపాలన సక్రమంగా జరగేలా కృషి చేయడానికి పంచాయతీరాజ్ శాఖలోని అధికారులకు గ్రామ పంచాయతీ పరిపాలన విషయంగా కొన్ని అధికారాలను, విధులను, బాధ్యతలను ఇవ్వడమైనది.

| క్రసం. | అధికారి హుదా | గ్రామ పంచాయితీ చట్టం ప్రకారం అధికారాలు |
|---|---|---|
| 1 | పంచాయతీ కార్యదర్శి | పంచాయితీ పరిపాలనలో పాలకవర్గమునకు ముఖ్య అంశాలు తెలుపుతూ పంచాయితీ అభివృద్ధికి పాటుపడుట పంచాయితీ తీర్మానాలను అమలుపర్చుట. |
| 2. | విస్తరణ అధికారి (పం.రా. మరియు గ్రా. అభివృద్ధి) | పంచాయితీ పరిపాలనలో అవసరమైన సలహాలు అందజేయుట, పంచాయితీ ప్రతిపాదనలు డివిజనల్ పంచాయితీ అధికారిగారికి పంపించుట. పంచాయితీలో జరుగు వేలము పాటలకు హాజరవడం, గ్రామ పంచాయతీల రికార్డులను పరిశీలించడం, తగు సలహాలు అందించడం, తనిఖీలు నిర్వహించి రిపోర్టును గ్రామ పంచాయతీకి అందించడం. పై అధికారుల ఉత్తర్వుల మేరకు విచారణలను నిర్వహించడం, పన్నుల వసూళ్ళను సమీక్షించడం, ఇతర కార్యక్రమాలన్నీ చట్టనిబంధనలకు లోబడి జరిగేలా చూడడం, పంచాయితీ వార్షిక బడ్జెట్ తయారీలో సహకరించడం మొదలగువని. |
| 3 | మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి | పంచాయితీ కార్యదర్శులపై పరిపాలనాపరమైన నియంత్రణ పంచాయతీ కార్యకలాపాలు, మధ్య గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై సమీక్ష. గ్రామపంచాయితీకి జిల్లా ప్రజాపరిషత్ అనుసంధాన కర్త |
| 4 | డివిజనల్ పంచాయితీ అధికారి | పంచాయితీ వార్షిక బడ్జెట్ తులనాత్మక పరిశీలన, సంవత్సరానికి రూ. 10000/- వరకు కాంట్రాక్టు పద్ధతిలో సిబ్బంది నియామకానికి అనుమతి ఇచ్చుట, రూ. 3 లక్షల వరకు విలువ గల పనులకు పరిపాలనా అనుమతి ఇచ్చుట, పంచాయితీ కార్యదర్శి పంపించిన అడిట్ సమాధానాలు సమీక్షించి, తన సూచనలతో జిల్లా అడిట్ అధికారిగారికి పంపించుట, పంచాయితీ ఆర్థికాభివృద్ధికి తగు చర్యలు చేపట్టుట, పంచాయితీ పరిపాలనలో వచ్చిన ఆరోపణల పై విచారణ చేసి తగు చర్యల నివేదికను జిల్లా పంచాయితీ అధికారిగారికి పంపించుట, చెట్ల కర్ర, ఫలసాయము తప్ప (మినహా) ఇతర వేలముల మద్దతు ధర నిర్ణయించుట, చట్ట ప్రకారము గ్రామ సభ సమావేశము నిర్వహించని సర్పంచ్‌లపై అనర్హతా గురించిన సమాచారము పంపించుట; |
| 5 | జిల్లా పంచాయితీ అధికారి | జిల్లాలోని గ్రామ పంచాయితీలో, పంచాయితీ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై పరిపాలన నియంత్రణ కలిగియుండుట; మేజరు పంచాయితీలలో రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేయుట; పంచాయితీల పరిపాలనలో వచ్చు ఆరోపణలపై విచారణ చేసి తగు చర్యలు గైకొని కలెక్టరు గారికి నివేదిక పంపడం; మేజరు గ్రామపంచాయితీలోని ఆడిట్ రిపోర్టులకు, పంచాయితీ కార్యదర్శిగారు సమర్పించిన సమాధానాలను సమీక్షించి తగు చర్యకై జిల్లా అడిట్ అధికారి గార్కి పంపించుట సంవత్సరానికి రూ. 50000 వరకు కాంట్రాక్టు పద్ధతిలో సిబ్బందిని నియమించుటకు అనుమతి ఇచ్చుట; ఉన్న సిబ్బందిని 30% నియామకాల పునరుద్ధరించుటకు అధికారము; చెట్లు ఫల సాయమును, కర్రను వేలము వేయుటకు మద్దతు ధర నిర్ణయించుట; |
| 6 | జిల్లా కలెక్టరు | గ్రామపంచాయితీలోని సిబ్బంది, సర్పంచ్‌లపై పరిపాలన నియంత్రణ; రూ. 3 లక్షల పైబడిన పన్నులకు పరిపాలన అనుమతినిచ్చుట; అత్యవసర పరిస్థితులలో ప్రజా భద్రతకు అవసరము అనిపించినచో ఏదైన పనిని చేయుటకుగాను ఆదేశించడం; చట్ట వ్యతిరేకముగా చేయబడిన తీర్మానాలను రద్దు చేయుట. |
| 7 | పంచాయితీరాజ్ కమీషనర్ | రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థలన్నింటిపైన పరిపాలన నియంత్రణ; అవిశ్వాస తీర్మానము నెగ్గిన తర్వాత ఉపసర్పంచ్‌ను తొలగించు ఉత్తర్వులు జారీ చేయుట; ఆర్థిక శాఖ నుండి వచ్చు నిధులన్ని జిల్లాల వారిగా పంపిణీ జరిగేలా చూచుట; |

# గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల విధులు - బాధ్యతలు

**గ్రామ పంచాయితీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, సౌకర్యాల కల్పనలో వార్డు సభ్యుల పాత్ర చాల ముఖ్యమైనది. పంచాయితీరాజ్ చట్టం సెక్షన్ 29 ప్రకారం సభ్యులు తమ విధులను నిర్వర్తించాలి.**

వార్డు సభ్యులు గ్రామ పంచాయితీలోనూ, వివిధ కార్యాచరణ, అభివృద్ధి కమిటీలలోను, వార్డులలోను తమ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఆదర్శవంతమైన విధులు నిర్వహించిన వార్డు సభ్యులు గ్రామ పంచాయితీకి చక్కని దిశను నిర్దేశించగలుగుతారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించగలుగుతారు.

### గ్రామ పంచాయితీలో వార్డు మెంబరుగా విధులు

- గ్రామ పంచాయితీ సమావేశములకు తప్పనిసరిగా హాజరు కావాలి.
- సంబంధిత వార్డు, గ్రామములో సమస్యలు, అవసరాల గుర్తించి పూర్తి అవగాహనకలిగి గ్రామసభ, గ్రామ పంచాయితీల దృష్టికి తీసుకొనివచ్చి చర్చించి తగిన నిర్ణయాలి తీసుకొనుటకు చర్యలు తీసుకోవాలి.
- సమావేశాల ఎజండా అంశాలను క్షుణ్ణంగా చదివి / తెలుసుకుని పూర్తి సమాచారముతో సమావేశాలకు హాజరు కావలయును.
- సమావేశాలకు ఒకటి, రెండు రోజులు ముందుగా వార్డు ప్రజలను సమావేశపరచి తమ వార్డు సమస్యలు, ఇతర అంశాలు, ప్రత్యేకంగా చర్చించాల్సిన విషయాలు గురించి వార్డు ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలి.
- సమావేశాలలో వార్డు, గ్రామ మొత్తంనకు ప్రాతినిధ్యం వహించి చర్చలలో పాల్గొని నిర్ణయాలలో భాగస్వామ్యం వహించాలి.
- ఎజండాలలో లేని క్రొత్త విషయాన్ని సమావేశాలలో చర్చించాలనుకుంటే సభ్యుల ఆమోదంతో ఆ విషయాన్ని చర్చనీయాంశంగా చేర్చి చర్చించి, నిర్ణయాలు చేయవచ్చు.

### చట్టం ద్వారా లభించిన అధికారాలు - నిర్వర్తించవలసిన బాధ్యతలు

- పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి వ్రాతపూర్వక నోటీసు ద్వారా అవసరమయిన సమాచారాన్ని పొందవచ్చు, పంచాయితీ రికార్డులు చూడవచ్చు.
- పంచాయితీ ఆస్తులకు నష్టం కలుగుతున్నా, వృధా అవుతున్నట్లు గమనించినా సర్పంచు, కార్యదర్శి దృష్టికి తీసుకుపోవాలి.
- ఏదైన ప్రాంతము అవసరాలను తీర్చుటకు, చేయవలసిన కార్యక్రమాల గురించి కార్యదర్శి దృష్టికి తీసుకొని వచ్చి తరువాత జరుగు గ్రామ పంచాయితీ సమావేశములో సమాధానము పొందాలి.
- తీర్మానాలను ప్రతి సభ్యుడు రూల్సుకు లోబడి ప్రవేశపెట్టుటకు అధికారము కల్గి ఉండును.
- గ్రామ పంచాయితీ పరిపాలనకు సంబంధించిన అంశములనూ సర్పంచిని ప్రశ్నించవచ్చు.
- పంచాయితీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల అమలు పర్యవేక్షించవచ్చు. పనుల నాణ్యత, సత్వర పూర్తికి సూచనలు, సలహాలు ఇవ్వడంలో చొరవ చూపవచ్చు.
- గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థన సమావేశాన్ని కోరవచ్చు.
- ప్రస్తుతము ఉన్న ఉప సర్పంచ్ ప్రవర్తన సరిగా లేదని గ్రామ ప్రయోజనాలకు భంగకరంగా ఉన్నటుల భావిస్తే ఉప సర్పంచ్ మార్పుకోరుతూ నిభంధనల మేరకు అవిశ్వాన తీర్మానం ప్రవేశపెట్టవచ్చు. అయితే పదవి స్వీకరించిన 2 సంవత్సరముల తరువాత మాత్రమే సాధ్యపడుతుంది.
- గ్రామ పంచాయితీ ఆదాయ, వ్యయాలను మదింపు చేసి ఉన్న వనరుతో ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చో అనే కీలక నిర్ణయాలను బడ్జెట్ సమావేశాలలో తీసుకుంటారు. ఆ నిర్ణయాలు గ్రామాభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. నిర్ణయాలు తీసుకొనే ప్రజా ప్రతినిధులుగా వార్డు మెంబర్లు కీలక పాత్ర వహిస్తారు.

### వివిధ కమిటీలలో వార్డు సభ్యుని పాత్ర

- గ్రామాభివృద్ధికై ఏర్పాటుచేయబడ్డ వివిధ పథకాల అమలుకై కార్యాచరణ కమిటీలు, అభివృద్ధి కమిటీలు, సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసారు. ఈ కమిటీల ఏర్పాటులోను, కమిటీ సభ్యులుగానూ, పంచాయితీ సభ్యులు ముఖ్యమైన పాత్ర వహించాలి. (జి.ఓ. నె. 289 తేదీ 01.08.1997) మరియు చట్టం సెక్షన్ 40
- గ్రామ పంచాయితీకి కమిటీల మధ్య సమన్వయ సాధనకోసం పాత్ర వహించాలి.

### ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు, జవాబుదారీతనం

- వార్డులలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి.
- ప్రజల అవసరాలకు, అభీష్టాలకు అనుగుణంగా పనిచేయాలి
- అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పథకాలు, వార్డు ప్రజలకు తెలియపరచి ప్రజలలో అవగాహన కల్పించి ఆయా సథకాలు, కార్యక్రమాల ద్వారా వారి వార్డు, వార్డు ప్రజలు లబ్ది పొందేటట్లు చర్యలు తీసుకోవాలి.
- వివిధ విషయాలపైన ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వారి అభిప్రాయాల మేరకు సమావేశాలలో చర్చించి తగిన నిర్ణయాలకు దోహదపడాలి.
- ప్రజలను చైతన్యపరచి, వారిలో అవగాహన పెంచి కార్యాచరణ కమిటీలు, గ్రామ సభలు తయారు చేసే అభివృద్ధి ప్రణాళికలో ప్రజలు పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలి.
- వార్డు, గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు పెరగడానికి, గ్రామభివృద్ధికి ప్రజలలో కలసి ఆలోచనలు చేసి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు సమావేశాలలో చర్చించి తగిన పథకాలను అమలు చేయించాలి. ■

# గ్రామ ప్రణాళిక

**ఒక గ్రామంలోని అందరి అవసరాలు ఒకేలా ఉండవు. సమూహానికి, గ్రామానికి మారుతూ వుంటాయి. అయితే వీటన్నింటినీ పరిష్కరించాలంటే వనరులు అవసరమవుతాయి. సమస్యలు స్థానికంగా ఉత్పన్నమవుతున్నప్పుడు వనరులు కూడా స్థానికంగా సమకూర్చుకోవచ్చు. కాని అందుకు ప్రణాళిక కావాలి. ప్రణాళిక లేకుండా చేసే ఏ పనికీ అంతిమ లక్ష్యాలను అనుకున్న విధంగా సాధించలేక పోవచ్చు.**

73వ రాజ్యాంగ సవరణలోని 243 జ అధికరణ ప్రకారం గ్రామ పంచాయితీలు ఏం చేయాలంటే:

- గ్రామ ఆర్థిక, సామాజిక న్యాయం కోసం ప్రణాళికలు రూపొందించాలి.
- పై రెండు అంశాల ఫలితాల అమలు కోసం రాజ్యాంగంలోని పదకొండో షెడ్యూలులో పేర్కొన్న విధంగా 29 అంశాలను పంచాయితీలు నిర్వర్తించాలి.

### గ్రామ ప్రణాళిక అంటే

ప్రజలందరినీ ఒకే చోట చేర్చి, వారి సమస్యలను వారితోనే చర్చించి, సమస్యలకు పరిష్కారం కూడా ప్రజలే చూపించేలా చేసే ఒక ప్రక్రియ. గ్రామ పంచాయితీతో సంబంధముండే వారందరినీ ఒక్క త్రాటి మీదకు తెచ్చి గ్రామాభివృద్ధికి గ్రామ సంపదను పూర్తి స్థాయిలో ఉపయోగించి గ్రామ ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధికి ఒక ముసాయిదాను రూపొందించడం గ్రామ ప్రణాళిక అనవచ్చు.

ఈ ప్రణాళిక వార్డు స్థాయిలో రూపొందించి పంచాయితీ స్థాయిలో సంకలనం చేస్తే వార్డు సమస్యలన్నీ ప్రణాళికలో ప్రతిబింబిస్తాయి. గ్రామ ప్రణాళిక వల్ల గ్రామ ప్రజల ఆర్థిక స్థితి మెరుగు కావడంతోబాటు ఈ క్రింది ఉపయోగాలుంటాయి.

- గ్రామ ప్రణాళిక అమలు కోసం ప్రజల సామర్థ్యం పెంచడం
- సమాచార స్థాయిని పెంచి, ప్రజలు వనరులను ఉపయోగించుకునేలా చేయడం
- సమస్యలకు కారణమైన మూలాలను వెతకడం
- ప్రజల్లో నిర్ణయం చేసే శక్తి పెంపొందించడం
- సామాజిక, ఆర్థిక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించడం
- ప్రజల్లో సంప్రదింపులు జరిపే సామర్థ్యాన్ని పెంచడం.

### గ్రామ ప్రణాళిక తయారు చేసే విధానం

వార్డు లేదా గ్రామ ప్రణాళికను తయారు చేయడానికి ఈ క్రింద వివరించిన దశలు వారిగా గ్రామ ప్రణాళికను రూపకల్పన చేయాలి.

**1. సామాజిక సమీకరణ :**

గ్రామభివృద్ధి ప్రణాళిక రూపొందించేటప్పుడు గ్రామ ప్రజలందరినీ భాగస్వామ్యులను చేయాలి. ముఖ్యంగా యువజన సంఘాలను, మహిళా సంఘాలను, రైతు మిత్ర సంఘాలను, ఇతర గ్రామ పెద్దలను పాలు పంచుకునేలా ప్రోత్సహించాలి. అలా అయితేనే గ్రామ ప్రణాళిక తమదిగా భావించి ప్రణాళిక అమలులో చురుకుగా పాల్గొంటారు.

**2. సమాచార సేకరణకు సర్వే నిర్వహించడం :**

గ్రామస్థులతో కమిటీలు వేసి, సమాచార సేకరణకు నమూనాలను రూపొందించుకొని సమాచారాన్ని సేకరించుకోవాలి. ఈ సేకరణ ఇంటింటికి వెళ్ళి కుటుంబ సమాచారాన్ని అనెగ్జరులో ఇచ్చిన నమూనాల ఆధారంగా సేకరించాలి. చిన్నస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ గ్రూపుల అభిప్రాయాలు తెలుసుకోవాలి. సేకరించిన సమాచారం ద్వారా గ్రామ లేదా వార్డు పరిస్థితులను విశ్లేషణచేసి, సమస్యల మూలాలను అన్వేషించాలి.

**3. సమస్యల గుర్తింపు, ప్రాధాన్యీకరణ :**

ప్రజల సహకారంతో గుర్తించిన సమస్యలను, వాటిలో ఏది ముందు చేయాలి, తరువాత ఏది చేయాలో నిర్ణయించాలి. అంటే ప్రాధాన్యతలను నిర్ణయించాలి. ఈ క్రింది నమూనాలో సమస్యల పట్టిక తయారు చేసుకుంటే చర్చకు తీసుకు వెళ్ళడం సులభమవుతుంది.

**పట్టిక**

| సమస్యలు | సమస్యల ప్రాధాన్యం | సమస్యకు కారణం | ఎంతకాలం నుండి పెండింగ్‌లో ఉంది | పరిష్కారం |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |

**4. వనరుల గుర్తింపు :**

సమస్యలు పరిష్కారానికి వనరులను గుర్తించాలి. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నది. ఈ కార్యక్రమాల ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలి. గ్రామంలో గుర్తించిన వనరులను ఏ విధంగా పూర్తి స్థాయిలో వినయోగించవచ్చునో గ్రామస్థుల సహకారంతో ప్రణాళికను రూపొందించాలి.

**5. ప్రణాళిక రూపకల్పన - పాత్రల స్పష్టత :**

గుర్తించిన సమస్యలను పరిష్కరించడానికి అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడానికి ప్రణాళిక రూపకల్పన చేసుకోవాలి. కేవలం నిధుల ఖర్చు గురించే ప్రణాళిక అన్నట్లు కాకుండా నిధులతో సంబధం లేని సమస్యల ప్రణాళికలో చోటు ఉండాలి. సమస్యల పరిష్కారానికి ఈ క్రింది పట్టికలు తయారు చేసుకుంటే ఈ దశలో ఎవరి పాత్ర వారికి స్పష్టమవుతుంది.

**పట్టిక**

| సమస్య | పరిష్కారం | ప్రభుత్వ పాత్ర | గ్రామ పంచాయితీ పాత్ర | గ్రామకమిటీ పాత్ర |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |

**6. రూపొందించిన ప్రణాళిక అమలు, పర్యవేక్షణ :**

పై పట్టికలో సూచించిన విధంగా పాత్రలలో స్పష్టత తీసుకువచ్చి గ్రామస్థులందరు ప్రణాళిక అమలులో ఉత్సాహంగా పాల్గొనే విధంగా గ్రామ పంచాయితీ చొరవ తీసుకోవాలి. సాధించిన ప్రగతిని ఎప్పటి కప్పుడు సమీక్షించుకోవాలి. అనుకున్న సమయం ప్రకారం పనులు అవుతున్నాయో లేవో సమీక్షించాలి. తయారు చేసుకున్న ప్రణాళిక అమలులో ఇబ్బందులుంటే ప్రణాళికను పున:పరిశీలించుకోవచ్చు. ■

# అసలైన పండుగ

ఇల్లు అలుకగానే పండుగకాదనే విషయం గుర్తుందా
సోదర సర్పంచ్ ! నీవు అనుక్షణం మననం చేసుకోవలసిన మాటిది
ఎన్నికల బరిలో దిగి పోరాడి గెలిచినంత మాత్రాన నీవు
అయిపో లేదు ప్రజానాయకురాలవు
ప్రతిరోజూ, ప్రతిక్షణం, ప్రజా సమస్యల పరిష్కారానికై యుద్ధం చేయాలి నీవు.
ప్రజల చేత పన్నులు కట్టించడం మృగ్యం
ప్రభుత్వ నిధులు దండిగా రావనే మాట తథ్యం
గ్రామ పంచాయితీ స్థానిక ప్రభుత్వం అని ఒప్పించడంమే యుద్ధం
పన్నుల వసూలు తోనే గ్రామ అవసరాలు తీరగలవని నమ్మించడం కష్టం
వ్యయాల లెక్కకు సరితూగని ఆదాయం వచ్చిన డబ్బు సరిపోవక వెంటనే మాయం
ఆరోగ్యం, పారిశుధ్యం, త్రాగునీటిపై అవగాహన కల్పించుటమే నీధ్యేయం
ప్రజలందరిని కలుపుకొని పోవుటయే భావ్యం
అదే పంచాయితీ రాజ్ వ్యవస్థపై భాష్యం
మీలో ఒకరిగా నేను వుంటానంటూ అందరిమన్నలనందుకోవడమే ఉపాయం.
కలసి మెలసి అభివృద్ధి పథంలో సాగి పోదామంటూ జాతిని జాగృతి చేయడమే నీ కర్తవ్యం
అధికారాలనే పూల పరిమాళాలే కాదు
విధులు, బాధ్యతలనే ముళ్ళ గులాభీలుంటాయ్ చూడు
పొగడ్తల పూల వర్షం లో తడిపినా సద్విమర్శల వేప పూలే శ్రేష్ఠం
సమ భావంతో చూడడమే మార్గం
స్వంతలాభం చూడ కుండా మంచితనమును మానకుండా
స్థానిక ప్రభుత్వ శ్రేయాన్నే కోరు అపుడే నిన్ను జనం మెచ్చేరు.
ప్రజాస్వామ్య దేశంలో మహిళలు ముందుండాలంటూ
రిజర్వేషన్లు ఇచ్చి సగపాలు నీకిచ్చారమ్మా
నమ్మకాన్ని వమ్ముచేయకు చెల్లీ !
నీకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేయితల్లీ
నీదైన ఈ అధికారాన్ని మగవాడికి ధారాదత్తం చేయకు మళ్ళీ
నిరూపించు నీసామర్థ్యాన్ని పెంపొందించు ప్రజలకు మహిళపై విశ్వాసాన్ని
గౌరవాన్ని నిలబెట్టుము తల్లీ మహిళకు మారు పేరే మహిళని
మానవాళికి తెలిసోచ్చేలా నవభారత నిర్మాణ చరిత్రలో నీ పేరుండేలా
ఎన్నికయినపుడు కాదోయ్ పండుగ ఆ రోజే అసలైన పండుగ

గ్రామ పంచాయితీలకు నూతనంగా ఎన్నికయిన
సోదర సోదరి సర్పంచ్‌లందరికి శుభాభినందనాలతో

- ఆర్. శ్రీలక్ష్మి,
ఫ్యాకల్టీ ఇ.టి.సి, రాజేంద్రనగర్





**అనునిత్యం ప్రమాదపుటంచుల్లో అడుగులేస్తూ దేశాన్ని రక్షించేందుకు ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి కేవలం దేశ రక్షణకే అంకితమై తమ సొంత వారికి కూడా దూరమై కొండల్లో-కోనల్లో, వేడిలో -చలిలో, మంచులో గడుపుతూ అహర్నిశలు తమ బాధ్యతల్ని నిర్వహించుచున్నారు మన భారత జవాన్లు, శత్రు దేశాలు మన దేశంపై దురాక్రమణ జరపకుండా అనునిత్యం అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తుంది సైన్యం.**

**అందుకే యావత్ భారత్ ప్రజానీకం అంతా ఇంత హాయిగా స్వేచ్ఛా వాయువు పీల్చగల్గుతుంది. కాని సైన్యం అంటే కేవలం దేశాన్ని విదేశీ శత్రువుల నుండి కాపాడటమే కాదు. ప్రకృతి నుండి ఎదురైన విపత్తులను కూడా ఎదుర్కో గలమని నిరూపిస్తూన్నారు మన భద్రతా దళాలు.**

దశాబ్ధ కాలంకు పైగా భారత ఉపఖండం నిరంతరం అనేక రకాల విపత్తులకు గురిఅవుతూ వస్తుంది. వరదలు, భూకంపాలు, తుఫాన్‌లు, రసాయన విపత్తులు, బాంబుదాడులు, సునామీలు మొదలైనవి సంభవిస్తూనే ఉన్నాయి.

2001 జనవరి 26న గుజరాత్‌లో సంభవించిన భూకంపం దేశంలోనే అతిపెద్ద భూకంపం ఈ ప్రమాదంలో వేల మంది చనిపోయారు. మరి కొన్ని వేలమంది శిథిలాల క్రింద అర్థప్రాణాలతో చిక్కుకున్నారు. అప్పట్లో

# ప్రకృతి విపత్తులను ఎదుర్కోడంలో సైన్యం అసమాన సేవలు





మన భారత జవాన్లు వారిని రక్షించేందుకు చేసిన సేవ ఇప్పటికి మన కళ్ళముందు కనిపిస్తూనే ఉంది. చుట్టూ శవాల గుట్టలు, ప్రతికూల వాతావరణం, ప్రబలితున్న అంటురోగాలు, దుర్వాసన వంటి దుర్భర పరిస్థితుల్లో నెలకొన్న సమయంలో కూడా మన సైన్యం ఉదాత్తమైన సేవలు అందించి శిధిలాలు క్రింద ఉన్న వారిని రక్షించి 'జై జవాన్' అంటూ అభినందనలు అందుకున్నారు.

డిసెంబర్ 26, 2004లో సంభవించిన సునామీ ఉపద్రవం వల్ల హిందూ మహాసముద్ర లోతట్టు ప్రాంతాలన్నీ విపరీతంగా నష్టపోయాయి. అందులో దక్షిణ భారతదేశంలో ఎక్కువగా ఆస్తి, ప్రాణనష్టం సంభవించింది. అప్పుడు కూడా భారతసైన్యం ముందుండి ప్రతి భారతీయుడి కోసం విరామం మెరుగకుండా ఉత్సాహంగా ముందుకొచ్చి సునామీ బాధితులకు అనేక సపర్యలు చేశారు.

2006 నవంబర్ నెలలో కాశ్మీర్‌లో పెద్దభూకంపం సంభవించింది. దాదాపు వెయ్యి మంది వరకూ మరణించారు. తీత్వాల్, యూరి, పుంచ్ ప్రాంతాలలోని కొండల చుట్టుప్రక్కల ఈ మరణాలు సంభవించాయి. బాధితుల్ని రక్షించడానికి సహాయ పునరావాస కార్యక్రమాల కోసం







సైన్యం పర్వత రహదారి అంచులుగుండా నడిచి వెళ్తున్న తరుణంలో ప్రమాదాలు సంభవించి కొంతమంది సైనికులు చనిపోవడం జరిగింది. అయినా అధైర్యపడకుండా చిన్న చిన్న హెలికాప్టర్లను రప్పించి మారుమూల ప్రాంతాలకు చెందిన గ్రామాలలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గాయపడిన బాధితుల్ని గుడారాల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక ఆసుపత్రుల్లో చికిత్సలు అందించారు.

ఈ మధ్య కాలంలో జూన్ 16,17 తేదీల్లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సంభవించిన వరదలు కారణంగా చార్‌థమ్ యాత్రకు వెళ్ళి కేదార్‌నాథ్, బద్రీనాథ్, స్వర్ణప్రయాగ, గౌరికుండ్, గుప్తకాశీ, జోషి మఠ్, హేమకుండ్, గోవింద్ ఘాట్, తదితర ప్రాంతాల్లో కొండల్లో, కోనల్లో, లోయల్లో, చిక్కుకుపోయి నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్న ఒకరు కాదు ఇద్దరు కాదు వేల మంది యాత్రికుల, స్థానికుల ప్రాణాలను రక్షించి వారికి పునర్జన్మనిచ్చారు. ఉత్తరాఖండ్ ప్రకృతి ప్రళయం గురించి తెలియగానే ఇండియన్ ఆర్మీ దళాలు క్షణాల్లో ప్రమాదస్థలానికి వాలిపోయాయి.

ఒక్క ఆర్మీయే కాదు నౌకాదళం, వైమానిక దళం, బోర్డర్ రిజర్వ్ ఫోర్స్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు ప్రమాద స్థలానికి చేరుకున్నాయి. ప్రాణాలు కూడా లెక్క చేయకుండా వీలున్న అన్ని ప్రాంతాలనూ గాలించి ప్రమాదంలో చిక్కుకున్న ప్రతి ఒక్కరిని రక్షించారు. కొండ చరియలు విరిగిపడిన చోట్ల రోడ్లు బాగు చేశారు. వంతెనలు విరిగినచోట ఇనుప తాళ్ళతో వంతెనలు కట్టి బాధితుల్ని రక్షించారు.

ఒక వైపు వాతావరణం సహకరించకున్నా ఏదో ఒక మార్గం గుండా సురక్షిత ప్రాంతాలకు బాధితుల్ని తరలించారు. నడవలేని వారిని భుజాన వేసుకుని మరీ తీసుకువెళ్ళారు. భయాందోళనలకు గురైన బాధితులకు మనోధైర్యాన్ని యిచ్చారు.

సాయం చేసే సమయంలో తమకు గాయాలవుతున్నా తట్టుకుని బాధితుల్ని రక్షించడానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఆహారం, మంచినీళ్ళు అందించారు. గాయాలపాలైన వారిని మెడికల్ క్యాంపులకు తరలించి వైద్య సేవలందించారు. మరణించిన వారికి దహన కార్యాలు చేశారు.

కొండలు మధ్య హెలికాప్టర్లు ఎన్నో సాంకేతిక సమస్యలు ఎదురైనా, ఎత్తైన పర్వతాలు వల్ల సిగ్నల్స్ సరిగా పని చేయవని తెలిసినా, యాత్రికుల్ని రక్షించేందుకు వెళ్ళే వైమానిక హెలికాప్టర్ సిబ్బంది ప్రమాదానికి గురై 19 మంది సిబ్బంది చనిపోయినా, అధైర్యపడకుండా సహాయ చర్యలు అందించడంలో సైన్యం వెనకడుగు మాత్రం వేయలేదు.

హెలికాప్టర్లు రోజుకి కొన్ని గంటలు మాత్రమే వినియోగించాలి. కానీ ఈ రిస్కు ఆపరేషన్‌లో ప్రమాదమని తెలిసినా రోజుకి 16 గంటలకు పైగా హెలికాప్టర్లు వినియోగించారు. నిజానికి ఇటువంటి పరిస్థితుల్లో హెలికాప్టర్లు తియ్యనే తియ్యరు కానీ సైన్యం ప్రతికూల పరిస్థితుల్లో పనిచేయడం కష్టం అని తెలిసినా రోజుకు 24 గంటలూ సహాయ చర్యలు కొనసాగించి, రక్షించిన వారికి సపర్యలు చేసి వారి క్షేమంగా స్వస్థలాలకు పంపించారు.

ఈ విధంగా ఒరిస్సా ప్రాంతాల్లో సంభవించిన తుపాన్లు, బీహార్ రాష్ట్రంలో వరదలు మొదలైన విపత్తులు మనదేశంలో సంభవించినప్పుడు సైన్యం పాత్ర అద్వితీయం.

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు కూడా సహాయం అందించడంలో బాధితులు ప్రాణాలు ముఖ్యమని వాతావరణం భయపడుతున్న తమ ప్రాణాలు పోతున్నా లెక్క చేయకుండా లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చడమే తమ లక్ష్యమని చెబుతూ కర్తవ్య నిర్వహణలో అంకితమై నిజమైన రక్షకులుగా మన భారత సైనికులని యావత్ జాతి మొత్తం కీర్తించింది.

అన్ని సందర్భాలలోను సహాయ పునరావాస కార్యక్రమాలు అమలు జరపడంలో జవాన్ల సాహసం చూసి శిరస్సు వంచి ప్రణమిల్లింది. ఈ 63వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతి మొత్తం భారత జవాన్లకు నీరాజనాలిస్తోంది.

- ఎం. ప్రదీప్‌కుమార్
*రీసెర్చ్ అసోసియేట్, అపార్డ్*

# మహిళా సాధికారతలో మరో ముందడుగు



**మహిళా సాధికారత సాధించడంతో పాటు సామజికాభివృద్ధిని విస్తృత పర్చడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మహిళా బ్యాంకును ప్రారంభించింది. వచ్చే మార్చి నాటికి ప్రతి రాష్ట్ర రాజధానిలో భారతీయ మహిళా బ్యాంకు బ్రాంచి ఉండేలా చర్యలు వేగవంతం చేసింది. ఈ బ్యాంకు ద్వారా ఇతర బ్యాంకులు రుణాలు ఇవ్వని కేటరింగ్ వ్యాపారం, శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు, వంటగదుల నవీకరణ వంటి మహిళా ప్రాధాన్యత కలిగిన వాటికి రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది. మొత్తం మహిళా డైరెక్టర్లతో బ్యాంకు బోర్డును ఏర్పాటు చేశారు. మహిళల అవసరాలు, ఆర్థిక తోడ్పాటు, సామాజిక ప్రగతి, సాధికారతను విస్తృత పర్చడం బ్యాంకు లక్ష్యంగా పేర్కొన్నారు. ఇదే సమయంలో దేశంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు 7 శాతం వార్షిక రేటుపై రుణాలివ్వాలని ప్రభుత్వ బ్యాంకులను రిజర్వు బ్యాంక్ ఆదేశాలిచ్చింది.**

ఈ విధంగా రుణాలు మంజూరు చేసిన బ్యాంకులకు స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన అనే పథకం కింద బ్యాంకులు వడ్డీ మినహాయింపు ప్రయోజనాన్ని పొందగలవని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుణ రేట్లకు, 7 శాతానికి మధ్య గల తేడాను ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సైతం ప్రభుత్వం నుండి పొందగలవని వెల్లడించింది. రుణాలు సరిగ్గా చెల్లిస్తే మహిళా బృందాలకు అధనంగా 3 శాతం వడ్డీ మినహాయింపు లభిస్తుందని కూడా ఆర్‌బీఐ తెలిపింది. మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రోత్సహించడం జరుగుతుంది.

మహిళలో పొదుపును ప్రోత్సహించడానికి సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో రూ. లక్ష వరకూ ఉండే నిధులపై 4.5 శాతం, అంతకు మించిన నిధులపై 5 శాతం వడ్డీ రేటు చెల్లించనున్నట్లు భారతీయ మహిళా బ్యాంకు చైర్ పర్సన్ ఉషా అనంత సుబ్రమణియన్ ప్రకటించారు. రాబోవు ఏడేళ్లలో దేశ వ్యప్తంగా 771 మహిళా బ్యాంక్ బ్రాంచీలను ఏర్పాటు చేసి వ్యాపారాన్ని రూ. 60,000 కోట్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్వయం సహాయక గ్రూప్‌లతో సహ మహిళలు ఎక్కువగా ఉద్యోగాలు చేసే ప్రాంతాలపై మహిళా బ్యాంకు దృష్టి కేంద్రీకరించే విధంగా కార్యాచరణ రూపొందించారు. పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా ఏర్పడిన మొట్టమొదటి ప్రభుత్వ రంగ బ్యాంకుగా భారతీయ మహిళా బ్యాంకు తొలి శాఖను ముంబాయిలో ప్రారంభించారు.

దేశంలోని మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చడం ద్వారా ఆర్థికాభివృద్ధి, సామాజిక ప్రగతిని సాధించాలనే లక్ష్యంతోనే చట్టపరమైన చర్య ద్వారా బ్యాంకును ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే గ్రామీణ మహిళల పరపతి వయవస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగుపరిచాయి. గ్రామీణ మహిళల్లో పొదుపు అలవాట్లను పెంపొందించాయి. కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చు కొనేందుకు మహిళా స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటు చేశాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది. మహిళల్లో ఆర్థిక వ్యవహారాలపై అవగాహన పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టింది. గ్రామ స్థాయిలోని స్థానిక పాలనలో కూడా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించింది. మహిళలు అధికారంలో ఉన్న గ్రామాలు, పురపాలక సంఘాల్లో మెరుగైన ప్రగతిని చూడగలుగుతున్నామని సర్వేలు వెల్లడిస్తున్నాయి. వారికి మరింత తోడ్పాటు ఇవ్వాలని కోరుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా స్త్రీ నిధిని ఏర్పాటు చేసింది. మహిళా సంఘాలకు నిజమైన తోడ్పాటును అందించేందుకు అన్ని స్థాయిల్లో మరిన్ని మెరుగైన చర్యలు చేపట్టింది. పేద మహిళల పెన్నిధిగా ఏర్పాట చేసిన స్త్రీ నిధికి రూ. 1000 కోట్లు కేటాయించింది. రూ. 25 లక్షలతో ప్రతి మండలంలోనూ ఒక స్త్రీ శక్తి భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. స్వయం సహాయక బృందాల మహిళలకు రూ. 15 వేల వరకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తుంది. మహిళల భద్రత, సామాజిక హోదా, సమానత్వం కల్పించడంలో ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ అనేక అడుగులు ముందుకేసింది. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలను కల్పిస్తుంది.

మహిళా సంక్షేమానికి బడ్జెట్‌లో కూడా పెద్దపీట వేసింది. ఇందిర



క్రాంతి పథకం కింద మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంపై దృష్టి కేంద్రీకరించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 4,76,930 స్వయం సహాయక గ్రూపులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తున్నారు. దాదారు 28,080 గ్రామాల్లో మహిళా సాధికారత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మహిళా సాధికారతతోనే గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడం లక్ష్యంగా కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. మహిళల్లో పొదుపును అలవర్చడం, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుర్చడం, ఉపాధి రంగంపై వారి దృష్టిని కేంద్రీకరింపచేయడం లాంటి కార్యక్రమాలను అమలు జరుపుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందచేసే ఆర్థిక తోడ్పాటుతో పాటు ఇక మీదట దేశంలోని మహిళలకు రుణాలు ఇవ్వడంలో భారతీయ మహిళా బ్యాంకు కూడా కీలక భూమిక పోషించబోతుంది. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను కనబర్చడానికి బ్యాంకు ఆర్థిక తోడ్పాటును అందచేయడం ద్వారా భారత మహిళలు ఆర్థికంగా మరింత ముందడుగు వేసేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఇప్పటికే అన్ని రంగాల్లో మహిళలు మంచి ప్రతిభను కనబరుస్తున్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో కూడా మున్ముందు మరింత సాధికారతను సాదించడం కోసం ఇలాంటి ప్రోత్సాహకలు మెరుగుపడాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పథకాలు రూపొందిస్తుంది.

**- శ్రీ శంకర్ పంతంగి, సీనియర్ జర్నలిస్ట్**

## 2014 సంవత్సరంలో ప్రభుత్వ సెలవు దినాలు

*రాష్ట్ర ప్రభుత్వంలోని విభాగాల్లో పనిచేసే అధికారులకు ఉద్యోగులకు 2014లో సాధారణ మరియు ఐచ్ఛిక సెలవులను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 29-11-2013న జీ.వో.ఆర్.టి.నెం. 5236 సాధారణ పరిపాలన (పొలిటికల్ -ఎ విభాగం)ను జారీ చేసింది. ఈ జీ.వో. ప్రకారం పేర్కొన్న సెలవులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.*

### సాధారణ సెలవులు

| క్ర.సంఖ్య | పండుగ | రోజు | తేది |
|---|---|---|---|
| 1. | భోగి | సోమవారం | 13 జనవరి |
| 2. | సంక్రాంతి / పొంగల్<br>మిలాద్-ఉన్-నబీ-ఇద్-ఇ-మిలాద్ | మంగళవారం | 14 జనవరి |
| 3. | గణతంత్ర దినోత్సవం | ఆదివారం | 26 జనవరి |
| 4. | మహా శివరాత్రి | గురువారం | 27 పిబ్రవరి |
| 5. | హోళీ | సోమవారం | 17 మార్చి |
| 6. | ఉగాది | సోమవారం | 31 మార్చి |
| 7. | బాబు జగ్జీవన్ రామ్ జయంతి | శనివారం | 5 ఏప్రిల్ |
| 8. | శ్రీరామనవమి | మంగళవారం | 8 ఏప్రిల్ |
| 9. | డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి | సోమవారం | 14 ఏప్రిల్ |
| 10. | గుడ్ ఫ్రైడే | శుక్రవారం | 18 ఏప్రిల్ |
| 11. | రంజాన్ | మంగళవారం | 29 జూలై |
| 12. | స్వాతంత్ర్యదినోత్సవం | శుక్రవారం | 15 ఆగస్టు |
| 13. | శ్రీకృష్ణాష్టమి | ఆదివారం | 17 ఆగస్టు |
| 14. | వినాయక చవితి | శుక్రవారం | 29 ఆగస్టు |
| 15. | దుర్గాష్టమి / గాంధీ జయంతి | గురువారం | 2 అక్టోబర్ |
| 16. | విజయదశమి | శుక్రవారం | 3 అక్టోబర్ |
| 17. | బక్రీద్ | ఆదివారం | 5 అక్టోబర్ |
| 18. | దీపావళి | గురువారం | 23 అక్టోబర్ |
| 19. | మొహర్రం | మంగళవారం | 4 నవంబర్ |
| 20. | క్రిస్టమస్ | గురువారం | 25 డిసెంబర్ |

### ఐచ్ఛిక సెలవులు

| క్ర.సంఖ్య | పండుగ | రోజు | తేది |
|---|---|---|---|
| 1. | నూతన సంవత్సర దినం | బుధవారం | 1 జనవరి |
| 2. | కనుమ | బుధవారం | 15 జనవరి |
| 3. | శ్రీపంచమి | మంగళవారం | 4 ఫిబ్రవరి |
| 4. | యాజ్ దమ్ షరీఫ్ | బుధవారం | 12 ఫిబ్రవరి |
| 5. | మహావీర్ జయంతి | ఆదివారం | 13 ఏప్రిల్ |
| 6. | బసవ జయంతి | శుక్రవారం | 2 మే |
| 7. | హజ్‌రాత్ అలి పుట్టినరోజు | మంగళవారం | 13 మే |
| 8. | బుద్ధపూర్ణిమ | బుధవారం | 14 మే |
| 9. | షాబ్ -ఇ-మీరజ్ | మంగళవారం | 27 మే |
| 10. | షాబ్ -ఇ-బరాత్ | శనివారం | 14 జూన్ |
| 11. | రథయాత్ర | ఆదివారం | 29 జూన్ |
| 12. | జుమాత్-ఉల్ -విదా | శుక్రవారం | 25 జూలై |
| 13. | షాబ్-ఇ-ఖదర్ | శనివారం | 26 జూలై |
| 14. | వరలక్ష్మీ వ్రతం | శుక్రవారం | 8 ఆగస్టు |
| 15. | శ్రావణ పూర్ణిమ / రాఖీపూర్ణిమ | ఆదివారం | 10 ఆగస్టు |
| 16. | పార్సీ నూతన సంవత్సరం | సోమవారం | 18 ఆగస్టు |
| 17. | మహాలయ అమావాస్య | మంగళవారం | 23 సెప్టెంబర్ |
| 18. | ఇద్-ఇ-గదీర్ | సోమవారం | 13 అక్టోబర్ |
| 19. | నరకచతుర్దశి | బుధవారం | 22 అక్టోబర్ |
| 20. | 9వ మొహర్రం | సోమవారం | 3 నవంబర్ |
| 21. | కార్తీకపూర్ణిమ/గురునానక్‌జయంతి | గురువారం | 6 నవంబర్ |
| 22. | అర్బియాన్ | శనివారం | 13 డిసెంబర్ |
| 23. | క్రిస్టమస్ ఈవ్ | బుధవారం | 24 డిసెంబర్ |
| 24. | బాక్సింగ్ దినం | శుక్రవారం | 26 డిసెంబర్ |

# అపార్డ్ ఇస్తున్న సర్పంచుల శిక్షణపై - మహిళా సర్పంచుల అభిప్రాయాలు

**గ్రామ పంచాయితీ సర్పంచ్‌ల ట్రైనింగ్ అపార్డ్ - హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలోనూ ప్రారంభమైనాయి. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా మహిళా సర్పంచులు తమ తమ అభిప్రాయాలను - వారి ఆశయాలను వ్యక్తీ కరించడం జరిగింది.**

**మహిళా సర్పంచులను - శిక్షణకు వచ్చిన వారిని ట్రెయినింగ్ గూర్చి ప్రశ్నించగా ఉత్సాహంగా స్పందించడం జరిగింది. వారిలో కొంతమంది స్పందన ఇలా ఉంది.**



సర్పంచ్ ట్రెయినింగ్ అయిన తరువాత (5.12.13 నుండి 7.12.13) వరకు నేను తెలుసుకున్న అంశాలు

- గ్రామ సభ, గ్రామ సభ ప్రాముఖ్యము తెలుసుకున్నాను
- గ్రామ పంచాయతీకి వచ్చు నిధులు ఎన్ని రకాలు, అవి ఏలా ఖర్చు పెట్టాలో తెలుసుకున్నాను.
- ఎలిమెంటరీ స్కూలు, అంగన వాడి స్కూల్ వద్ద మధ్యాహ్న భోజనం ఏలా పెడతారు - తనికీ గూర్చి అవగాహన వచ్చింది.
- ఈ.ఓ. / పంచాయితీ సెక్రెటరి గ్రామ పంచాయితీలోనే వుండాలని తెలుసుకున్నాను.
- నీళ్ళు రాలేదంటే ఇఓ గారిని / శ్యానిటరి ఇన్స్‌పెక్టర్ గారిని నిలదీసి ఆ సమస్యను పరిష్కరిస్తాను. రేషన్ కార్డు లేనివారి సమస్యలు ఇంటి స్థలాలు లేని వారిసమస్యలు, ఫించను లేని వారి సమస్యలు ఎం.ఆర్.ఓ. ఎం.పి.డి.ఓ. ఆఫీసుల కెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తాను.
- చట్టాలు గూర్చి తెలుసుకున్నందున్న మహిళలు సమస్యలలో నున్నప్పుడు సహకారం అందిస్తాను.

**శ్రీమతి పక్కియుత్తు సభాపతి**
**సర్పంచ్, రేణిగుంట మండలం చిత్తూరు జిల్లా.**

---



సర్పంచ్ గాక మునుపు - చిత్తూరు జిల్లాలో హ్యూమన్ రైట్స్ వాచ్ (డిఎసిఐటి)లో లీగల్ - కో ఆర్డినేటర్‌గా 2007 లో పని చేసాను. అడ్వకేట్‌గా తిరుపతి బార్ ఆసోసాయేషన్‌లో అడ్వకేట్‌గా ప్రాక్టీన్ చేస్తున్నాను. ట్రయినింగ్ తరువాత (అపార్డ్ వారి సర్పంచ్ ట్రయినింగ్) నా చదువు, నా అనుభవానికి మించి ఏన్నో.... తెలియని విషయాలను నేర్చుకున్నాను. ఇవి మాకు ఎంతో ఉపయోగ కరంగా వున్నాయి. గ్రామపంచాయితీ పరిపాలనలో మా ట్రయినింగ్ మాకు చాలా ఉపయోగకరం.

- ఇక సర్పంచ్ అయిన తరువాత నీళ్ళు లేని ప్రాంతానికి ట్యాంకర్లతో నీళ్ళు తోడించాను.
- కరెంట్ బకాయిలు 4 లక్షలు చెల్లించి కరెంట్ కట్ చేయకుండా చేసాము
- వీధి దీపాలు పునరుద్దరించాము

నేను సర్పంచ్‌గా రావడంలో నా లక్ష్యం గ్రామంలో వున్న ప్రజలకు కనీస వసతులు కల్పించడం గ్రామాభివృద్ధి చేయడము.

మరియు చిన్న పిల్లల మరణాలు (నెలలోపు), 5 సం॥రాల లోపు శిశువుల మరణాలు, మాతృ మరణాలు (ప్రసవ సమయంలో) పట్ల శ్రద్ధ వహిస్తాము.

ఇక చట్టపరంగా మహిళల సమస్యలకు సమాధానాలు చట్టపరంగానే శాంతియుతంగా పరిష్కరించేందుకు గల అవకాశాలను వాడు కొంటాము.

**ఎస్. కస్తూరి**
**పాకాల మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్**
**చదువు : ఎం.ఎ.బి.ఎల్., చిత్తూరు జిల్లా.**

---

సర్పంచ్ గాక మునుపు మొదట గృహిణిగా 8 సం॥ ఇల్లు వదలి బయట పోలేదు. 1997 లో డ్వాక్రా మహిళా గ్రూప్‌లో గ్రూపు లీడరుగా చేరాను 1999 లో శానిటరీ మార్ట్ కార్యకలాపాలలో పాల్గొన్నాను. 2000 సం॥లో బనీన్స్ తయారీలో - తర్వాత సంఘమిత్రగా వున్నాను.

ట్రయినింగ్ (సర్పంచ్‌లకు 5.12.13 నుండి 7.12.13) మాకు ఈ.టి.సి. శ్రీకాళహస్తి కేంద్రంగా మాస్టర్ ట్రయినర్స్ ఇవ్వడం జరిగింది.



- ట్రయినింగ్‌లో గ్రామ పంచాయితీ అంటే ఏమిటి ? సర్పంచ్ వార్డు మెంబర్లు, సెక్రెటరీల యొక్క అధికారాలు ఏవి ? గ్రామ పంచాయితీ విధులు ఏమిటి తెలుసుకున్నాను.
- 1994 చట్టంలోని సెక్షన్ 45, సెక్షన్ 46 ఏమి చెబుతుంది తెలుసుకున్నాను.
- సమావేశాలు ఎన్ని రకాలు, సమావేశాలకు ఏ సమావేశానికి ఏకోరం వుండాలి కోరం లేకుండా తీర్మానాలు చేయకూడదని తెలుసుకున్నాను.
- రిజిష్టర్లు తనిఖీ చేయడం, అజమాయిషి లాంటి విషయాలు తెలుసుకున్నాను.

ట్రైనింగ్ తరువాత పంచాయితీ రాజ్ సభ్యులలో ఉన్న అవగాహనా లోపం తెలియవచ్చింది.

**ఎం.రాణి**

**సర్పంచ్ పులిచర్ల మండలం, చిత్తూరు జిల్లా**

**10వ తరగతి**

---

సర్పంచ్ గాక మునుపు 10 సం॥రాలు టీచర్‌గా పని చేసాను, Water aid లో పనిచేసాను. అదే విధంగా ఎన్.ఎఫ్.ఇ. లో పని చేసాను. చిన్నప్పటు నుండి సేవా తత్పరతతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనేదానను.

సర్పంచ్ అయిన తరువాత గ్రామాన్ని గూర్చి ఆలోచించాను. అన్నీ సమస్యల వలయాలుగా వున్నాయి. పరిసరాల పరిశుభ్రత లేదు. గ్రామంలో తగినన్ని లెట్రిన్స్ లేవు, నీటి సౌకర్యం అంతంత మాత్రంగానే వుంది. పంచాయితీలు అనుకున్న విధంగా లేవని నా ఉద్దేశం.

ట్రైనింగ్‌కు వచ్చిన తరువాత, చట్టంలోని అంశాలు మాకు అవసరమైనవన్ని తెలుసుకున్నాను. నాకు ఇది వరకు పెద్ద సమస్యలుగా తోచినవి ఇప్పుడు చాలా చాలా అల్ప విషయాలుగాను వాటిని సులభంగా పరిష్కరించి ప్రజల్లో "శభాష్" సర్పంచ్‌గారు అనిపించుకోవాలనుకుంటున్నాను.

పారిశుద్ధ్యము, త్రాగునీరు గూర్చి గ్రామ సభ ద్వారా ప్రజలను చైతన్య పరచి ప్రజలను భాగ స్వామ్యము చేయడం ద్వారా ఈ సమస్యల నుండి బయట పడవచ్చు.

**బి. ఆదిలక్ష్మి**

**సర్పంచ్, కొంతపాకం పంచాయితి, తిరుపతి రూరల్**

**(డి.డి.ఎస్.ఎస్.ఎల్.సి.)**



ఈ గ్రామానికి ఒక ప్రత్యేక చరిత్ర వుంది గత 35 సంవత్సరాలుగా ఎన్నికలు జరగలేదు ఎప్పుడైనా ఏక గ్రీవమూ ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధి కొరకూ పాటు పడడవే అదృష్టంగా బావించేవారు. 2006-2011 లో ఆదర్శ గ్రామ పంచాయితీగా ఎనికైంది. అదే విధంగా "శుభ్రం", మరియు 'నిర్మల్ గ్రామ పురస్కార్' అవార్డ్ కూడా ఈ గ్రామాన్ని వరించింది.

**ఎం.రేవతి**

**సర్పంచ్ ఏ.జి.పల్లి గ్రామ పంచాయితి, చంద్రగిరి మండలం, చిత్తూరు జిల్లా (ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సర్పంచ్)**

---



గ్రామ పెద్దలు - భర్త సహకారం వల్ల సర్పంచ్‌గా నిలబడ్డాను. పంచాయితీ స్థలంలో 20 సంవత్సరాలుగా ఒక వక్తి షెడ్ వేసుకొని దురాక్రమణ చేసినాడు. మొదట అతన్ని ఖాళీ చేయించి ఆ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టి బాడుగకు ఇచ్చి గ్రామ పంచాయితీకి ఆదాయం కల్పించాలనుకుంటున్నాను. ప్రస్తుతం వెంటనే చేయాల్సిన పని ఇదే ఇందుకొరకు కలెక్టరు గారిని కూడా సంప్రదించాలనుకుంటున్నాను.

ట్రైనింగ్ వల్ల మేము చేస్తున్న పనులు ఇక్కడ చెబుతున్న విషయాలతో పొల్చుకుంటున్నాను. అన్ని విషయాలు అవగాహన చేసుకొని ఇంకా మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేసి 'ఉత్తమ గ్రామ పంచాయితీ' గా తీర్చి దిద్దుతాను. ప్రతి ఒక్కరికి కాచి వడబోసిన నీటిని త్రాగడం వల్ల జబ్బులు రావని చెబుతుంటాను.

**ఎస్. షాబానా**

**10వ ఉర్దూ, కల్లూరు మేజర్ పంచాయితి పులిచర్ల మండలం**

---

**కొటాల గ్రామ పంచాయితీ - కొటాల**



- ట్రైనింగ్ ముందు నేను బిఎన్‌వి గా గ్రామ సమైఖ్యలో వివిఓ గా పనిచేస్తున్నాను అప్పుడు అన్ని విషయాలు తెలిసినా పంచాయతీ రాజ్ గురించి చాలా తక్కువగా తెలిసింది ట్రైనింగ్ తరువాత చాలా విషయాలు తెలుసుకున్నాము.
- సర్పంచ్ ట్రైనింగ్ కాక ముందు గ్రామ పంచాయితిలో ఏమి పనులు చేయ్యాలి అని కొద్దిగా అవగాహన వున్నది అది ఎఎంఆర్ అపార్డ్‌లో ట్రైనింగ్ తరువాత తెలుసుకున్నాను. ఈ ట్రైనింగ్‌లో పూర్తి స్థాయిలో తెలుసుకున్నాను.

- సర్పంచ్ ట్రైనింగ్ తరువాత మేము నేర్చుకున్న విషయాలు గ్రామ సభలు ఏలా జరగాలి వాటికి ఏవరేవరు హజరు కావాలి. ఏ విషయాలు గ్రామ సభలో చర్చించాలి. తెలుసుకోవడం జరిగింది. 1 సం॥లో ఏన్ని సార్లు గ్రామ సభ జరగాలి తెలుసుకున్నాము. గ్రామసభ అధికారులు ఎంతమంది ఏవరెవరు తెలుసుకున్నాము. కమిటీలు తెలుసుకున్నాము. రాజ్యాంగము గురించి, సెక్షన్‌లు గురించి, గ్రామ పంచాయతి ఆడిట్ లేఅవుట్లు గురించి, భవన నిర్మాణము గురించి, వివిధ ఫండ్స్ గురించి తెలుకొన్నాము. జ.పి. అంటే ఏమిటి అది ఏలా ఖర్చు పెట్టాలి. టి.ఎఫ్.సి. అంటే ఏమిటి ఎస్.ఎఫ్.సి. అంటే ఏమిటి, బి.ఆర్.జ.ఎఫ్. అంటే ఏమిటి ఆ నిధులు ఏవరికి ఖర్చు పెట్టాలి. వీటి పైన మాకు మంచి అవగాహన కలిగింది. గ్రామ పంచాయితి బడ్జెట్‌తో గ్రామ పంచాయితిలో ఏమి పనులు చేయవచ్చు అనే అంశాలు తెలుసుకున్నాము. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలుసుకున్నాము.

గ్రామ స్థాయిలో ప్రథమ పౌరుడు లేక పౌరురాలు ఆ గ్రామ ''సర్పంచ్'' భారత రాజ్యాంగములోని సెక్షన్ - 243 ప్రకారం "పంచాయితీ'' అంటే గ్రామీణ ప్రాంతాల పరిపాలన కోసం గ్రామ స్థాయి, మధ్యస్థాయి, జిల్లా స్థాయిలలో ఏర్పాటు చేయబడ్డ స్థానిక ప్రభుత్వాలు.

పంచాయితీ రాజ్ సంస్థలను స్థానిక స్వపరిపాలనా ప్రభుత్వాలుగా ప్రకటించడం వెనుక లక్ష్యం "గ్రామ సమస్యలు - స్త్రీల ప్రత్యేక సమస్యలతో సహా అన్ని గ్రామాలలోనే పరిష్కరింపజేసుకోవడం"

మహిళలకు కేటయించబడిన రిజర్వేషన్ల కారణంగా మహిళలు కూడా స్వపరిపాలనలో భాగస్వామ్యులు మాత్రమేకాక, మహిళా సమస్యలు, పట్ల కూడా ప్రత్యేకంగా శ్రద్ధ వహించి సమస్యా పరిష్కార దిశగా ప్రయాణించవచ్చు.

మహిళా సాధికార దిశగా ప్రయాణిస్తున్న రాష్ట్రాలలో కేరళను మనం దృష్టిలో వుంచుకోవాలి.

73వ రాజ్యాంగము సవరణ ద్వారా రాజ్యాంగములోని 240 జ. 11వ షెడ్యూల్‌లోని 29 అంశాలలో ఒకటి స్త్రీ శిశు అభివృద్ధి.

అదే విధంగా స్త్రీ బ్రూణ హత్యలను నివారించడానికి ఏర్పడిన చట్టం "లింగ ఎంపిక నిషేదక చట్టం 1994"

అలాగే శారీరకంగా, మానసికంగా ఆర్థిక పరంగా, లైంగిక పరంగా దౌర్జన్యానికి పాల్పడడం, ఆరోగ్యానికి భంగం కలిగించే చర్యలకు సంబంధించి "గృహ హింస చట్టం 2005" అమలులోకి వచ్చాయి.

18 సం॥లు నిండని అమ్మాయిలకు "బాల్య వివాహ నిరోదక చట్టం 2006" అమలులోనికి వచ్చింది.

## భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు వుండవలసిన (నైతిక విలువలు) లక్షణాలు

- అంకిత భావంతో విధి నిర్వహణ గావించవలెను.
- స్వచ్ఛంద భావనతో పనిచేయు విధానము కల్గియుండవలెను.
- చురుకుదనము కల్గియుండవలెను.
- విజ్ఞాన వంతులై నిస్వార్థత కల్గియుండవలెను.
- పవిత్ర భావనతో విధి నిర్వహణ గావించాలి.
- ఎదుటి వారిపట్ల నమ్మకం కల్గియుండాలి.
- ఇతరుల పట్ల మర్యాద కల్గి ప్రవర్తించాలి.
- మంచి నడవడికల్గి వుండాలి.
- సంకల్ప సిద్ధతో విధి నిర్వహించవలెను.
- నిష్పక్షపాత ధోరణి కల్గి యుండవలెను.
- ఓరిమి గలిగి వుండవలెను.
- క్రమశిక్షణ గల్గి వుండవలెను.
- ఐకమత్య భావన కల్గియుండవలెను.
- ఆశావాద ధృక్పదము కల్గి యుండవలెను.
- నాయకత్వ లక్షణాలు కల్గి యుండవలెను.
- మార్గదర్శకత కల్గి యుడవలెను.
- సమస్యల పరిష్కారం పట్ల నైపుణ్యతతో కూడిన లౌకిక విధానము అవలంభిచవలెను.

మహిళలపై లైంగిక మరియు పాశవిక చర్యలు నిరోధానికి "నిర్భయ చట్టం - 2013" అమలు లోనికి వచ్చాయి.

మొత్తానికి మహిళ సర్పంచులకు అపార్డ్ వారు ఇస్తున్న ఈ శిక్షణ చాలా ఉపయోగ కరంగా వుందని, ఈ శిక్షణలో '3' రోజులలో సరిపోయే అంశాలు గాక దాదాపు వారానికి సరిపడినంత విషయ పరిజ్ఞాన ముందని - తమకు ప్రతి సంవత్సరము ఇలాంటి శిక్షణ ఇవ్వడము వలన 'మహిళా సాధికారతే గాకుండా గ్రామ సమగ్రాభివృద్ధి, గ్రామ సుపరిపాలన, చట్టాల పట్ల అవగాహన, ప్రభుత్వ పథకాలు - కార్యక్రమాల నిర్వహణలో నిజాయితీ, మరియు అంకిత భావం పెంపొందుతుందని ఈ కార్యక్రమం నిర్వహించిన అపార్డ్ డైరెక్టర్‌గార్కి తమ నమస్కారాలు తెలియపరిచారు.

**శ్రీమతి సుధ**
**సర్పంచ్, కొటాల, చిత్తూరు జిల్లా**

**యన్. రాజేశ్వరమ్మ,**
**యం.పి.డి.ఓ., విజయపురం మండలం, చిత్తూరు**



రంగారెడ్డి జిల్లా కందుకుర్ మండలానికి చెందిన వార్డు మెంబర్లు శిక్షణలో పాల్గొన్న దృశ్యం



రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారం గ్రామాన్ని సందర్శించిన ఐ.ఆర్.ఎస్. బృంద సభ్యులుతో భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



ప్రపంచ మరుగు దొడ్లు దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు మరియు పాఠశాల విద్యార్థులతో కలసి పారిశుద్ధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస భారత్ నిర్మాణ్ వాలంటీర్లు

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల





64 వ వనమహోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి వనమహోత్సవంపై పోస్టర్లు ముద్రించి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులతో కలసి విడుదల చేస్తున్న నల్గొండ జిల్లా మోత్కుర్ గ్రామ బి.ఎన్.వి.లు



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన పై ర్యాలీ నిర్వహించిన విశాఖ పట్నం జిల్లా పొంగలి పాక గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా
మండల స్థాయి అధికారులతో ర్యాలీ నిర్వహిస్తున్న కరీంనగర్
జిల్లా భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



ఎ.పి.ఆర్.ఐ.జి.పి. ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం ఎంపిక
చేసిన గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్న శ్రీకాకుళం జిల్లా
పెదపట్నం మండలం రంకిణి గ్రామ బి.ఎన్.వి.లు



మహబూబ్ నగర్ జిల్లా దేవర్‌కద్రా మండలానికి
చెందిన వార్డు మెంబర్లు
శిక్షణలో పాల్గొన్న దృశ్యం

# అపూర్వ విజయాలు



నల్గొండ జిల్లా సూర్యాపేట మండలానికి చెందిన
వార్డు మెంబర్లు శిక్షణలో పాల్గొన్న దృశ్యం



కరీంనగర్ జిల్లా జగిత్యాల మండలంలో జరిగిన రచ్చబండ
కార్యక్రమంలో సబ్ కలెక్టర్‌గారితో తమ గ్రామంలో జరుగుతున్న
అభివృద్ధి కార్యక్రమాల గూర్చి వివరిస్తున్న బి.ఎన్.వి.లు



అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం రాంపూర్ (టి) గ్రామంలో
ఆరోగ్య శిబిరం నిర్వహించిన
గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు

# ఖరీఫ్‌కు అనువైన పంటలు



## వేరుశనగ

**ఖరీఫ్**

**సిఫారసు చేయబడిన వంగడాలు**

కె-134 (వేమన); తిరుపతి - 4; ప్రసూన; అభయ; నారాయణి; కళాహస్తి-4; కదిరి-5, 6, జె.యల్.-24.

- కిలో విత్తనానికి 3 గ్రాములు మ్యాంకోజెబ్ (లేదా) ఒక గ్రాము కార్బండజిమ్ మందును కలిపి విత్తనశుద్ధి చేయాలి.
- రైజోబియం కల్చర్‌ను ఉపయోగించాలి.
- అంతర పంటలుగా కంది / ఆముదం / జొన్న / సజ్జ లాంటి పంటలు 7:1 నిష్పత్తిలో వేసుకోవాలి.
- చదరపు మీటరుకు 33 మొక్కలు వుండునట్లు చూసుకోవాలి.
- విత్తిన 45 రోజులకు ఎకరానికి 200 కిలోల జిప్సం వేసుకోవాలి.
- సమయానుకూలంగా, అవసరమైన సస్యరక్షణా చర్యలను చేపట్టాలి.
- ఉత్తర తెలంగాణా ప్రాంతాల్లో జూలై రెండవ పక్షం తర్వాత విత్తుకోరాదు. ఎందుకనగా చీడపీడల బెడద ఎక్కువగా వుండి, తక్కువ దిగుబడులు వచ్చే ఆస్కారం వుంది.
- ఆకుముడత, పొగాకు లద్దె పురుగు మరియు నెక్రోసిస్ వైరస్ తెగులు నుండి పంటను కాపాడుకోవాలి.
- వాలుకు అడ్డంగా విత్తుకోవాలి.
- వేరుశనగలో విత్తిన 20 రోజుల తరువాత ప్రతి 12 చాళ్లకు ఒక గొడ్డు చాలును తీయాలి.
- ఆలస్యంగా వచ్చు తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణకు గాను 2.5 గ్రాముల మ్యాంకోజెబ్ లీటరు నీటికి కలిపి, విత్తిన 70 రోజుల తర్వాత పిచికారి చేయాలి.
- వేరుశనగలో వచ్చే ఎర్రగొంగళి పురుగు మరియు కందిలో వచ్చు శనగపచ్చ పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణా పద్ధతులను పాటించాలి.

### వేరుశనగలో వచ్చు మొవ్వకుళ్ళు తెగులు మరియు కాండం కుళ్ళు వైరస్ తెగుళ్ళ యాజమాన్య పద్ధతులు

**మొవ్వకుళ్ళు తెగులు**

- వేరుశనగ (కె.134), మరియు ట్యాగ్-24 (టి.ఎ.జి.-24) లాంటి వంగడాలు వాడాలి.
- కిలో విత్తనానికి 2 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందుతో శుద్ధి చేసిన తర్వాత 3 గ్రా॥ మ్యాంకోజెబ్ లేదా 1 గ్రాము కార్బండజిమ్‌తో విత్తనశుద్ధి చేయాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు విత్తుకోవాలి
- సిఫారసు మేరకు మొక్కల సాంద్రత వుండేటట్లు చూసుకోవాలి.

**కాండం కుళ్ళు తెగులు**

- వైరస్‌కు ఆశ్రయమిచ్చే కలుపు మొక్కలను (వయ్యారిభామ, ఉత్తరేణి, ఎన్నెద్దులాకు) పీకి నాశనం చేయాలి.
- వేరుశనగలో కంది, ఆముదం, సజ్జ (లేదా) జొన్న పంటలను 7:1 నిష్పత్తిలో అంతర పంటలుగా వేయాలి.
- పంట చుట్టూ 4 వరుసల ప్రహరీ పంటగా సజ్జ (లేదా) జొన్న పంటను వేయాలి.

### ప్రొద్దు తిరుగుడు

- విత్తేముందు 14 గం॥ నీటిలో నానబెట్టి తరువాత నీడలో ఆరబెట్టాలి. విత్తేముందు కిలో విత్తనానికి 2-3 గ్రా, థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తన శుద్ధి చేయాలి. నెక్రోసిస్ తీవ్రంగా ఉన్నచోట కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేయాలి. మొక్కల సాంద్రత తేలికపాటి నేలల్లో ఎకరానికి 44,500, బరువైన నేలల్లో 22,000 మొక్కలను ఉంచాలి. ఎక్కువ మొక్కల సాంద్రత వుంచరాదు.
- ఎకరాకు 24 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం మరియు 12 కిలోల పొటాష్ ఎరువులను వాడాలి. మొత్తం భాస్వరము, పొటాష్,



మూడో వంతు నత్రజని విత్తేటపుడు వేయాలి.

- 2 గ్రా. బోరాక్స్, లీటరు నీటికి కలిపి పైరు పూతదశలో ఆకర్షక పత్రాలు వికసించు దశలో, ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. మొదటి బోరాక్స్‌ను వేడినీటిలో కలిపి ద్రావణం తయారు చేయాలి. లేదా ఆఖరి దుక్కిలో ఎకరాకు 8 కిలోల చొప్పున బోరిక్ ఆమ్లాన్ని వేసి అధిక దిగుబడిని పొందవచ్చు.
- గంధకం తక్కువగా ఉన్న నేలల్లో ఎకరాకు 10 కిలోల గంధకాన్ని జిప్సమ్ రూపంలో వేయాలి.
- పూత సమయంలో ఎలాంటి క్రిమి సంహారక మందులను వాడరాదు.
- శనగపచ్చ పురుగు, పొగాకులద్దె పురుగు మరియు చిలుకల బెడద నుండి పంటను సంరక్షించాలి.

## నువ్వులు

**సిఫారసు చేయబడిన రకాలు :**

యలమంచలి 11, 17, 66. గౌరి, మాధురి, చందన, శ్వేత, రాజేశ్వరి, హిమ మొ॥నవి.



- ఎకరాకు 16 కిలోల నత్రజని, 16 కిలోల పొటాష్, 24 కిలోల భాస్వరాన్నిచ్చే ఎరువులు వేసుకోవాలి. రబీలో 8 కిలోల నత్రజని అధికంగా వేయాలి.
- ఆకుముడత మరియు కోడు ఈగలను సకాలంలో నివారించాలి.
- వెర్రి తెగులు (ఫిల్లోడి) సోకిన మొక్కలను నాశనం చేయాలి.

## ప్రత్తి

***వర్షాధారిత తేలిక పాటి మరియు నల్లరేగడి భూములలో సకాలంలో (జూన్ మాసం) విత్తుకోవటానికి అనుకూలమైన సూటి మరియు సంకరజాతి రకాలు***

**సూటి రకాలు :**



యం.సి.యు. 5, ఎల్.కె. 861, ఎల్ 389, ఎల్.ఆర్.ఎ. 5166, ఎల్. 604, నరసింహ, శ్రీ నంది, శివనంది

**సంకర రకాలు :**

హెచ్. 8, యన్.హెచ్.హెచ్. 44, జె.కె. హెచ్.వై. 1, యల్.ఎ.హెచ్. 5, ఎల్.ఎ.హెచ్.హెచ్. 4, లామ్ హైబ్రిడ్ 7, నంద్యాల హైబ్రిడ్ 240.

***వర్షాధారిత తేలిక పాటి మరియు నల్లరేగడి భూములో ఆలస్యంగా విత్తుకోవటం కోసం***

(ఆగస్టు 15 నుంచి ఆగష్టు చివరి వరకు)

**సంకర రకాలు :**

ఎల్.ఆర్.ఎ. 5166, ఎన్.ఎ. 1325, ఎల్ 604

- సిఫారసు చేసిన ఎరువులు వేయాలి.
- మూడవ వంతు నత్రజని మరియు మూడవ వంతు పొటాష్‌లను భాస్వరంతోపాటు దుక్కిలో వెసుకున్నట్లయితే మంచి పటుత్వం పెంపొందుతుంది.

- నేలలో తేమను సంరక్షించు కోవటానికి మరియు కలుపు లేకుండా ఉండటానికి తరయూ అంతర కృషి చేసుకోవాలి.

**బి.టి. ప్రత్తి యాజమాన్యము**

- తక్కువ దూరంలో (90×60 లేదా 90×45 సెం.మీ.) విత్తుకోవాలి.
- బి.టి. ప్రత్తి వేసిన పొలంచుట్టూ 5 వరుసల బి.టి. లేని అదే రకం పత్తిని రెఫ్యూజ పంటగా వేయాలి.
- ఎరువులు వేయుట ముందు నుండి మొదలు పెట్టాలి.
- కాండానికి పూత మందు పద్ధతిలో రసం పీల్చు పురుగులను నివారించాలి.

**సమగ్ర సస్యరక్షణ పద్ధతులు**

- ప్రత్తిని ఏక పంటగా కాకుండా పంట మార్పిడి విధానంలో సాగు చేసుకోవాలి.
- బొబ్బరు, కొర్ర, సోయాచిక్కుడు, పెసర, మినుము, గోరుచిక్కుడు 1:2 నిష్పత్తిలో అంతర పంటలుగా వేయాలి. చేను చుట్టూ నాలుగు వరుసల జొన్న లేక మొక్కజొన్నను కంచెపంటగా వేయాలి.
- శనగపచ్చ పురుగును ఆకర్షించటానికి బంతి మొక్కలు, అదే విధంగా లద్దె పురుగు కోసం ఆముదం మొక్కలను ప్రత్తి చేనులో ఆకర్షక పంటలుగా అక్కడక్కడా వేసుకోవాలి.
- రసం పీల్చే పురుగులను తట్టుకోగల రకాల సాగుతో, పురుగు మందులతో విత్తన శుద్ధి ద్వారా మరియు కాండం మీద మందు పూసే విధానం ద్వారా చీడపీడలను నియంత్రించుకోవాలి.
- నిఘా కార్యక్రమంలో భాగంగా జిగురు ఎరలు, లింగాకర్షణ బుట్టలు మరియు దీపపు ఎరలను వాడి, పురుగుల ఉధృతిని గమనించాలి. దీనికి తోడు పైరుపై ఉన్న గుడ్లను మరియు లార్వాలను తరచుగా గమనిస్తూ ఉండాలి. తదనుగుణంగా చర్యలు చేపట్టాలి.
- శనగపచ్చ పురుగు అధికంగా గుడ్లు పెట్టే అక్టోబరు మరియు నవంబరు మాసాలలో మొక్కల తలలను త్రుంచుకోవాలి.
- శనగపచ్చ పురుగు చిన్న లార్వాల దశలో ఉన్నట్లు గమనించినపుడు యన్.పి.వి. ద్రావణాన్ని హెక్టారుకు 500 లార్వాలకు సమానమైన పచ్చపురుగు ద్రావణాన్ని మరియు 5 శాతం వేపగింజల కషాయాన్ని వాడుకోవాలి.
- పచ్చదోమ నివారణకు మోనోక్రోటోఫాస్ లేక ఇమిడాక్లోప్రిడ్ లేక ఎసిటామిప్రిడ్ లేక థయోమిథాక్సామ్‌లలో ఏదో ఒక దానిని పిచికారి చేసుకోవాలి. అదే విధంగా తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ లేక ఎండోసల్ఫాన్ లేక వేపనూనె మరియు శనగపచ్చ పురుగు నివారణకు ఎండోసల్ఫాన్ లేక క్వినాల్‌ఫాస్ లేక క్లోరిపైరిఫాస్ లేక స్పైనోసాడ్ లేక ఇండాక్సీకార్బ్ ఏదో ఒక దానిని వాడుకోవాలి.
- నువ్వుల నూనెను ఎండోసల్ఫాన్ లేక క్లోరిపైరిఫాస్‌లతో కలిపి వాడినట్లయితే ఫలితం ఎక్కువగా ఉంటుంది.
- ఎర్రనల్లి నివారణకు నీటిలో కరిగే గంధకం లేక డైకోఫాల్ 5 మి.లీ. / లీటరు నీటికి పిచికారి చేయాలి. అదే విధంగా పిండినల్లి నివారణకు విథైల్ పారాధియాన్ మూడు మి.లీ ఒక లీటరు నీటికి లేక ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి శాండోవిట్ లేదా టీపాల్ కలిపి పిచికారీ చేసుకోవాలి.
- పురుగు సంతతి వృద్ధికానివ్వకుండా పంటకాలాన్ని పొడిగించకుండా ఉండాలి మరియు ప్రత్తి కోతలు పూర్తి అయిన వెంటనే మోడులను ఏరివేసి నాశనము చేయాలి.

**పిండి నల్లి యాజమాన్యము**

- పంటమార్పిడి
- వేసవిదుక్కులు
- ప్రత్యామ్నాయ పంటలైన పలుపులోని ఉన్న పిండినల్లిని అదుపు చేయాలి.
- కాండానికి మోనోక్రోటోఫాస్ నీటిలో 1:4 నిష్పత్తిలో కలిని విత్తన 20, 35, 50 మరియు 65 రోజుల తరువాత పూయాలి.
- తొలిదశలో ఉన్న పిండివల్లిని కంచెపంటల్లోను పర్యవేక్షించాలి.
- అవసరాన్ని బట్టి మిథైల్ పదాథియాన్ 3 మి.లీ. లేదా ట్రైజోఫాస్ 3 మి.లీ., ఎసిఫేట్ 2 గ్రా. ఒక లీటరు నీటికి పిచికారి చేయాలి.
- కోత తరువాత దుబ్బులను కాల్చివేయాలి.

## చెఱుకు

సరియైన అధిక దిగుబడినిచ్చు రకాలను ఎన్నుకోవాలి.

**నీటి వసతి గల ప్రాంతాలకు**

**స్వల్పకాలిక రకాలు**

కో 6907, 85 ఎ 125, కో 8014, 83 ఎ 30, 87 ఎ 298, 99వి 30, 86, వి 96, 91 వి 83, 2000వి 39, 2002 వి 46, 93 ఎ 145, 97 ఎ 85 మరియు 83 ఆర్ 23.

**మధ్యకాలిక రకాలు**

కో 8201, కో ఎ 7805, 83 వి 15, 86 ఎ 146, 88 ఎ 162, 96 ఎ 3, 97 ఆర్ 129, 200 వి 48 మరియు 99 ఎ 5.



**దీర్ఘకాలిక రకాలు**

కో 8011, కో 7219, కో 7706, 87 ఎ 38 మరియు కో ఆర్ 8001

**వర్షాధార ప్రాంతాలకు**

కో 8011, కో 6907, 87 ఎ 298, 97 ఎ 85, కో 7219, కో ఎ 7602 మరియు 83 ఆర్ 23

**ముంపు ప్రాంతాలకు**

84ఎ 125, 87 ఎ 298, 86 వి 96, 97 వి 118, కో 6907, కో టి 8201, కో 7219, 85 ఎ 261, 2000 వి 59.

**చవుడు భూములకు**

కో 8201, 93 ఎ 145, 97 ఎ 85 మరియు కో 7219

- వర్షాధార పంటకు హెక్టారుకు 120 కిలోల పొటాష్ ఎరువును రెండు దఫాలుగా పిలకలు నాటేటపుడు మరియు నాటిన 90 రోజుల తరువాత వేసుకోవాలి.
- నేలలోని తేమను సంరక్షించుకోవటానికి చెఱకు చెత్తను హెక్టారుకు 3 టన్నుల చొప్పున పిలకలు నాటిన మూడవ రోజుగాని లేక కార్శిక తోట వేసిన వెంటనే కాని నేలపై కప్పాలి.
- వర్షాధార పంటలో నాటిన పది రోజులకు జీవతడిగా నీరు పెట్టాలి. రెండవతడి 30 రోజుల తరువాత పెట్టుకోవాలి.
- చీడపీడల యాజమాన్యంలో భాగంగా పీక పురుగు నివారణకు హెక్టారుకు 15 కిలోల చొప్పున ఫోరేట్ 10 జి గుళికలను పిలకలు నాటునపుడు వేసుకోవాలి. వేసవిలో దగ్గరదగ్గరగా నీటి తడులు పెట్టుకోవాలి. పిలకలు నాటిన 4, 6 మరియు 9 వారాలకు 0.07 శాతం ఎండోసల్ఫాన్ పిచికారి చేసుకోవాలి.
- తెల్ల పేను నుండి రక్షణకు గాను విత్తనాన్ని ఆరోగ్య వంతమైన తోట నుంచి సేకరించాలి. విత్తన ముచ్చెలను మలాథియాన్ (3 మి.లీ. / లీటరు నీటికి) ద్రావణములో ముంచి నాటాలి.
- సెట్‌లను 10 % లైమ్ ద్రావణంతో శుద్ధి చేయవలెను.
- 6-7 నెలల వయసు గల విత్తనాన్ని వాడుట మంచిది.
- భూసార పరీక్షల కనుగుణంగా ఎరువులు వేయవలెను.



- నాటిన 90 రోజుల వరకు కలుపు యాజమాన్యం చేయాలి.
- చెఱకును అడుగు వరకు కోసివేయాలి.
- క్రషింగ్ ఆలస్యమైనపుడు కోసిన చెఱకు నీడలో పెట్టి అపుడు నీళ్ళు చల్లాలి.

**కార్శి చెఱకు**

- కార్శి పంట యాజమాన్యంలో దుబ్బులు కదలకుండా పారతో మోళ్ళను చెక్కటం, మొలకలతో ఖాళీలను నింపటం, అంతరకృషి చేపట్టటం, మోతాదుకు మించి అదనంగా ఎకరాకు 45 కిలోల నత్రజని వాడటం, 2 శాతం అన్నభేది రెండు పిచికారి చేయుటం ముఖ్యమైనవి.

**వ్యవసాయ యూనివర్సిటి సౌజన్యంతో**

"సైక్లోన్" అనేపదం గ్రీకు భాష నుండి తీసుకున్నది అంటే చుట్టుకున్న పాము అని అర్ధం. ఈ వైపరీత్యం సముద్రంలో జరుగుతుంది. దీనికి కారణాలు అల్పపీడన, సూర్యకిరణాల వలన 26 డిగ్రీలు కన్నా ఎక్కువ వేడి పుట్టడం, భూగోళంపై "కొరియాలిస్ ఫోర్స్" ముఖ్యమైనవి.



# విపత్తులు – తుఫాన్లు



### తుఫానులంటే ఏమిటి ?

సముద్రంలో అల్పపీడనం ఏర్పడి ఆ ప్రాంతంలో మబ్బులు వలన భారీ వర్షం, గాలి అతి వేగంగా తిరుగుతుంటాయి. ఇదే తుఫాను, ఉధృతమయిన తుఫానులో మేఘాలు 150-1000 కిల్లోమీటర్ల విస్తరించి ఉంటాయి. గాలి వేగం గంటకు 100-300 కిలోమీటర్ల వరకు ఉంటుంది. తుఫాను కేంద్రంలో పీడనం అత్యల్పంగా 20-50 కిలో మీటర్లు ఉంటుంది. గాలి, మబ్బులతో కూడిన వాయుగుండం తీరం వైపుగా పయనిస్తూ భారీ వర్షాలు, ఉరుములకు కారణమవుతుంది. గాలి అతి వేగంగా వీస్తుంది. ఉప్పెన వలన సముద్రపు నీరు 10 నుండి 25 కిలో మీటర్ల లోపలి వరకు చొచ్చుకుని వస్తుంది. తుఫాను తాకిన ప్రాంతం అంతా విధ్వంసానికి గురవుతుంది.

తుఫానుల దిశను ముందుగా ఊహించలేం. అవి ఉన్నట్టుండి దిశమారుస్తాయి. తీవ్రమవుతాయి. లేదా తేలిపోతాయి. కాబట్టి ఆస్తినష్టం, ప్రాణనష్టం తగ్గించే చర్యలు సకాలంలో చేపట్టటానికి హెచ్చరికలను, తుఫాను వివరాలను జాగ్రత్తగా సమీక్షిస్తూ ఉండాలి.

తుఫానులో ముఖ్యంగా మూడు విధాలుగా ప్రమాదం జరుగుతుంది. 1. విపరీతమైన గాలులు, 2. కుండపోత వర్షం 3. ఉప్పెన

**విపరీతమైన గాలులు :**

తుఫానులో గంటకు 100 నుండి 300 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ఈ గాలి ధాటికి తట్టుకోలేని కట్టడాలు, టెలిఫోను స్తంభాలు, తీగలు, విద్యుత్ లైన్లు టవర్లు, గుడిసెలు, పెంకుటిళ్ళు, చెట్లు, కోళ్ళ షెడ్లు, కొబ్బరి, అరటి తోటలు మొదలైనవి దెబ్బతింటాయి.

**కుండపోత వర్షం :**

తుఫాను వున్నంత కొద్ది పాటి సమయంలో (2-3) రోజులు) భారీ వర్షం పడ్తుంది. మామూలుగా సంవత్సరము అంతా కురిసే మొత్తం వర్షానికి 5-6 రెట్లు ఎక్కువ వర్షం కురిస్తుంది. దీని వలనే కాకుండా విపరీతమైన గాలితో కూడిన వర్షం పడినప్పుడు నష్టం ఇంకా ఎక్కువగా వుంటుంది. ఇంత భారీ వర్షంతో వచ్చిన నీరు వరదగా మారి, పంటలను, లోతట్టు ప్రాంతాలను ముంచివేస్తుంది. వరదనీరు ఎత్తు ప్రదేశం నుండి పల్లానికి పారుతూ దారిలో వచ్చిన కట్టడాల బలాన్ని బలహీన పరుస్తుంది. పునాదులు దెబ్బతినవచ్చును, చెట్లు పడిపోతాయి. పంటలకు నష్టం జరుగుతుంది.

**ఉప్పెన :**

తుఫానులో ప్రత్యేకంగా ఎక్కువగా హాని కలిగించేది ఉప్పెన. తుఫానులో గాలులు, గుండ్రంగా అల్పపీడనం చుట్టూ అపసవ్యంగా తిరుగుతాయి. అల్పపీడన కేంద్రం చుట్టూ తిరుగుతున్న ఈ గాలుల ప్రభావం వలన సముద్రంపై తట్టుపైకి లెగుస్తుంది. "పెద్ద అలలు" తుఫాను పయనిస్తున్న వేగంతో వస్తాయి. వీటి ఎత్తు 3-7 మీటర్ల వుంటుంది. దీని వలన కెరటాలు నేల మీదకు 10-25 కిలో మీటర్ల దూరం వరకు వెళ్తాయి. దానికి వున్న శక్తి వలన దారిలో వచ్చిన వాటన్నింటినీ ధ్వంసం చేస్తాయి. మొదటి కెరటం నీళ్ళు చేరవలసిన

దూరం చేరుకున్నాక తిరిగి సముద్రం వైపు వెళ్లడం జరుగుతుంది. దానికి వెనక వచ్చే కెరటం ఆ నీళ్ళను మళ్ళీ ముందుకు తోస్తుంది. ఈ పరిస్థితి వలన నీళ్ళ అడుగు భాగం ఒక వైపు (సముద్రం వైపు) పై భాగం ఇంకోవైపు జగరడం వలన ఎక్కువ విధ్వంసం జరుగుతుంది. ఉప్పెనలో చిక్కుకున్న మనుష్యులు చనిపోతారు లేదా తీవ్ర గాయాలకు గురైతారు. బలహీనమైన ఇళ్ళు కొట్టుకునోతూ చిన్నా భిన్నం అవుతాయి.

### తుఫాను వల్ల జరిగే నష్టాలు

జన, పశుసంపదలకు ప్రాణనష్టం, గాయాలు తగలడం, కాలుష్యం వలన అనేక విధాల రోగాలు కలిగే అవకాశాలు, శుద్ధమైన నీరు లభ్యం కాకుండా పోవడం జరుగుతాయి. బాధితులకు వుండడానికి ఇళ్ళు ఉండవు. తినడానికి తిండి వుండదు. వృత్తులు చేసుకొని బ్రతికే వాళ్ళకు జీవనోపాధులు పోతాయి. వ్యాపారం దెబ్బతింటుంది. రాకపోకలు స్తంభించిపోతాయి. పిల్లల చదువులు సాగవు (స్కూలు బిల్డింగులు దెబ్బ తినడం వలన) కూలీలకు పని వుండదు. రైతులకు పంట నష్టం ఆదాయం నష్టం.

| ఎవరు నష్టానికి గురవుతారు | ఏవి నష్టానికి గురవుతాయి |
|---|---|
| వృద్ధులు, వికలాంగులు | పశువులు |
| పిల్లలు, గర్భిణీ స్త్రీలు | ఇంటిలో విలువైన వస్తువులు |
| జబ్బు పడ్డ వాళ్ళు | ఇళ్ళు, వలలు, ఎండు చేపనిల్వలు |
| సముద్రానికి దగ్గర నివసిస్తున్న కుటుంబాలు | మోటారు పంపులు, ఇతర సదుపాయాలు |
| పూరిళ్ళల్లో ఉంటున్న కుటుంబాలు | మగ్గాలు, ఇతర ఆస్తులు |
| సముద్రంలోకి వెళ్ళిన బెస్తవారు | పంటలు, పండ్ల చెట్లు, తోటలు |
| రొయ్య విత్తనం మరియు రైతులు | గ్రామ మంచినీటి వనరులు |

### హెచ్చరిక

తుఫాను గురించి సమాచారం మనకు తుఫాను హెచ్చరిక కేంద్రం.... విశాఖపట్టణం నుండి వస్తుంది. అక్కడ రాడార్ ద్వారా, సాటిలైట్ ద్వారా సేకరించిన సమాచారాన్ని పరిశీలించి, అర్థం చేసుకున్న తర్వాత అవసరం వున్న వాళ్ళకు హెచ్చరిక రూపంగా వైర్‌లెస్ ద్వారా, టెలిఫోన్ మరియు ఫాక్స్ ద్వారా అందజేస్తారు. వాతావరణ విభాగం వద్దనునన్న రాడార్ల ద్వారా తీరాన్ని తాకటానికి 48 గంటలకు ముందుగా తుఫానును గుర్తించవచ్చును. ఆ సమయంలో ప్రథమ హెచ్చరిక జారీ చేస్తారు. ఆ తరువాత దానిలో మార్పులను జాగ్రత్తగా పరిశీలిస్తూనే తరచు హెచ్చరికలు జారీ చేస్తారు.



### హెచ్చరికలో వున్న వివరాలు

హెచ్చరికలు రెండు రకాలుగా ఉంటుంది.

***అలర్ట్ :*** దీని అర్థం తుఫాను సముద్రంలో ప్రారంభం అవుతుంది. అది తీరానికి చాలా దూరంలో వున్నదని తీర ప్రాంతం తాకడానికి కనీసం 48 గంటల సమయం ఉంటుంది. (అంటే రెండు రోజులు) ఈ హెచ్చరిక ముఖ్యంగా ప్రభుత్వ సిబ్బంది వారి బాధ్యతలను చేపట్టడానికి, తగిన ముందస్తు చర్యల గురించి స్పందింపచేయటానికి. రోజుకి నాలుగు సార్లు హైదరాబాదుకు, అన్ని జిల్లా కలెక్టరు ఆఫీసులకు సమాచారం పంపుతారు.

***సైక్లోన్ వార్నింగ్ :*** తుఫాను ఇంకో 2 రోజుల్లో తీర ప్రాంత తాకుతుందనగ ప్రతి మూడ గంటలకు ఈ హెచ్చరికను ఇస్తారు. వీటినే "సైక్లోను వార్నింగ్ బుల్లెటిన్లు" అంటారు. (క్రమవారిగా నంబర్లు ఇస్తూ వుంటారు) ఇందులో ముఖ్య సమాచారం ఈ దిగువ ప్రకారంగా ఉంటుంది.

**తుఫాను - హెచ్చరికలు**

| Type/ Msg | Origin CWC | Location | Dir | Crossing |
|---|---|---|---|---|
| Alert 2 | 1700-5/11 | 16N 86E-350km Se Vsp 143h 5/11 | West | Ong-Vsp 6th night |
| Alert 3 | 2030-5/11 | 16N 86E-350km SeVsp 1730h 5/11 | West | -do- |
| CWB 1 | 2230-5/11 | 16N 85.5E-300km Se Vsp 2030h 3/11 | West | -do- |
| CWB2 | 0600-6/11 1100 | 16N 84.5 E-250km Se Kkn 0230h 6/11 | West | Ong- Vsp 7th morning |
| CWB5 | 1200-6/11 1500 | 16N 84E-200km SeKkn 0830h 6/11 | West | -do- |
| CWB 3-4 | 1500-6/11 | 16.4N 83E-120km SeKkn 14.30h 6/11 | WNW | Mcp-Vsp 6th might |
| CWB5 | 18.30-6/11 | 16.3N 82.7E-100km Se Kkn 17.30h 6/11 | West | Mcp-Vsp 6th might/7th Morn |
| CWB6 | 00.30`7/11 | 50 Kms SW - Kkn- 2330 h 6/11 | WNW | Crossed of kakinada |

ఈ పైన ఇచ్చిన సమాచారం, రాడార్స్ సాటిలైట్ నుండి సేకరించిన వివరాలను పరిశీలించిన తర్వాతనే ఇవ్వగలరు. ఈ పనికి సుమారు రెండున్నర గంటలు పడుతుంది. కాని ఈ సంకేతం జిల్లా కార్యాలయం నుండి మండలానికి చేరడానికి 1 గంట సమయం పట్టవచ్చును. (జిల్లా కార్యాలయంలో కలెక్టరు గారు హెచ్చరికను చూసిన తరువాత మండలానికి పంపడం జరుగుతుంది)

ఆ తర్వాత మండలంలో వున్న గ్రామాలకు అందజేయబడుతుంది. గ్రామానికి చేరే సరికి ఇంకొక గంటైనా పట్టవచ్చును.

అందుకని తుఫాను హెచ్చరిక కేంద్రం విశాఖపట్నం హెచ్చరికల్ని ఎ.ఐ.ఆర్. ద్వారా, దూరదర్శన్.టి.వి. ద్వారా కూడా ప్రసారం చేస్తారు. తీర ప్రాంతం దగ్గరకు వచ్చాక ఎ ఐ.ఆర్‌లో ప్రసారాన్ని ప్రతి గంట గంటకు ఇస్తూ వుంటారు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా మంది ప్రజలు రేడియో ద్వారా హెచ్చరికలు విన్నారు. కాని తుఫాను గురించి పూర్తి అవగాహన లేమి వలనను అశ్రద్ధతోను సుమారు 1077 మంది ప్రాణాలు కోల్పోయారు. (1996 నవంబర్ తుఫానులో)

ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించుకోవాలంటే తుఫాను తీర ప్రాంతం తాకే ముందు జాగ్రత్త చర్యలు పూర్తి చేసుకోవాలి. దీనికి ఆ గ్రామ జనాభా, విస్తీర్ణంను ఇతర భౌగోళిక పరిస్థితిని బట్టి. ఎక్కువ మందిని సురక్షితమైన షెల్టర్లకు తరలించడానికి ఇతర జాగ్రత్త చర్యలు పూర్తి చేసేందుకు సమయం 5-6 గంటల నుండి 8-10 గంటల వరకు అవసరం వుండవచ్చును. తుఫాను వేగం సుమారు గంటకు 15-20 కి మీటర్లు ఉండవచ్చును.

ప్రజలను తరలించిన తర్వాత తుఫాను దిశమారి ఆ ప్రాంతం (మండలం/ గ్రామం) తాకకపోతే అది అనవసరపు శ్రమగా అనిపిస్తుంది. ఈ నిర్ణయం తీసుకోవడం సున్నితమైన పని కాబట్టి మన తరలింపు చర్యలు వీలైనంత వరకూ తక్కువ సమయం పట్టేలా వుండాలి. ప్రజలలో ఈ విషయంపై పూర్తి అవగాహనం వున్నప్పుడు తక్కువ సమయంలో ఈ పనిని వాళ్ళ సహకారంతో పూర్తి చేసుకోవచ్చును.



గ్రామంలో తరలింపుకు అవసరమైన వాహనాలు - బళ్ళు, ట్రాక్టర్లు, బస్సులు, లారీలు అందుబాటులో వుంటే ఇది సాధ్యం అవుతుంది. గ్రామంలో వున్న వాహన సౌకర్యాల వలన తుఫానుకు గురి అయ్యే ప్రధమ ప్రాంతం నుండి ప్రజలను తరలించే పనిని మొదలు పెట్టవచ్చును. ప్రజలు సూచనలను అర్థం చేసుకుని గ్రామంలో నియమించబడ్డ స్థలానికి వెళ్ళాలి. ఈ పనిలో ప్రజల సహకారం, వారి స్పందన అత్యవసరం. ఈ కార్యక్రమం అందరికీ తెలిసి వుండాలి. ఇది క్రమశిక్షణ వలన సాధ్యం అవుతుంది.

## ఉపగ్రహం ద్వారా హెచ్చరికలు

తుఫాను హెచ్చరికలు ఆలస్యంగా చేరుతున్నాయి. అన్న అభిప్రాయం అందరిలోను బలంగా ఉన్నందు వలన హెచ్చరిక డిపార్టుమెంట్ వారు, ఒక కొత్త సాధనాన్ని ప్రవేశ పెట్టారు. అందులో ముఖ్యంగా ఉన్న భాగాలు :

- మద్రాసులో ఉన్న హెచ్చరిక కేంద్రము జిల్లా కోడ్ ప్రకారంగా హెచ్చరికను తెలుగులో తయారు చేయడం.
- చెన్నై పట్టణంలో ఉన్న సెట్ మీద, సి.బ్యాండ్ ద్వారా సాటిలైట్‌కు హెచ్చరికను పంపించడం.
- సాటిలైట్ ద్వారా ఆ హెచ్చరికను ఎస్.బ్యాంబ్‌లో చేరవలసిన గమ్యానికి పంపించడం.
- ఆ గమ్య స్థానంకు రిసీవర్ ద్వారా తెలుగులో నెమ్మదిగా ప్రచారం అవుతుంది.

## తుఫానుకు ముందు, జరుగుతున్నప్పుడు, ఆ తర్వాత తీసుకోవలసిన చర్యలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరచు తుఫానులు, వరదలకు గురి అవుతున్నది. సుదీర్ఘమైన సముద్రతీరం వున్నందువల్లనూ, కృష్ణా, గోదావరి, తుంగభద్ర, నాగావళి, పెన్న వంటి నదులతోపాటు, వంకలు, చెరువులు, చెలమలు అనేకంగా ఇక్కడ వున్నందు వలన తరచుగా మన రాష్ట్రం ఈ విపత్తునలు ఎదుర్కోవలసి వస్తున్నది. వర్షాకాలంలో, తుఫాను సమయాల్లో, భరీ వర్షాలకు నదులు, చెరువుల తరచుపొంగి, ప్రవహిస్తుంటాయి. ఒక్కొక్కొప్పుడు గ్రామాలకు గ్రామాలే వరద నీటిలో మునిపోయి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం మాత్రమేగాక ఆస్థినష్టం కూడా జరుగుతూ వుంటుంది.

## తుఫాను రావడానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు

అందువల్ల తుఫాను సమయాల్లో గ్రామ ప్రజలు ముఖ్యంగా

కోస్తాతీరం వెంబడివున్న గ్రామాల్లో ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. తుఫాను రాక ముందు ఏ ఏ చర్యలు తీసుకోవాలో, తుఫాను వస్తున్నప్పుడు ఏ విధంగా తమను తాము రక్షించుకోవడానికి జాగ్రత్తపడాలో ఇక్కడ వివరించడం జరిగింది.

- గృహాలు తనిఖీ చేయండి. అవసరమైన చోట్ల సిమెంటు వేయడం ద్వారా వదులుగా వున్న పెంకులను గట్టి చేయడం. తలుపులు, కిటికీలను మరమ్మత్తు చేయండి.
- ఇంటి చుట్టుప్రక్కల ప్రాంతాలను పరిశీలించండి. ఎండిపోయిన లేక ఎండిపోతున్న చెట్లను తొలగించడండి. వనికి రాని సామానులు, విడి ఇటుకలు, చెత్త డబ్బాలు సైన్‌బోర్డులను కదలకుండా చేయండి.
- చెక్కబోర్డులను సిద్ధంగా ఉంచుకోండి, వాటికి గాజు కిటికీలకు అడ్డు పెట్టవచ్చును.
- కిరోసినుతో నింపిన హరికెను లాంతరు, ఫ్లాష్‌లైటు, తగినన్ని డ్రైసెల్స్ ఉంచుకోండి.
- శిథిలమైన భవనాలను తప్పకుండా పడగొట్టండి/వదిలేయండి.
- మీ రేడియో సెట్లను పూర్తిగా సర్వీసు చేసి ఉంచుకోండి, ట్రాన్సిస్టర్లకు బ్యాటరీలను సిద్ధంగా ఉంచుకోండి.

### తుఫాను వచ్చినప్పుడు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు

- పై అంతస్థులలో ఉండకండి. ఒకటవ అంతస్తులో వున్నవారు కూడా కింద అంతస్థులో ఉండటం మంచిది. తలుపులు కిటికీలు, ద్వారా బంధాలన్నింటిని గట్టిగా కట్టి అడ్డంకులను పెట్టి ఉంచండి.
- సక్రమంగా మూత పెట్టి ఉంచిన ప్రాతలలో అదనంగా త్రాగే నీటిని నిలువ ఉంచుకోండి.
- పిల్లలకు పెద్దలకు కనీసం వారం రోజుల పాటు సరిపోగల తిండి, నిత్యావసర వస్తువులు, కిరాణా సామగ్రిని నిల్వ ఉంచుకోండి. తేలికగా వండుకోగల పదార్థాలను ఉంచుకొనుట మంచిది.
- చేతిలాంతర్లు, కిరోసిన్ నూనె, కొవ్వొత్తులు, డ్రైసెల్సు తోపాటు లార్చిలైట్లు ఉంచుకోండి.
- చెట్లు శిథిలమైన గృహాలు, గట్టిలేని పాతగృహాలు, అపాయకరమైన కట్టడాల క్రింద ఉండకండి.
- తుఫాను ఉన్నప్పుడు బయటతిరగకండి.
- రేడియో ప్రసారాలు, వాతావరణ పరిస్థితి సూచనలను వింటూ ఉండండి. పుకార్లను నమ్మకండి. మీరు రేడియోలో విన్న, నమ్మదగిన సమాచారాన్ని మాత్రమే ఇతరులకు తెలియజేయండి.
- పశువులను తగినంత ముందుగా పల్లపు స్థలాల నుండి వెంటనే తరలించి వేయాలి.
- సురక్షిత ప్రదేశాలలో నావలను, పడవలను, కట్టి ఉంచండి.
- ఇంటిలోను ఫర్నిచరు, పనిముట్లు, స్టీలుబ్యారెళ్ళు, కిరోసిను డబ్బాలు, తోటపనిముట్లు ఇతర వస్తువులను సురక్షిత ప్రదేశాలలో ఉంచండి.
- తుఫాను పెనుగాలులకు ఇల్లు భద్రంగా ఉండదని, దాని పునాదిగాని పై కప్పుగాని తగినంత గట్టిగాలేదని భావించినట్లయితే, లేదా ఇల్లు పల్లపు ప్రాంతంలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతానికి మారండి.
- మీ స్థలం మీద తుఫాను నేరుగా కేంద్రీకృతమై ఉన్నట్లయితే పెనుగాలులు తగ్గిపోయి అరగంటలేక అంతకు ఎక్కువ కాలం పాటు వర్షం కూడా ఉండదు. ఈ సమయంలో సురక్షిత ప్రదేశంలో ఉండండి. అయితే పెనుగాలులు తరచుగా అతి ఎక్కువ వేగంతో కూడి ఎదురుదిక్కు నుండి హఠాత్తుగా తిరిగి వస్తాయి కాబట్టి జాగ్రత్త వహించాలి.
- ఎట్టి పరిస్థితిలోనైనా కలత చెందకుండా ఉండండి. మీరు ఓపిక, ధైర్యాన్ని కలిగివున్నట్లయితే ఇతరులు కూడా నిబ్బరంగా ఉంటారు.

### అధికారవర్గాలు ప్రజలను ఖాళీ చేసి వెళ్లవలసినదిగా సలహా ఇచ్చినప్పుడు ఈ క్రింద సూత్రాలను పాటించండి.

- మీ ప్రాంతాలలోని సక్రమమైన షెల్టరుగాని, లేక తరలింపు ప్రాంతానికి గాని వెళ్ళండి
- షెల్టరులో ఇన్‌ఛార్జి వ్యక్తి ఆదేశాలను పాటించంది.
- మీరు ఇళ్ళకు వెళ్ళ వచ్చునని తెలియజేసేంతవరకు షెల్టరులోనే వుండండి.
- అన్ని సమయాల్లోనూ నిశ్శబ్దంగా ఉండండి, సక్రమంగా ఆదేశాలను పాటించినట్లయితే వ్యక్తిగతమైన ప్రమాదం స్వల్పంగానే ఉంటుంది.

### తుఫాను వెలసిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు

- తెగిపోయిన విద్యుత్ తీగనుండి దూరంగా ఉండండి. విద్యుత్ తీగలు తగిలిన వ్యక్తిని రక్షించేటప్పుడు వీలుగా తీగలను తొలగించడానికి పొడికర్ర వంటి వస్తువులను వాడండి. తీగ వేలాడుతున్నట్లు కనిపిస్తే సంబంధించిన అధికార వర్గాలకు సమాచారాన్ని వెంటనే తెలియచేయండి.
- నడుస్తున్నప్పుడు లేక వాహనాన్ని నడుపుతున్నప్పుడు, అతి జాగ్రత్తగా ఉండండి. చెట్టు కాని దాని కొమ్మలుగాని విరిగిపడే అవకాశ మున్నది. భవనాలు వంతెనలు కూలిపోవచ్చు.
- అంటువ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి. ■

# నూతనముగా ఎన్నుకొనబడిన గ్రామపంచాయతీ సర్పంచులకు కొన్ని మార్గదర్శక సూత్రాలు

**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము 1994, మే 30-1994 నుండి అమలులోకి వచ్చినది. ఇందులో 278 సెక్షనులు (8) భాగములుగా స్థానిక ప్రభుత్వాలు అయిన గ్రామపంచాయతీ, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ పరిపాలన విధానం, నియమ నిబంధనలు రూపొందించబడినది. ఇందులో సెక్షన్ 3 నుండి 147 వరకు మరియు సెక్షను 263 గ్రామ పంచాయతీలకు వర్తిస్తాయి. చట్టములో రూపొందించిన ఈ సెక్షనుల ఆధారముగా నిబంధనలకు లోబడి ప్రజల భాగస్వామ్యముతో సుపరిపాలన, ప్రజా సంక్షేమ కార్యక్రమములు అమలు చేయు గురుతర బాధ్యత సర్పంచులపై గలదు.**

అందులో భాగంగా గౌరవ సర్పంచులు గ్రామపంచాయతీ పరిపాలన సవ్యముగా జరుగుటకు ఏ ఏ మాసములలో ఏ ఏ పనులు చేయాలి అనే విషయము సూచించటమైనది.

**జనవరి:**
- పన్నుల వసూలు కార్యక్రమాన్ని ముమ్మరముగా సాగించుట.
- సంతలు, రేవులు, బండ్లు, బస్సులు అలాగే కబేళ రుసుము స్థలాలను దుకాణాలు, చెట్ల ఫలదాయము మొదలైన వాటిని సంబంధించి రాబోవు సంవత్సరము కౌలు హక్కును వేలము నోటీసు ప్రకటించిన పిమ్మట వేలము వేయడం, అన్ని రకముల వేలములు పంచాయతీ విస్తరణాధికారి సమక్షములోనే జరుపవలెను.
- ప్రస్తుత సంవత్సర కౌలుదారులు ఎవరైనా ఏదైనా బాకీ పడినట్లైతే అట్టి బాకీని పూర్తిగా వసూలు చేయుట.
- బాకీ చెల్లించని వారిని కౌలు నుండి తొలగించి రుసుములు పంచాయతీ ద్వారా కాని తిరిగి వేలము వేయడము ద్వారా గానీ మార్చి నెల 31వ తేదీ నాటికి వసూలు చేయడము.
- అపాయకరమైన వృత్తి వ్యాపారుల జాబితాలు తయారుచేయడము.

**ఫిబ్రవరి:**
- పన్నులు చెల్లించని వారిపై జప్తు జరుపడానికి ప్రయత్నించడం.
- జప్తును ఆటంక పరిచే వారిపై ప్రాసిక్యూషన్ దాఖలు చేయడం.
- బాకీ పడిన కౌలుదారులపై పన్నులు కట్టని వారిపై సివిల్ దావాలు వేయించడం.
- రాబోవు సంవత్సరము కౌలు హక్కుల వేలము పాటలను పంచాయతీచే ఆమోదింపజేసి కౌలుదారుల నుండి నిర్ణయించిన డిపాజిట్‌లు వసూలు చేసి అగ్రిమెంట్లు వ్రాయించుకొనడం.
- వసూలు చేయడానికి వీలులేని పన్నుల జాబితా (తక్తా) తయారు చేసి అట్టి పన్నులు బకాయిపడిన వారికి పంచాయతీ ప్రాంతములో జప్తు చేయదగ్గ చరాస్థులు ఏమిలేవని నిర్ధారణ చేసుకొనుము.
- అపాయకరమైన వ్యాపారాలు నడిపే వారి నుండి ఫీజు వసూలు చేసి వారి లైసెన్సులు రెన్యూవల్ చేయడం.

**మార్చి:**
- పన్నుల వసూళ్ళను నూటికి నూరు పాళ్ళు, మొండి పద్దుల విషయమై ప్రాసిక్యూషన్ గాని సివిల్ దావా గానీ దాఖలు చేసి పన్నులు రాబట్టవలెను.
- ఏప్రిల్ నెలలో జరుగబోయే గ్రామసభకు ఏర్పాటు చేయడం.
- అభివృద్ధి పనులు నిర్వాహణను పూర్తి చేయడం
- ప్రభుత్వము నుండి రావలసిన గ్రాంట్లను పంచాయతీ ఖాతాకు జమ చేయించుకోడం.
- పంచాయతీ చెల్లించవలసిన అప్పుల తాలూకు వాయిదా సొమ్మును ట్రెజరీలో సరియైన పద్దుకు జమ చేయించడం.
- సంవత్సరాంతము వరకు గడువును గ్రాంట్లను పూర్తిగా వినియోగించుకోడం.

**ఏప్రిల్:**
- గత సంవత్సరపు లెక్కలను ముగించి ఈ సంవత్సరానికి కొత్త లెక్కలను ప్రారంభించడం.
- ఇంటిపన్ను డిమాండ్ తయారు చేయించడం.
- లైసెన్సు తీసుకోని వ్యాపారులపై ప్రాసిక్యూషన్ నోటీసులు అమలు జరపడం.
- అక్రమ నిర్మాణాల తనిఖీ చేసి జాబితాలను సరిచేయడం.
- పరిపాలనా నివేదికను తయారు చేయించడం.
- గ్రామసభ జరిపించడం.

**మే:**
- ఇంటి పన్ను డిమాండ్ బిల్లులు యజమానులకు అందజేయడం.
- లైసెన్సు పొందకుండా వ్యాపారాలు సాగిస్తున్న వారిపైన, మిల్లు యజమానుల పైన ప్రాసిక్యూషన్లు దాఖలు చేయించడం.
- పరిపాలనా నివేదికను పంచాయతీచే ఆమోదింపజేసి పంచాయతీ విస్తరణాధికారి గారికి పంపడం.

**జూన్:**
- అక్రమ నిర్మాణముల జాబితా పూర్తి చేసి వాటిలో అభ్యంతరకమైన వాటిని తొలగించడానికి మిగిలిన వాటి నుండి రుసుములు వసూలు చేయడానికి గ్రామపంచాయతీ ఆమోదం పొందటం.

**జులై:**
- అభివృద్ధి పనులకు పంచాయతీ మంజూరీ పొంది అంచనాలు తయారు చేయడానికిగాను తీర్మానముతో ప్రతిపాదనలు పంపుట.
- పంచాయతీ స్థలాలలోను పంచయాతీకి చెందని పోరంబోకు భూములలోను, చెరువు గట్లపై ఫలదాయము ఇచ్చే చెట్లను నాటించుము.
- చెరువులలో మంచి రకపు చేప విత్తనాలను వేయించడం.

**ఆగష్టు:**
- అభివృద్ధి పనులకు అంచనాలు స్వీకరించి పంచాయతీచే మంజూరీ చేయించడం.
- పనుల నిర్వహణకు టెండర్లు పిలవడం.

**సెప్టెంబర్:**
- పనులకు సంబంధించిన టెండర్లను సక్రమముగా పరిశీలించి పంచాయతీ ఆమోదము పొందడం.

**అక్టోబర్:**
- జరుగబోయే గ్రామసభకు ఏర్పాటు చేయటం.
- వర్క్ ఆర్డర్ జారీ చేయడం.

**నవంబర్:**
- ప్రభుత్వ ఆదేశములమేరకు ఇతర కార్యక్రమముల నిర్వహించడం.
- బడ్జెట్ అంచనాలు పంపటం.

**డిశెంబర్:**
- పంచాయతీకి కావలసిన పుస్తకములకు ఫారములకు ఇండెంట్లు పంపడం.
- పన్నులు వసూలు కార్యక్రమము ముమ్మరము చేయడం.

పైన చూపబడిన సూచనలను పాటించి గ్రామభివృద్ధికి సర్పంచులు కృషి చేయగలరని ఆశిద్దాం.

**- బి. లింబగిరిస్వామి, ఎస్.ఆర్.పి, సిడిపి&ఎ, అపార్డ్**

# పేదల ముంగిట్లో – ఉపాధి స్మార్ట్ బ్యాంకు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23 జిల్లాలు కలవు, హైదరాబాద్ నగరం మినహా మిగతా 22 జిల్లాలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల వల్ల లక్షలాది ఉపాధి కూలీలు, తమ జీవన వ్యవహార శైలి, జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుకొని సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందుచున్నారు. అంతేకాకుండా 2006 సం॥ క్రితం కరువు కోరల్లో చిక్కుకుని జీవనోపాధి పూట గడవక అర్ధాకలితో పిల్లలు అలమటిస్తూ పని చేద్దామన్నా పనులు దొరకక బాతాఖాని మాటలతో పుక్కిటి పురాణాలు వల్లిస్తూ అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తూ పేదవారు మరింత పేదవాడిగా డబ్బున్న బాబులు బడా బాబులుగా చలామణి అయ్యి ఆర్థిక వ్యవస్థ దెబ్బతినింది.**

వలసలతో, పని లభించక వలసల వల్ల పిల్లలొక చోట, తల్లి తండ్రులొక చోట, భార్యా భర్తలు ఒక చోట పొట్ట చేత బట్టుకుని సుదూర ప్రాంతాలకు వెళ్ళికల్లో గంజో త్రాగి జీవనాన్ని గడుపుచున్నారు. కొనుగోలు శక్తి లేక బక్క చిక్కిన పేదవాడు మరింత బలహీనుడుగా ఉండి ప్రభుత్వం చేపట్టే పథకాలు అవగాహన లేక తన కుటుంబాన్ని సరిగ్గా పోషించలేక అప్పుల పాలై బ్రతుకు నావ సాగించేవాడు.

ఈ తరుణంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిన పిదప గ్రామీణ ప్రాంతాలలో ఈ దిగువ చూపబడిన అంశాల వారీగా అభివృద్ధి సాధించడమయింది.

- నివాసం ఉన్నచోట ఉపాధి లభించుట
- ప్రతి వారం ఉపాధి డబ్బులు చెల్లించుట
- కుటుంబంలో ఉన్న వృద్ధులకు చిన్న పిల్లలకి భీమా రక్షణ కవచంగా ఉంటున్నది.
- పిల్లల చదువులకు ఎలాంటి ఆటంకము లేదు.
- రైతులు, సన్నకారు, చిన్నకారు రైతులు సమగ్ర వ్యవసాయ అభివృద్ధి పథకం వల్ల మట్టి కట్టలు పొలంలో రేగడి మన్ను వేసుకునే సదుపాయం ఉంది.

జిల్లాలలో వందల లక్షలాది రూపాయలు ఉపాధి కూలీలకు సొమ్ము చేరవేస్తున్నప్పుడు (పంపిణీ) ప్రభుత్వం అత్యంత శ్రద్ధవహించి "అవినీతి రహిత పతకంగా" ఉండాలనే సదుద్దేశంతో భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా పేరుపొందిన వరంగల్ జిల్లా, రఘునాథపల్లి మండలంలో 'స్మార్టు కార్టు" విధానాన్ని ప్రవేశ పెట్టినారు.

స్మార్టు కార్డు - గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కల్పతరువుగా బడుగుల బ్యాంకుగా, పేదోడి పని ముట్టుగా వాడకంలోకి వచ్చింది.

### ఏయే పథకాల క్రింద డబ్బుల పంపిణీ చేస్తారు

- వృద్ధాప్య పింఛనుదారులు
- వికలాంగులు
- ఉపాధి డబ్బులు
- వితంతువులు
- చేనేత కార్మికులు
- ఇతర ప్రభుత్వ శాఖలు ప్రవేశ పెట్టే పరిస్థితులను బట్టి.

వరంగల్ జిల్లాలో రఘునాథపల్లి మండలంలో గత 2006 సంవత్సరం నండి పలు ప్రభుత్వ పథకాలు సఫలీకృతం చేయడానికి రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు పథకాల ప్రయోగశాలగా మార్చినారు.

### వ్యవస్థ రూపొందిందిలా

స్మార్టు కార్టులను తయారు చేసేందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ముంబాయిలోని జిరోమాస్ సంస్థను ఆహ్వానించింది. ఈ మేరకు ఆ సంస్థకు ఒక్కో స్మార్టు కార్డుకు రూ. 100 చొప్పున చెల్లిస్తుంది. ఇందుకు స్థానిక స్పెషల్ అధికారి ఎంపిడివో సారథ్యం వహించి ఎంపిపి, జడ్‌పిటిసి సభ్యులు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత ఏడాది డిశంబర్ 13 నుంచి మండల వ్యాప్తంగా గ్రామాల్లో చాటింపు.

### స్మార్టు కార్డు తయారీ ఇలా

కలెక్టర్ ఇచ్చిన మంజూరు పత్రం ఆధారంగా పింఛన్ దారులకు జాబ్ కార్డులు, మస్టర్ల ఆధారంగా ఉపాధి కూలీలను గుర్తించి ఫొటోలను దీంతో పాటు లబ్ధిదారుల రెండు చేతుల్లోని ఐదు వేళ్లను కూడా ఫొటో తీస్తారు. అనంతరం లబ్ధిదారులని బయోడేటాతో పాటు ఫొటో, చేతి వేళ్ల ఫొటోలను వారి వద్దనున్న లాప్‌టాప్‌లో పొందు పరుస్తారు. ఈ పొందు పరిచిన వివరాల సాఫ్ట్‌వేరును జోరోమాస్ సంస్థ తన ప్రధాన కార్యాలయమైన ముంబాయికి పంపిస్తుంది. ఆ సంస్థ నాలుగు రోజుల్లో లబ్ధిదారుల వివరాలతో కూడిన స్మార్ట్ కార్డులను ముద్రించి వెంటనే హైద్రాబాద్ వరంగల్‌లోని వారి బ్రాంచి కార్యాలయానికి పంపిస్తారు. మండల సమాఖ్య గ్రామాఖ్య సంఘాల ద్వారా లబ్ధిదారులకు అప్పగిస్తారు.

### మండల, గ్రామ సమాఖ్యల పాత్ర

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి నేతృత్వంలో జరుతున్న ఈ ప్రక్రియను స్వీకరించిన యూటీఐ బ్యాంకు మండల సమాఖ్య గ్రామ సమాఖ్యలకు

సమాచారం పంపించి ఆయా స్వయం సహాయక సంఘాలలో పదోతరగతి చదివిన ఒక్కో మహిళ (వీఓ) ను ఎంపిక చేస్తారు. కొంత మంది విఓలను యూటీఐ బ్యాంకు గుర్తించి స్మార్ట్ కార్డులు పొందిన పంఛనుదారులకు ఉపాధి కూలీలను నగదు ను పంపిణీ చేసే బాధ్యతను అప్పగిస్తుంది. ఇందుకు ఆ బ్యాంకు ఒక్క వీఓకు వెయ్యి రూపాయల వేతనంలో పాటు పంపిణీ చేసిన మొత్తం పై 0.05 శాతం కమీషన్ కూడా ఇస్తారు.

### లబ్ధిదారులకు డబ్బుల చేరే విధానమిదీ

ప్రభుత్వం పింఛనుదార్లకు ఉపాధి హామీ పథకం కూలీలకు విడుదల చేసిన నిధుల్ని జిల్లాలోని సంబంధిత శాఖల ద్వారా యూటిఎఐప్ బ్యాంకులో వేస్తుంది. అప్పటికే ఆ బ్యాంకులో జీరోమాస్ రూపొందించిన పింఛనుదారులు, ఉపాధి కార్మికుల స్మార్ట్‌కార్డుల వివరాలు ఆ బ్యాంకులో ఉండటంతో పాటు ప్రతి సారి లబ్ధిదారులకు కేటాయించిన డబ్బుల వివరాల జాబితాను యూటీఐ బ్యాంకుకు ప్రభుత్వ అధికారులు పంపిస్తారు. అట్టి మొత్తాలను ఆయా లబ్ధిదారుల ఖాతాల్లో, వేసి ఆ బ్యాంకు ఆన్‌లైన్‌లో పెడుతారు. వెంటనే డబ్బులను ఆయా గ్రామాల్లో నియమితులైన వీఓలను యూటీఐ అప్పగించి రసీదు తీసుకుని పంపిణీకి శ్రీకారం చుడతారు.

### కట్టుదిట్టమైన డబ్బులు పంపిణీ

యూటీఐ బ్యాంకు ఎస్.బి.ఐ., ప్రభుత్వం నియమించిన బ్యాంకులు లబ్ధిదారులకు నగదును ముట్టజేప్పేందుకు పకడ్బందిగా యంత్ర పరికరాలను రూపొందించింది.

**క్యాష్ కౌంటింగ్ మిషన్ :** లబ్ధిదారుల వద్దనున్న స్మార్ట్‌కార్డులను పరిశీలిస్తుంది.

**పింగర్ ప్రింటర్ స్కానర్ :** ఈ పరికరంలో లబ్ధిదారుల వేలిముద్రలను సూచిస్తుంది.

**మొబైల్ సెల్ :** నోకియా కంపెనీకి చెందిన 6131 మోడల్ సెల్‌కు యూటీఐ బ్యాంకు ప్రభుత్వం నియమించిన బ్యాంకులు ఆన్‌లైన్ కనెక్షన్ ఉంటుంది. లబ్ధిదారుల వద్దనున్న జాబ్ కార్డును ఈ మొబైల్ సెల్ మీద పెడితే డబ్బుల మొత్తాన్ని చూపుతుంది. ఆ వెంటనే వీవో లబ్ధిదారునికి నగదును ముట్టజెప్పి తీసుకుంటుంది.

### ప్రింటర్ మిషన్

డబ్బులు తాకగానె ఈ ప్రింటర్ మిషన్ నుంచి రెండు పేసిప్‌లు వస్తాయి. ఇందులో ఒకటి లబ్ధిదారుని వద్ద మరొకటి వీవో వద్ద ఉంటుంది. రశీదుల్ని, రికార్డుల్ని యూటీఐ ప్రభుత్వం నియమించిన బ్యాంకులో ఎప్పటికప్పుడు స్వాధీనం చేసుకుని సరిచూసుకుంటుంది.

### ప్రయోగశాలగా రఘూనాథ పల్లి

పింఛను డబ్బుల్ని పంఫిణీ చేసేందుకు రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా రఘునాథపల్లి మండలాన్ని పైలట్ మండలంగా తీసుకుని ఈ స్మార్ట్ కార్డుల ప్రక్రియను చేపట్టారు. ఈ దశలోనే జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు కూడా ఈ స్మార్ట్ కార్డు ప్రక్రియను ఇదే మండలంలోని నిడిగొండ నుంచి గత నెల శ్రీకారం చుట్టారు. ఈ ప్రక్రియను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి జైరాం రమేష్, ఎస్ఐఎస్‌జీ అధికారులు, ఐఎఫ్ఎన్ అధికారి గాయిత్రీ కాలియా, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో పొండే అధికారులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నీటి యాజమాన్య సంస్థలు పిడీలు, ఎంపిడివోలు సందర్శించి స్మార్ట్ కార్డుల వినియోగాన్ని పరిశీలించారు.

### స్మార్ట్‌కార్డ్ ప్రయోజనాలివి

- పింఛన్‌దారులకు, ఉపాధి కూలీలకు త్వరితగతిన, డబ్బులు అందుతాయి.
- వృద్ధులకు, వికలాంగులకు ఇళ్లకు వచ్చి పింఛను ఇస్తారు.
- అక్రమాలకు తావుండదు.
- లబ్ధిదారులు అదే గ్రామంలో ఏ సమయంలోనైనా డబ్బులు తీసుకునే వెసులుబాటు వచ్చింది.
- మండల పరిధిలో ఏ గ్రామానికైనా వెళ్లి లబ్ధిదారులు డబ్బుల్ని తీసుకునే వీలుంది.
- గ్రామాలలో ఈ స్మార్ట్‌కార్డులు గ్రామీణులకు ఏటిఎం కార్డులుగా పనిచేస్తాయి.

### ఇబ్బందులివి

- ఈ కార్డులు పట్టణాల్లో చెల్లవు.
- ప్రైవేటు సంస్థల్లో ఈ అవకాశం లేదు.
- వివిధ బ్యాంకులకు సంబంధించిన ఏటీఎంలలో ఈ బయో మెట్రిక్ వేలిముద్రల పద్ధతి లేకపోవటం వల్ల ఈ లబ్ధిదారులకు ఏటిఎం వసతి అందుబాటులోకి రాదు.
- లబ్ధిదారులు ఈ స్మార్ట్‌కార్డుల ద్వారా డిపాజిట్ చేసే అవకాశాలు లేవు.
- ఈ స్మార్ట్‌కార్డుల ప్రక్రియ బాగానే ఉన్నా లబ్ధిదారులకంటే డబ్బంతా ఎలాంటి షూరిటీ ఇవ్వని వీఓ వద్ద పెట్టడం అభద్రతకు తావిస్తోంది.

వరంగల్ జిల్లాలోని 50 మండలాల్లో ఈ విధానం అమల్లో ఉంది. మిగతా మండలాల్లో కూడా స్మార్ట్ కార్డు విధానాన్ని ప్రవేశపెట్టి కష్టించి సంపాదించిన సొమ్ము కడవరకు పేదవాడికి చెందాలనే ఆశయ దిశగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ప్రవేశపెట్టి పేదవాడికి న్యాయం చేయవల్సిన సమయం అసన్నమైంది. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని ఆశిద్దాం.

**- మిట్టకోల చంద్రమౌళి, ఎం.పి.డి.ఒ.**
**హన్మకొండ, వరంగల్ జిల్లా**

# జీవ వైవిధ్య చట్టం - నియమావళి దాని వినియోగం

**ప్రాజెక్టు వివరణ :- జాతీయ జీవ వైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ) ప్రస్తుతం అంతర్జాతీయ పర్యావరణ కార్యక్రమం (యు.ఎన్.ఇ.పి.) ప్రపంచ పర్యావరణ సౌలభ్యం (జిఇఎఫ్) కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ (ఎం.ఓ.ఇ.ఎఫ్) మద్దతుతో ఎబిఎస్ పై ప్రప్రథమ జి.ఇ.ఎఫ్ జాతీయ ప్రాజెక్టును అమలు పరస్తున్నది. ప్రయోజనాలను నిర్ధారించేందుకు సముచిత పరిశోధన పద్ధతులను వినియోగిస్తూ స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో వున్న జీవ వనరులు ఆర్థిక విలువను మదింపు చేసి పరిమాణాన్ని నిర్ణయించడం ప్రాజెక్టు ఉద్దేశ్యంగా ఉంది. ఇది 2002, జీవ వైవిధ్య చట్టం 2004, దాని నియమావళిని చక్కగా అమలు పర్చడంలోను సంరక్షణ కార్యచరణను ప్రాధాన్యీకీకరించడం పై జాతీయ నిర్ణయకర్తల అవగాహనకు దోహదపడుతుంది.**

మూడు సంవత్సరాల ప్రాజెక్టు కాల పరిమితి కాలంలో ఎంపిక చేసిన రాష్ట్రాల వద్ద ఎబిఎస్ సామర్ధ్యంతో జీవ వైవిధ్యంపై ఒక డేటాబేస్‌ను అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఇది జీవ వైవిధ్య సామర్ధ్యంపై అవగాహన చేసుకోవడంలోను, అన్ని స్థాయిలలో చక్కటి సంప్రదింపుల నైపుణ్యాలకు వీలు కల్పించడంలోను దోహదపడుతుంది. ఏబిఎస్ నిభంధనలపై విధానం, నియంత్రణా ప్రణాళికలకు, జాతీయ, రాష్ట్ర స్థాయిలలో జీవ వైవిధ్య నిధుల వృద్ధి, బలోపేతానికి తగిన అనుసంధానలను, వినూత్న ఆర్థిక సమీకరణ యంత్రంగాలను అభివృద్ధి పర్చడం జరుగుతంది. చట్టంలోని ఎబిఎస్ అంశాలన్ని బలోపేతం చేయడానికి ఎబిఎస్‌తో వ్యవహరించే కార్యక్రమాలలో ప్రజా అవగాహన బాగాస్వామ్యాని, ప్రజలు, ఎన్‌జిఓలు, ప్రవేటు రంగం భాగస్వామ్యం కోసం రాష్ట్ర స్థాయి వేదికలను ఏర్పాటు చేయడాన్ని అభివృద్ధి చేయడమవుంతుంది.

ఇది చట్టంలోని ఎబిఎస్ నిబంధనలను అమలు పర్చడంలో భాగస్వామ్యుల ప్రమేయాన్ని కలిగి వుండేలా చూడడంతో పాటుగా కార్యకలాపాలను చక్కగా సమన్వయ పర్చడంలో దోహదపడుతుంది.

### ప్రాజెక్టును అమలు పరుస్తున్న రాష్ట్రాలు

రాష్ట్రాలలో గల జీవావరణ ప్రాముఖ్యత ఆధారంగా ప్రాజెక్టు స్థలాలను ఏంపిక చేయడమయింది. ప్రాజెక్టును అమలు పరుస్తున్న రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, మరియు పశ్చిమ బెంగాల్.

### ప్రాజెక్టును అమలు పరుస్తున్న సంస్థలు

బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడు స్టడీస్ మరియు ప్రపంచ పర్యావరణ సౌలభ్యం వంటి భాగస్వామ్య ఏజెన్సీలతో ఐదు రాష్ట్రాల జీవ వైవిధ్య మండళ్ళ సహకారంతో ఎన్‌బిఏ ప్రాజెక్టును అమలు పరుస్తుంది.

### ప్రాజెక్టులోని అంశాలు, కార్యకలాపాలు

**అంశం 1:-** అడవి, వ్యవసాయ, మాగాణీ భూములు వంటి ఎంపిక చేసిన జీవావరణ వ్యవస్థలతో ఎబిఎస్, వాటి విలువ మదింపు కోసం కలిగివున్న సామర్ధ్యంతో గుర్తించడం

**కార్యకలాపాలు :-**

- ఎబిఎస్ కోసం కలిగివున్న సామర్థ్యంతో అడవి, వ్యవసాయం, మాగాణీ భూమి జీవావరణ వ్యవస్థలలో జీవ వైవిధ్య విలువను మదింపు చేయడం కోసం ప్రమాణీకరించిన ఆర్థిక విలువ మదింపు విధానాలను అభివృద్ధి పర్చడం.
- విలువ మదింపు పరిశోధనా పద్ధతి అవగాహన చేసుకోవడం దానిని విధాన నిర్ణయంలో ఉపయోగించడం పైన జాతీయ, రాష్ట్రస్థాయి వర్కుషాపులు నిర్వహించడం
- ఎబిఎస్ అనుమతులపై నిర్ణయించడంలో ఆర్థిక విలువ మదింపును ఉపయోగించడంపైన పరిశోధనా పద్ధతి మార్గదర్శకాన్ని అభివృద్ధి పర్చడం.

- ఎబిఎస్ ఒప్పందాలను ఖరారు చేయడంలో ఆర్థిక విలువ మదింపు సమాచారం వుండే డేటాబేస్‌ను ఏర్పరచడం.

**అంశం 2:-** జీవ వైవిధ్య చట్టంలోని ఏఎఎస్ నిబంధనలను అమలు పర్చడం కోసం ఉపకరణాలు, పరిశోధనా పద్దతులు, మార్గదర్శకాలు ప్రణాళికలను అభివృద్ధి పర్చడం.

**కార్యకలాపాలు :-**

- ప్రస్తుతం వున్న పివిసి, ఎంఎటి, ఏంటిఏ, ప్రయోజన పంపక బృందాలలో గల లోపాల విశ్లేషణను చేపట్టడం.
- జాతీయ, రాష్ట్ర స్థానిక స్థాయిలో పివిసి, ఎంఎటి. ఎంటిఏలు, ప్రయోజన పంపక యాంత్రాంగాల పై మార్గదర్శకాలను అభివృద్ధి పర్చడం.
- సంప్రదింపులు నైపుణ్యాలు, ప్రయోజన పంపక బృందాలు, మేధో సంపతి హక్కు (వెపిఆర్) సంరక్షణ, సంప్రదాయక పరిజ్ఞాయక పరిజ్ఞానం ప్రయోగ పత్ర రచన పై శిక్షణను అభివృద్ధి పర్చి, శిక్షణను ఇవ్వడం.
- చట్టాన్ని అమలు పర్చేందుకు ప్రయోజన పెంపకం నియంత్రణ ప్రణాళికలను అభివృద్ధి పర్చడం.
- ప్రజా జీవ వైవిద్య రిజిష్టరును అభివృద్ధి పర్చడం

**అంశం -3** ఎబిఎస్ పై ప్రయోగాత్మక ఒప్పందాలు :-

**కార్యకలాపాలు :-**

- ఎబిఎస్‌కు సంబంధించి జీవ వైవిద్య చట్టం, నియామావళిపై మార్గదర్శక నియమ సంపటిని అభివృద్ధి పర్చడం.
- ఎబిఎస్ అంశాలపై రంగం వారీగా నిర్ధిష్ట మార్గదర్శకాలను అభివృద్ధి పర్చడం.
- వివిధ స్థాయిలలో ప్రయోజన పంపకంపై అమలు అభిప్రాయాలను అభివృద్ధి పర్చడం.
- సంప్రదింపులు జరిగి, ఎబిఎస్ ఒప్పందాలను ఖరారు చేయడం
- నిధులను వినియోగించుకోవడం కోసం అభిమాతాలతో పాటు జీవ వైవిద్య నిధులను ఖాయపర్చడం.

**అంశం 4:** స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఏబిఎస్ నిబంధనలకు సంబంధించి విధానం, నియంత్రణ ప్రణాళిక అమలు పర్చడం, తద్వారా అంతర్జాతీయ ఏబిస్ విధాన అంశాలకు సహాయపడటం

**కార్యకలాపాలు :-**

- విధానం, నియంత్రణ అంశాలు చట్టం పరిధిలోపే ఏబిఎస్ నిబంధన అమలు కోసం అవగాహన కల్పన అంశాలపై లోపాలు విశ్లేషణను చేపట్టడం.
- చట్ట పరిధిలోపు ఎబిఎస్ నిబంధనలను సమర్ధవంతంగా సాకారం చేసుకోవడం పైన అంతర్ మంత్రిత్వశాఖల స్థాయి వద్ద సంభాషణలకు వీలు కల్పించడం.
- ఎబిఎస్ అంశాలపై రంగంవారీగా విషయాలు, ప్రభావాలపై మార్గదర్శకాన్ని అందించేందుకు అతర్ రంగ టాస్క్ పోర్సులను ఏర్పాటు చేయడం.
- ఎబిఎస్‌పై ప్రాసెస్ డాక్యుమెంటేషను మాన్యువలును అభివృద్ధి పర్చడం.
- ఇతర దేశాల వారితో అనుభవాలు, సమాచారాన్ని పంచుకోవడం.

**అంశం 5:** జీవ వైవిధ్య చట్టంలోని ఏబిఎస్ నిబంధనల అమలును బలోపేతం చేయడం కోసం సామర్ధ్యం పెంపు.

**కార్యకలాపాలు :-**

- సంప్రదింపు నైపుణ్యాలపై శిక్షణలను నిర్వహించడం.
- ఎబిఎస్ ఒప్పందాలతో ఆర్ధిక సంబావ్యత విలువను అనుసంధానం చేయడంపై జాతీయ స్థాయి శిక్షణలను నిర్వహించడం.
- ఎబిఎస్ అంశాలపై జీవవైవిద్య యాజమాన్య కమిటీల కోసం శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం.
- ఎబిఎస్ అంశాలపై ఆన్‌లైన్ కరిక్యులంను అభివృద్ధి పర్చడం.
- ప్రయివేటు రంగం, మీడియా, ఐపిఆర్ వృత్తినిపుణులు, ఎన్‌బిఎ, ఎస్‌బిబిలు బిఎంసిల సిబ్బంది కోసం ఎబిఎస్ నిబంధనలపై వర్క్‌షాపులను నిర్వహించడం.

**అంశం 6 :** ప్రజా అవగాహనను పెంచడం, చైతన్య పరిచే కార్యక్రమాలు

**కార్యకలాపాలు :-**

- ఉపకరణాలు, పద్దతులు, మార్గదర్శకాలు, ప్రణాళికలతో ఇమిడి వున్న మెటీరియల్‌ను స్థానిక భాషలో అభివృద్ధి పర్చడం.
- సంబంధిత స్థానిక బాషలలో సమాచార వ్యాప్తిని అభివృద్ధి పర్చడం.
- సమాచార మార్పిడిని మెరుగు పర్చడానికి, భాగ్యస్వామ్యుల మధ్య అనుభవాలను పంచుకోవడం కోసం ఎంపిక చేసిన బి.ఎం.సి.లు ఎస్‌బిబిల ఎక్ఛేంజ్ సందర్శనలను నిర్వహించడం.

**- టి. నాగేందర్, పి. మహేష్ బాబు,**
**ఆర్. మధుకర్ రేడ్డి, ఉమా రాజశేఖర్, ఎస్. ప్రనీత్,**
**వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్.**

# గ్రామీణాభివృద్ధికి బాటలు వేసే 'పులి చింతల'

**దేశ ఆర్థికాభివృద్ధికి పల్లె సీమలు పట్టుకొమ్మలని జాతిపిత మహాత్మాగాంధీ పలు సందర్భంలో ఉద్ఘాటించారు. గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం సర్వతోముఖావృద్ధి సాధిస్తుందని జాతినేత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయపడేవారు. దేశాభివృద్ధిలో గ్రామీణాభివృద్ధి కీలక పాత్ర అని పలువురు అభిప్రాయ పడుతుంటారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం అభివృద్ధి చెందాలి. వ్యవసాయం అభివృద్ధికి నీరు మూలాధారం. నీటి వనరులు పుష్కలంగా వున్న ప్రాంతాలు, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుగుసాగుతాయనటం అశయోక్తి కాదు. జల వనరులున్న ప్రాంతాలు పైరు పంటలతో కళకళ్ళాడుతుంటాయి. సస్యశ్యామలంగా విరజిల్లుతూ కనువిందు చేస్తుంటాయి. ఆర్థిక ప్రగతిని సాధిస్తాయి. ప్రాజెక్టుల పరిధిలో వున్న భూములు సర్వతోముఖ అభివృద్ధిని సాధిస్తున్నాయి. మన రాష్ట్రానికి సంబంధం చినంత వరకు శ్రీశైలం డామ్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, విజయవాడ గల ప్రకాశం బ్యారేజి, దవళేశ్వరం వద్ద గల  కాటన్ బ్యారేజిలు ఇందుకు తార్కాణంగా నిలుస్తాయి. ఆస్థాయిలో మరో ప్రాజెక్టు పులిచింతల నిర్మాణం జరగటం, మరో 13.08 లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాల ప్రజలకు సాగునీరు అందించటానికి సిద్ధం కావటం మొదటి గ్రామాభివృద్ధికి, తద్వారా దేశాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందనటం అతిశయోక్తి కాదు.**

2004లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి శంఖుస్థాపన చేసిన పులిబింతుల ప్రాజెక్టును 2013 డిసెంబరు 25 ఇప్పటి ముఖ్యమంత్రి యన్. కిరణ్‌కుమార్ రెడ్డి ప్రారంభించి, ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. 1831 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణమైన ఈ ప్రాజెక్టు వల్ల కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ప.గోదావరి జిల్లాలోని గ్రామాలతో పాటు, నల్గొండ జిల్లాలో కొంత విస్తీర్ణానిక సాగు నీరు, మరికొన్ని గ్రామాలకు త్రాగునీరు అందించటం సాధ్య మౌతుంది. సాగార్జున సాగర్ ప్రాజెక్టుకు దిగువన 135 కిలో మీలర్లు, ప్రకాశం బ్యారేజికి ఎగువున్నా 85 కిలో మీటర్ల దూరంలో గుంటూరు జిల్లా, బెల్లం కొండ గ్రామం వద్ద పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. పులిబింతల పూర్తి నీటి నిల్వ సామర్ధ్యం 45.77 టి.యం.సి.లు ప్రాజెక్టు నిర్మాణం వల్ల గుంటూరు జిల్లాలో 15 గ్రామాలు, నల్గొండ జిల్లాలో 13 గ్రామాలు నీటి ముంపుకు గురికావటం వల్ల, ఆయా గ్రామాల ప్రజలకు ప్రభుత్వం పునరావాసం ఏర్పాటు చేసింది.

నల్గొండ జిల్లాలో 6,775 కుటుంబాలు, గుంటూరు జిల్లాలో 6770 కుటుంబాలు నిర్యాసితులు నిర్యాసితులు కొవటంతో గుంటూరు జిల్లాలో 13, నల్గొండ జిల్లాలో 12 పునరావాస కాలనీలు ఏర్పాటు చేశారు. పునరావాస కార్యక్రమానికి రూ. 878 కోట్లు అంచనా కాగా; నల్గొండ జిల్లాకు రూ. 446 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ. 432 కోట్లు అందంచటం జరిగింది. ఈ రెండు జిల్లాల్ల ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రయివేటు, ప్రభుత్వ భూములు 24,454 ఎకరాలు, అటవీ భూములు 2859 ఎకరాలు ముంపుకు గురయ్యే పరిస్థితి ఉత్పన్నం కావటంతో, పరిహారం క్రింద అటవీ భూములకు రూ. 109 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. నల్గొండ జిల్లాలో 5,916 మందికి పునరావాసం క్రింద ఇళ్ళ స్థలం పట్టాలు అందజేశారు. గుంటూరు జిల్లాలోని నిర్వాసతుల కాలనీలు ఏర్పాటు చేసి, 4,661 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. మిగిలిన వారికి ఆశ్రయం కల్పించేందుకు పిడుగురాళ్ళ మండలం బ్రాహ్మణ పల్లి సమాపరిత 93 ఎకరాల ప్రయివేటు బూమిని సేకరించే ప్రయత్నంతో అధికారులున్నారు.

పులిచింతల ప్రాజెక్టుకు నీటిపారుదల శాఖ ప్రఖ్యాత ఇంజనీరు, కేంద్ర మంత్రి డా॥ కె.యల్. రావు ప్రాజెక్టుగా నామ కరణం చేశారు. డిసెంబరు 7వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి పులిచింతలను ప్రారంభించి, జాతికి అంకితం చేసిన అనంతరం విజయవాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. "పులిచింతల 100 ఏళ్ల లీల. కృష్ణా ఆయ కట్టు 1855 నాటికి కేవలం 4.4 లక్షలు ఎకరాలు మాత్రమే. ప్రస్తుతం పులిచింతల వల్లనే 13 లక్షల ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందించబోతున్నాం. కృష్టానదిపై విజయివాడ వద్ద బారేజ నిర్మించే వాటికి మన రాష్ట్రంలోనే కాదు, కర్నాటక, మహారాష్ట్రల్లో కూడా చెప్పుకో దగిన భారీ ప్రాజెక్టులు లేవు. అలాంటి దిపుడు కృష్ణా నదిపై 43 ప్రాజెక్టు తేర్పడ్డాయి. మహారాష్ట్ర 15, కర్నాటక 13, ప్రాజెక్టులు నిర్మించటం, నీటిని అదుపు చేయటం కోసం, సముద్రంలోకి వెళ్ళకుండా నిల్వ చేసి, సాగు సమేళ్ళించటం కోసం మన రాష్ట్రంలో కూడా ప్రాజెక్టులు ఏర్పాటు చేశాం. అందువల్లనే కృష్ణా ప్రాంతంలో కూడా నీటి కొరత ఏర్పడింది. సాగుకు జూన్‌లో నీరు వీదలవటం గతంలో ఆనవాయితీగా వుండేది. అలాంటి దిపుడు ఆగస్టు చివరకు కూడా సాగుకు నీటిని విడుదల చేయలేకపోతున్నాము. వుష్కలంగా నీరు అందుబాటులో వున్నా వాటిని నిల్వ చేయులేకపోతున్నాము, నకాలంలో సాగుకు నీటిని విడుదల చేయలేకపోతున్నారు. వృధాగా సముద్రంలోని వదలక తప్పటం లేదు. ఏడాది ఇప్పటికీ 5,000 టి.యం.సి.లు గోదావరి నుంచి, 500 టి.యం.సి. ల నీరు కృష్ణా నదినుంచి వదిలేసి, నీటిని వృధా చేశాము. పులిచింతల వద్ద 45 టి.యం.సి.ల నీటిని నిల్వ చేసి, సజావుగా జూన్‌లోనే సాగుకు నీటిని అందించటం సాద్యమౌతుంది. డెల్వాల్ ముందు గ్యాట్లు పడితే; అక్టోబరు, నవంబర నెలల్లోని ఉపద్రవాలకు ప్రరునష్టపోడు. రైతులకు మేలు జరుగుతుంది" అంటూ ప్రేక్షకుల కరతాళధ్వనుల మధ్య ముఖ్యమంత్రి సుదీర్ఘ ప్రసంగంచేశారు.

పులిచింత వల్ల సాగునీరు. త్రాగునీరు అందించటమే కాదు. గ్రామాలలో వెలుగులు నింపే మరో అంశం కూడా ముడిపడివులంది. ఈ ప్రాజెక్టుకు అనుసరధనం చేయబడిన పవర్ ప్రాజెక్టు ఉత్పత్తి ప్రారంభిస్తే 120 మెగావాట్ల విద్యుతో కూడా ఉత్పత్తి కాగల సువర్ణవకాశాలున్నాయి. ఈ పులిచింతల ప్రజల జీవితల్లోను, ఇండ్లలో కూడా వెలుగులు నింపె, గ్రామీణాభివృద్ధికి దోహదపడే సమయం ఆసన్నమైంది.

**- దాసరి ఆళ్వారస్వామి**

# నైతిక విలువల ఆవశ్యకత

**అన్యాయానికి, అక్రమానికి కొమ్ముకాస్తుండటం వల్ల కలిగే దుష్పరిణామాలు ఖచ్చితంగా సమానమైన లేదా మించిన స్థాయిలో ప్రతీకారాన్ని/ ప్రతిచర్యలను సృష్టిస్తాయి. న్యూటన్ 3వ గమన సూత్రం చెప్పింది కూడా ఇదే!... (ఒక చర్యకు సమానమైన, వ్యతిరేక దిశలో అంతే బలంగల ప్రతి చర్య ఉంటుంది.) ఉదాహరణకు ఇటీవల పాకిస్తాన్‌లో పెరుగుతున్న అల్‌ఖైదా / తాలిబాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలకు కారణం.... గతంలో పాముకు పాలు పోసి పెంచినట్లుగా ఆ ఉగ్రవాదులకు శిక్షణ, ఆయుధాలు, ఇతర మద్దతు నిచ్చి ఆఫ్ఘనిస్తాన్ లో ప్రవేశపెడితే... ఆ తరువాత అమెరికా సైనిక చర్యతో నిరాశ్రయులైన ఈ ఉగ్రవాద మూక, పాకిస్తాన్ లోనే దుశ్చర్యలను మొదలుపెట్టింది!!!!..... ఒకప్పుడు అమెరికా నుండి సైనిక శిక్షణ ఆయుధాలను పొందిన అల్‌ఖౌదా, బిన్‌లాడెన్ ల వల్ల తర్వాత కాలంలో అమెరికా ఆర్థిక శిఖరాలు (టవర్స్), రక్షణవ్యవస్థ (పెంటగాన్) ల పై దాడులు జరిగిన విషయం మనకు తెలియనిది కాదు......!**

అంటే.... ఈ రోజు మనం పొందుతున్న విషఫలాలకు (జాతి, కుల, మత, ప్రాంతీయ, ఏర్పాటు వాద వైషమ్యాలు, మొదలైనవి) కారణం ఒకప్పుడు మనం / మన పూర్వీకులు నాటిన విష బీజాలే (అణచివేత, మూఢనమ్మకాలు, హింసాకార్యక్రమాలు....) అనే చేదు నిజాన్ని మనం గుర్తించగలిగితే... ఈ రోజున మనం విషబీజాలను నాటడానికి ఇష్టపడం!.... ఎందుకంటే రేపటి సమాజంలో సంతోషంగా, సౌభాగ్యంతో పది కాలల పాటు చల్లగా బ్రతకాలని, మనం నిత్యం దీవించే మన పిల్లల కొరకు చూస్తు విషాహారాన్ని ఎలా సిద్ధ పరుస్తాం?!.....

### "ఆలో చించండి!!..."

కాని మనలో చాలా మందికి పైన చెప్పిన 'విషబీజాలు' అంటే అర్థం కాకపోవచ్చు లేదా గుర్తించలేకపోవచ్చు. మానవ సహజ ప్రవృత్తిని విశ్లేషించే మానసిక నిపుణుల వివరణ ప్రకారం.... వ్యక్తులు వేర్వేరు అంశాల పట్ల 'వారి' స్వంత అవసరాలు, అవగాహన, భవిష్యత్ దార్శనికత' - ల ఆధారంగా భిన్నమైన రీతులలో స్పందిస్తుంటారు. ఈ స్పందనలు వ్యక్తికి, వ్యక్తికి భిన్నంగా ఉంటూ, అంశాల వారీ గానూ విభిన్న స్థాయిలలో ఉంటాయి.

అంటే కొన్ని అంశాల పట్ల స్పందనా రహితంగా / ఆలోచనా రహితంగా (Passive) ఉంటూ,.... మరికొన్ని అంశాల పట్ల అతిగా స్పందిస్తూ లేదా అతిగా తపన పడుతూ (Aggressive) ఉంటారు. మరికొన్ని అంశాల పట్ల సముచితంగా, పరిస్థితి తగ్గట్లుగా ప్రతిస్పందిస్తూ (Assertive - Spontanity) ఉంటారు.

ఈ సైద్ధాంతిక అంశాల ఆధారంగా మన రోజు వారీ వ్యవహార శైలిని గమనిస్తే... మనలో చాలామంది మన చుట్టూ సమాజంలో జరుగుచున్న అన్యాయాలు, అణచివేతల పట్ల స్పందనారహితంగా - నిర్లిప్తంగా ఉంటూ కన్పిస్తారు. (PASSIVE) అదే విధంగా మనకు అన్యాయం (జరుగుతుందనే అనుమానం వచ్చినా సరే!) జరుగుతుంటే మాత్రం తీవ్రంగా స్పందిస్తూ, "మన బాధను ప్రపంచానికే బాధ!" గా ఆక్రోశిస్తాం!!. (AGGRESSIVE) చాలా తక్కువ మంది చాలా తక్కువ విషయాలలో మాత్రమే తమ కెదురైన పరిస్థితిని సమయోచితంగా సకారాత్మక వైఖరితో చక్కదిద్దుకోవడం చూడవచ్చు!.....

సూటిగా చెప్పాలంటే "మనకు ఎదురైన కష్టమే కష్టం! కానీ మన చుట్టూ సమాజంలో (మన ఆఫీసుకు వచ్చే పేదలు, అర్తులు హింసకు, అణచివేతకు గురవుతున్న వారు... మొదలైన వారికి కలుగుతున్న కష్టనష్టాలు, అసౌకర్యాం, వారిపై జరుగుతున్న దోపిడీ - హింస అవినీతి, వారు వ్యవస్థలో కోల్పోతున్న గౌరవం, మరి ముఖ్యంగా "వారికి వ్యవస్థపై కోల్పోతున్న నమ్మకాన్ని.... మనలో చాలా మంది గుర్తించలేక పోవడం జరుగుతుంది. ఒకవేళ పై అంశాలను గుర్తించినా "జరిగే వాటి వల్ల నా వాళ్ళకు ఏమీ కష్ట నష్టాలు లేవు కదా! ఎవరో బయటివాళ్ళకు అన్యాయం జరిగితే నేనెందుకు పట్టించుకోవాలి?.... (లేదా) "నాకు వచ్చే లంచాన్ని నేనెందుకు వదులు కోవాలి?!.... వాళ్ళు ఏజన్మలో ఏ పాపం చేశారో... ఈ జన్మలో అనుభవిస్తున్నారు!..... ఎవరి కర్మకు ఎవరు బాధ్యులు!.... అది వాళ్ళి కర్మ!... ఐనా నేనొక్కడినే ఈ విధంగా చేస్తున్నానా?.... నా తోటి ఉద్యోగులు/ వ్యక్తులు కూడా ఇలాగే చేస్తున్నారు కదా!.... నేను చేస్తే తప్పేంటి?!.... నేనొక్కడిని కరక్ట్‌గా పనిచేస్తే లోకం బాగుపడుతుందా?!... నా పనే నాకు సరిపోతుంది!...."

"ఐనా నన్ను మోనం చేసేవాళ్ళు, నా దగ్గర నుండి లంచాలు తీసుకునేవాళ్ళు తీసుకోవడం లేదా?!... వాళ్ళకు వీలైన చోట / చేతనైన విధంగా వాళ్ళు చేస్తున్నారు!.... నాకు వీలు దొరికింది కాబట్టి నేను చేస్తున్నాను!!.... దీంట్లో తప్పేముంది?!..... ముందు వాళ్ళను తప్పు చేయకుండా, అవినీతి చేయకుండా ఉండమను!!..... దీంట్లో తప్పేముంది?!.... ముందు వాళ్ళను తప్పు చేయకుండా, అవినీతి చేయకుండా ఉండమను!!.... నేను కూడా తప్పు చేయకుండా ఉంటాను!!.... ఐనా.... అసలు ఇందులో తప్పేముంది?! ఊరికే నీతి సూత్రాలు చెప్పొద్దు!!.... చెప్పేవాళ్ళంతా పాటిస్తున్నారా?!"

"అసలు... నా దెంత?!... నేనెంత?!... 'ఫలానా' రాజకీయ నాయకుడితో / అధికారి తో పోలిస్తే....!! వాళ్ళు తిన్నట్లుగా నేను కోట్లు, కోట్లు దోచుకోవడం లేదు కదా!..... గతంలో / ఎప్పుడూ ఈ స్థానంలో / సీట్‌లో ఉన్న వాళ్ళు తీసుకున్నట్లు (లంచం) / చేసినట్లు (అవినీతి) గానే నేనూ చేస్తున్నా....!! ఇందులో తప్పేముంది?!.... ఇది 'మాములే!'..... (సర్వసాధారణమే)"

పై ఆలోచనలలో ఎన్నో కొన్ని మనలో చాలా మంది మనస్సులలో కదలాడు తున్నాయనేది కఠోర సత్యం!

ఈ ఆలోచనల తర్వాత మనకు ఏమనిపిస్తుంది?.... "అవును! సమాజంలో ఎంతో మందికి ఎన్నో రకాలు బాధలున్నాయి! చేయగలగేవాడు అవినీతి చేస్తున్నాడు!.. చెలాయించగలిగినవాడు అధికారం చెలాయిస్తున్నాడు!.... మన కెందుకు?! నా పిల్లలు చక్కగా చదువుకున్నారు / చదువుకుంటున్నారు. ఉద్యోగం వచ్చింది / వస్తుంది!... నేనూ బాగానే ఆస్తి పాస్తులు సంపాదించాను! నా పిల్లల భవిష్యత్‌కి ఏ బాధ లేదు!... కనుక ఈ అ(న)వసర విషయాల గురించి ఆలోచించి బుర్ర పాడుచేసుకోవడం ఎందకు?!.... జరిగేదానికి రివర్స్‌గా నడిచి లేనిపోని ఇబ్బందులు ఎందుకు తెచ్చుకోవడం?!...."

ఇంచుమించుగా ఇవే ఆలోలచనలు మనలో చాలామందికి ఉంటాయి/వస్తాయి.

కానీ మనలో చాలామందికి అర్థం కాని విషయం ఒకటుంది. "మన చుట్టూ జరిగిన పారిశ్రామిక, ఆటోమోబైల్ కార్యకలాపాల వల్ల ప్రతి రోజు భూవాతావరణంలోకి విడుదలైన / విడుదలవుతున్న కాలుష్యాలు... రోజు రోజుకీ పెరిగి ఈ రోజున ఎన్నో ఆరోగ్య పరమైన దుష్పరిణామాలకు కారకమవుతున్నాయి.

పర్యావరణ శాస్త్రవేత్తల అంచనాల / పరిశోధనల ప్రకారం ఇదే పరిస్థితి కొనసాగితే కొంత కాలానికి ఈ భూమిపై జీవుల (ముఖ్యంగా మానవుల) మనుగడ కే ప్రమాదం వాటిల్లుతుందని తెలుస్తుంది / తెలిసింది. దీనితో కళ్ళు తెరిచిన ప్రజలు, ప్రభుత్వాలు, వివిధ సంస్థలు పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించి, కాలుష్యకారకులను అరికట్టి కాలుష్య రహితమైన టెక్నాలజీలను వినియోగించడం / కనుకొనడం జరుగుతుంది!!..."

"ఈ విషయం మాకు ఎందుకు తెలియదు?! మాకు బాగానే అర్థం అయ్యింది!..." అని మనం అనుకోవచ్చు!....

కానీ... మనం గాలి/నీరు/ఆహారంలో పెరుగుతున్న కాలుష్యాన్ని చూస్తున్నాం కానీ... మన సమాజం లోని మనుషుల మనసుల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని గుర్తించలేక పోతున్నాం!!...

సమాజంలో అవినీతికి, అణచివేతకి, హింసకి, దోపిడీకి పాల్పడుతున్న వారి మనస్సుల్లోని కాలుష్యాన్ని గుర్తించలేక పోతున్నాం!! మరోవైపు వీరి క్రూర చర్యల బారిన పడి వేదనతో, ఆకలితో, ఆక్రోశంతో... ప్రస్తుత వ్యవస్థ పై నమ్మకాన్ని కోల్పోతున్న నిస్సహాయుల మనస్సుల్లో ఈ దుర్లక్షణభరిత వ్యవస్థ పై పెరుగుతున్న 'కసి' అనే కాలుష్యాన్ని మనం అసలే గుర్తించలేక పోతున్నాం!!...

ఈ మనో కాలుష్యాల పర్యవసానాలు మీరు ఊహించగలిగితే... భౌతిక కాలుష్యం (పారిశ్రామిక, ఆటోమోబైల్) కన్నా ఈ మనోకాలుష్యం నేటి, రేపటి సమాజానికి ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకోవచ్చు!!

అంటే.... వ్యవస్థ పై నమ్మకం కోల్పోయిన వ్యక్తులు వ్యవస్త పై కసి ని పెంచుకుని, వారి కష్టాలను కారణమైన వ్యక్తులనే కాక కొన్ని వర్గాలనే శత్రువులు గా భావించి వారిపై దాడులు చేసేందుకు యత్నిస్తారు. ఐతే ఈ క్రమంలో బలహీన లేదా ఉద్రేక మనస్థితిలో ఉన్న ఈ నిస్సహాయ బాధితులు వ్యవస్థ పై తమ 'కసి' (పగ) ని తీర్చుకునేందుకు తగిన ఆసరా/ఆశ్రయం కోసం వెదుకుతారు. ఈ నిస్సహాయ స్థితిని విదేశ ఉగ్రవాద లేదా స్వదేశీ విచ్చిన్నకరశక్తులు లేదా ఇతర సంఘ విద్రోహులు గమనించి, ఆ బాధితులను చేరదీస్తారు. తర్వాత బాధితులకు ఆయుధాల నిచ్చి వారి దుస్థితికి కారణం ప్రభుత్వం లేదా అధికారులు లేదా సంపన్నులు లేదా కొన్ని ప్రత్యేక వర్గాలు ... అని నూరి పోస్తారు. బాధితుల వేదన/బలహీన మనఃస్థితి లో పూర్తిగా ప్రభావితులై దేశంలో బాంబు ప్రేలుళ్ళు, దోపిడీలు, హత్యలు, అత్యాచారాలకు పాల్పడటం జరగవచ్చు. ప్రస్తుతం మావోయిస్ట్ ఉద్యమంలో, పాకిస్థాన్ ప్రేరేపిత మత ఉగ్రవాద సంస్థలలో, దేశంలోని యుఎల్ఎఫ్ఏ, వంటి ఏర్పాటు వాద, విచ్చిన్న కర సంస్థల లో చేరేవారిలో చాలా మంది ఈ వ్యవస్థ లో తమకు జరిగిన అన్యాయాల వల్ల పూర్తిగా వ్యవస్థ పై నమ్మకం కోల్పోయి కసిని పెంచుకున్నవారే!

ప్రస్తుతం కూడా ఈ దుష్ఫలితాలు మనకు కన్పిస్తున్నాయి. ఎక్కడ బాంబ్ ప్రేలుతుందో?!.... ఎవరిని హత్య చేస్తారో.... ఎప్పుడు దోపిడీ చేస్తారో.... తెలియనట్లుమన దేశంలోని ముంబాయి వంటి ముఖ్యనగరాలలో మత ఉగ్రవాదం, మాఫియా సంస్కృతి ప్రబలి పోయింది.

మరి ఒక్కొక్క సారి నిర్థిష్ట లక్ష్యరహితంగా జరుగుతున్న ఈ హింసా కార్యక్రమాల వల్ల మనకు - మన సన్నిహితులకు, ఏమైనా జరిగితే??.... రేపటి సమాజంలో స్వేచ్ఛగా, సంతోషంగా, సౌభాగ్యంతో మన ప్రియమైన పిల్లలు జీవించాలంటే, మనం ఈ రోజు నుండే ఈ సమాజంలోని దుర్లక్షణాలను తొలగించడానికి, వ్యవస్థని సంస్కరించడానికి నడుం బిగించాలి. "ఎలా?!...."

"ప్రస్తుతం అవినీతి, హింసా ప్రవృత్తి, దోపిడీ సంస్కృతితో నిండి ఉన్న ఈ వ్యవస్థ ను నేనొక్కడినే ఎలా మార్చగలను?!... ఇలా నిజాయితీగా ఉంటే, నైతిక విలువలు పాటిస్తే సమాజంలో నాకు మద్దతు దొరకుతుందో లేదో?! నేను నా పై అధికారులు / రాజకీయ నాయకులు/ సంఘవ్యతిరేక శక్తులు చెప్పినట్లు గా అవినీతి పనులు చేయకపోతే ఇబ్బందులు పెడతారేమో?!... నేనెందుకు అంతరిస్క్ తీసుకోవాలి??" అనే ఆలోచనలు రావచ్చు!

కానీ,.... ఒక్కక్షణం ఆలోచించండి! మనముందు నిలిచిన ఆపదను మనం ఎదుర్కొందామా?... లేదా.... మన ప్రియమైన పిల్లలను ముందుకు నెట్టి మనం ఆ ఆపద నుండి తప్పుకుని పారిపోదామా?!....

ఈ రోజు మనం ఉపేక్షించిన / సమర్థించిన చెడు వ్యవస్థ / చెడ్డ సంస్కృతి కాలక్రమంలో మరింతగా పెరిగి రేపటి రోజు మన ప్రాణానికి ప్రాణమైన పిల్లల ధన మాన ప్రాణాలకు భంగం కలిగించేస్థాయికి చేరితే?!....

నేను నిర్ణయించుకున్నాను!.... ఈ ఆపదను నేనే ఎదుర్కొంటాను!.... ఈ పోరాటాన్ని నేనే చేస్తాను!!

ఈ పోరాటం మన కోసం!.... మన పిల్లల కోసం!.... మనం వారికిచ్చే రేపటి స్వచ్ఛమైన సమాజం కోసం!!....

■

# పచ్చదనం పెంచి అనంత "పూర్" ను అనంత (పు) రంగా మార్చుకుందాం

**రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అనంతపూర్ పేరులోనే ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. పుట్టపర్తి, లేపాక్షి, ధర్మవరం చీరలు, ఒబులాపురం ఘనులు, మధురమైన నోరూరించే 'ఓళిగ' వీటి గురించి వినగానే అనంతపురం జిల్లా గుర్తుకొస్తుంది.**

శ్రీ సత్యసాయిబాబా శక్తి సందేశములు వినుటకొరకు వివిధ మతాలకు, దేశాలకు చెందిన లక్షలాది మంది పుట్టపర్తికి రావటం విశేషం. అధ్యాత్మిక బోదనలతో పాటుగా సత్యసాయి ట్రస్టుద్వారా అనేక ప్రజా సంక్షేమ కార్యాక్రమాలు విద్య, వైద్య సౌకర్యాలు కల్పించుటతోపాటుగా జిల్లాలోని అన్ని గ్రామాలకు పట్టణాలకు తాగునీటిని సరఫరాచేసే సౌకర్యాలను కల్పించి నిర్వహణ భాధ్యత, ప్రభుత్వ శాఖకు అప్పగించి అనంతపూర్ ప్రజల మనస్సులో దాహార్తి తీర్చే అపర భగీరధునిగా బాబా చిరస్థాయిగా నిలిచి పోవటం విశేషం.

శ్రీ కృష్ణ దేవరాయల కళాభిమానంతో రూపొందించబడ్డ లేపాక్షి శిల్పకళా సంపదను వీక్షించటానికి ప్రపంచములోని వేలాది మంది కళాభిమానులు జిల్లాకు రావటం జరుగుచున్నది.

రాయలకాలం నుండి నవరత్నాలతో తయారయ్యే ఈ ప్రాంతపు 'ధర్మవరం' పట్టుచీరలు చేనేత కార్మికుల మృదువైన హస్తాలతో తయారయి దేశంలోనే మహిళామణులను విశేషంగా ఆకట్టుకున్నది.

యువతీ యువకులు అమితంగా ఇష్టపడే 'జీన్స్' ఇక్కడి రాయదుర్గంకు చెందిన వేలాదిమంది కార్మికుల శ్రమతో ఇక్కడ కుట్టబడగా వాటిని వివిధ కంపెనీలు వారి వారి బ్రాండ్ లేబుల్స్‌తో దేశ, విదేశాలకు అమ్మకాలు జరుపుచున్నారు.

రాజస్థాన్‌లో మాదిరిగా గాలి తుఫానులతో గుట్టలు గుట్టలుగా ఇసుక దిబ్బలు ఏర్పడి రవాణాకు అంతరాయం కల్పిస్తూ పొలాలతో పాటుగా, రోడ్లను సైతం కప్పేయడం 'రాయదుర్గం' ప్రాంతంలో గమనిస్తాము.

### ఒబులాపూర్

బళ్లారి ప్రాంతంలో 'గాలికి కరిగిపోతూ నిత్యం వార్తలలో కనిపిస్తున్న కోట్లాది విలువ గల ఇనుప ఖనిజం ఈ జిల్లాకు చెందిన ఇప్పటి రాబోవుతరాల కోట్లాది మంది ప్రజల ఆస్తి.

### అనంతపూర్ ప్రత్యేకం

'ఓళిగ' ఇతర జిల్లాలలో బూరె, భక్షాలు, బొబ్బట్లు అనే పేరుతో కేవలం పండగ రోజులలో, శుభకార్యాలలో, అది ఇండ్లలో మాత్రమే చేయడం జరగగా, వాటిని పోలినప్పటికి ప్రత్యేకమైన రుచితో సంవత్సరమంతా ఇంటా, బయటా లభించటము ఒక సారి తింటే మళ్ళీ మళ్ళీ తినాలనిపించే అనంతపూర్ ప్రత్యేకం 'ఓళిగ'

ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా, భారత రాష్ట్ర పతిగా భాధ్యతలు నిర్వహించిన నీలం సంజీవరెడ్డి ఈ జిల్లా నుండే ప్రాతినిధ్యం వహించారు.

అనంతపూర్ అనగానే కరువు ప్రాంతమని, అభివృద్ధిలో వెనకబడిందని, ప్రజలు ఆవేశపరులని, వర్గ పోరాటాలు ఎక్కువనే భావన ఇతర ప్రాంతాల ప్రజల్లో ఉంది.

అలనాడు శ్రీ కృష్ణదేవరాయల పాలనలో ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, ధన దాన్యాలతో జీవనం గడిపే వారిని, రహదారుల వెంబడి రతనాలు అమ్మేవారని, అప్పటి పాలనను ప్రజల జీవితాలని స్మరించుకుంటూ పంచ శతాబ్ది ఉత్సవాలు జరుపుకొనుచున్నాము.

ఆనాడు, పురాణాలలో మాదిరిగా యజ్ఞ యాగాదులు లేవు, నేటి మాదిరిగా మేఘ మదన శాస్త్ర పరిజ్ఞానం లేదు. అయినా నిస్వార్ధంతో అంకితభావంతో ప్రజలను కన్నబిడ్డలుగా బావించే పరిపాలన సాగటము ప్రజలు, పాలకుల పట్ల భక్తి, విశ్వాసాలు కలిగి మెలగటం జరిగింది.

దేశంలో అతి తక్కువ వర్షపాతం కలిగిన రాజస్థాన్ మొదటిస్థానంలో ఉండగా సంవత్సరములో సరాసరి 400 మి.మీ వర్షపాతంతో అనంతపూర్ రెండవస్థానంలో ఉంది. జిల్లాలో 90% వ్యవసాయం వర్షాదారం దాంట్లో ఎక్కువగా వేరుశనగ పది లక్షల హెక్టార్లపైన ఒకే పంటగా సాగుచేయబడగా దిగుబడులు వానదేవుని కరుణపైననే ఆధారపడి ఉంటుంది.

తుంగభద్ర కుడికాలువ ద్వారా, రాయదుర్గం ప్రాంతంలో అలాగే జిల్లాలో ఇతర ప్రాంతాలలో బోర్ల సహాయంతో నీటి ఆదారంగా 10-15% విస్తీర్ణంలో మాత్రమే పంటలు, పండ్లతోటలు సాగుచేయబడుతున్న పట్టు పరిశ్రమ రాష్ట్రంలో ఈ జిల్లాలోనే ఎక్కువగా ఉంది.

కోస్తా ప్రాంత రైతులతో పోల్చినట్లయితే ఒక ఎకరం కల్గిన అక్కడి రైతు భధ్రతా భావంతో దీమాగా ప్రశాంతంగా ఉంటే ఇక్కడ మాత్రం వంద ఎకరాలు కల్గినప్పటికి వర్షాధారంతోనే సాగుచేసుకొనే రైతు అభద్రతాభావంతో కనిపిస్తు, ఇతరుల (ప్రజల, ప్రభుత్వ) సలహా సహకారము, సహాయం కొరకు ఎదురుచూస్తాడు.

అనంతపూర్ జిల్లా కరువు కాటకాలతో వెనకబడినప్పటికి, అక్కడ చురుకైన నాయకులకు, వ్యాపారులకు, మేధావులకు, కళాకారులకు,

సమర్ధవంతమైన అధికారులు, వృత్తి నైపుణ్యులకు, విద్యావంతులకు, అలాగే కష్టపడే తత్వంగల రైతులకు కొదవలేదు. కనుక వీరందరూ సరియైన దిశలో ఆలోచించి ప్రజలకు సరియైన దారి చూపించి నడిపిస్తే, ఈ జిల్లా ఇతర జిల్లాలకు తీసి పోకుండా అభివృద్ధి చెందుతుందనటంలో సందేహం లేదు.

అనంతపూర్ కన్నసగం వర్షపాతం కల్గి, సాగు భూమి తక్కువగా ఉన్న ఇజ్రాయిల్ (200 మి.మీ. వర్షపాతం) లో అక్కడి ప్రజలు క్రమశిక్షణతో, అంకిత భావంతో, దృఢసంకల్పంతో, కష్టపడి పనిచేసి అక్కడ లభించే ప్రతీనీటి బొట్టును లెక్కతో వాడి వ్యవసాయం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ఇతర దేశాలకు కోట్ల విలువగల వ్యవసాయ ఉత్పతులను ఎగుమతి చేయుచున్నారు.

మహారాష్ట్రలో 'ర్యాలెగాం'' ఒకప్పుడు కరవు కాటకాలతో పంటలు పండక సారా తయారుచేసి అమ్ముచూ కటిక దరిద్రంతో జీవనం సాగించగా అన్నహజారే అనే ఒక మహానుబావుడు ప్రజల ఆలోచనలు మార్చి దిశ చూయించి వారిదశ మార్చడంతో, ఇప్పుడు ఆ గ్రామం పచ్చని పొలాలతో, విద్య, ధనంతో దురలవాట్లకు దూరంగా మెసలుతూ ప్రతి సంవత్సరం కోటి రూపాయల పైనా వ్యవసాయ ఉత్పత్తులను, పాడిని ఇతర ప్రాంతాలలో అమ్ముచూ, సుఖసంతోషాలతో జీవనం కొనసాగిస్తు ఇతర ప్రాంతాల ప్రజలకు ఆదర్శంగా నిలుచుచున్నారు.

మానవాళి ఆకలి తీర్చటానికి కావల్సినది ఆహారం, దానికి ఆదారం పంటలు, పంటలు పండటానికి, సమస్త జీవనానికి కావల్సింది నీరు, నీటికి ఆధారం వర్షం, వర్షానికి ఆకర్షణ పచ్చదనం, ఎక్కడ పచ్చదనం ఉంటుందో అక్కడ వర్షం ఎక్కువ. వచ్చిన వర్షపు నీటిని ఒక్క చుక్క వృదాగా పోకుండా కాపాడుకునే చర్యలు చేపట్టాలి. పచ్చదనం పెంచాలి.

కేరళ ప్రజలు వృక్ష ప్రేమికులు. వర్షపాతం అనంతపూర్ కన్న 8 రెట్లు ఎక్కువ. అక్కడ చెట్ల మధ్యన పల్లెలు, పట్టణాలలో చెట్ల మధ్యన ఇండ్లు, ఇండ్ల మధ్య చెట్లు, ఇండ్లపైన నిండా చిన్న చిన్న మొక్కలు కుండలతో దర్శనమిస్తాయి.

వివేకవంతులు, విద్యావంతులు మేధావులు కలిగిన ఉన్న అనంతపూర్ పట్టణంలో ఎండ వేడిని తట్టుకొటానికి నీడకొరకు, మంచి గాలి కొరకు చెట్లను వెదకాల్సి ఉంటుంది.

అదే ప్రక్కనే ఉన్న బెంగళూరు నగరం నిండా చెట్లతో, పచ్చదనం, దాంతో తక్కువ ఉష్ణోగ్రతతో అక్కడి ప్రజలు మనకన్నా హాయిగా ఉండటం మనకు తెలిసిందే.

పచ్చదనం లేని చోట వర్షాలు తక్కువ, ఉష్ణోగ్రత ఎక్కువ దాంతో పాటుగా అభివృద్ధిలో బాగంగా విద్యుత్ వినియోగం, వాహనాలు, పరిశ్రమలతో కాలుష్యం అలాగే మట్టి రోడ్ల స్థానంలో సిమెంటు రోడ్లు, మిద్దె ఇండ్ల స్థానంలో చెత్త ఇండ్లు ఇవన్నీ ప్రజలకు సౌకర్యాలు కలిగినప్పటికి ఉష్ణోగ్రత పెరగటముదాని ప్రబావంతో వాతావరణంలో గతానికి, ఇప్పటికి పెనుమార్పులు గమనిస్తున్నాము.

అందుకే నీటివిలువ, పచ్చదనము విలువ ప్రతి ఒక వ్యక్తికి తెలిసే విధంగా చర్యలు చేపట్టాలి. వర్షాల వల్ల లభించిన నీటిని ప్రతి బొట్టును వినియోగించుకోవాలి. భూగర్భంలో నిలువ ఉండే విధంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి.

### వృక్షో రక్షితః రక్షితా :

చెట్లను నాటు, పెంచు, రక్షించు అవి నిన్ను రక్షిస్తాయి అని పెద్దలు చెప్పిన, భోధించిన అక్షర సత్యాలు. చెట్లు పండ్లను, పూలను ఇస్తాయి. చెట్లపైన, చెట్ల నీడను పశుపక్షులు జీవరాశులు జీవనం సాగిస్తాయి. భూమికి బలాన్నిస్తాయి, ఆకర్షిస్తాయి. మానవులకు అవసరమైన రూపంలో పంచచెరుకులను, పనిముట్లను గృహావసరాలతో పాటుగా కాగితం, కలపనిస్తూ ఎంతో ఉపయోగానిస్తాయి. ఇవన్ని తెలిసి కూడా మానవుడు చెట్లను పెంచక పోగా ఉన్నవాటిని మూర్ఖత్వంతో నరుకుచూ తనను తాను వినాశనం అయ్యే దిశలో నడుస్తున్నాడు.

ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులకు (పిల్లలకు) పచ్చదనంలో ఆవశ్యకత గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్క వ్యక్తి ఒక చెట్టు పెట్టే విధంగా ప్రోత్సహించాలి. పెంచటానికి నీరు సమస్య, దానికి మనస్సు ఉంటే మార్గముంటుందనే జవాబు. ప్రతి రోజు వంట సామాగ్రిని, శరీరాన్ని, బట్టలను శుబ్రపరుచుకోటానికి ఉపయోగించి వదిలిన నీటిని నాటిన మొక్క మొదళ్ళ వద్దకు చేర్చవచ్చు. అదే విధంగా స్నానం చేయగా వృధాగా బకెట్లులో మిగిలిన నీళ్ళను లెక్క పెట్టితే గ్రామం మొత్తానికి కొన్ని వేల లీటర్లు అవుతుంది.

ప్రభుత్వం ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మొక్కలు అటవీశాఖ ద్వారా ఉచితంగా ఇస్తున్నది. పెంచిన మొక్కకు, సంరక్షణకు, నిర్వహణకు ఒక మొక్కకు రూ. 30 చొప్పున ప్రతి సంవత్సరం ఇస్తున్నది. రోడ్ల పక్కన ఇండ్ల వద్ద అలాగే చేన్లలో గల్లీ వెంబడి నీటి లభ్యతను బట్టి, నీటి ఎద్దడిని తట్టుకొనే మొక్కలను పెంచుకొనే అవకాశముంది. ప్రభుత్వం ప్రతి సంవత్సరంలో 5 కోట్లకు పైగా జిల్లాలో చెట్లు పెంచడానికి ఖర్చు చేస్తున్నది.

అనంతపూర్ జిల్లా, ప్రజల పరిస్థితులను గమనించి మానవ హృదయాలలో ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో కొంత మేలు చేయాలని తలంచి 'ఫాధర్ విన్సెంట్ ఫెర్రర్' ఇక్కడి స్థిర నివాసం చేసుకుని ఇక్కడి అమ్మాయిని కోడలుగా చేసుకుని విద్య, వైద్య సౌకర్యాలు బీద ప్రజలకు ఉచితంగా అందిస్తూనే కరువు ప్రాంతములో తగిన వ్యవసాయరీతులతో అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక సంస్థను ఏర్పరిచి ఇక్కడ ప్రజల అభిమానము చూరగొన్నారు.

ఇదే విధంగా ఇక్కడ మేధావులు, రాజకీయ నాయకులు సంపన్న వర్గాల నిస్వార్థంతో ... నిజాయితిగా సేవలందించి ఇక్కడ ప్రజల జీవితాలలో నూతన కాంతుల్తో నింపి తనంతలో పుట్టడం వరంగా బావించేలా చేయవచ్చు అనటంలో సందేహం లేదు.

**- అశోక్‌కుమార్ దన్నపునేని**, డి.డి.ఏ (విశ్రాంతి) జగిత్యాల

# క్యాన్సర్ వ్యాధి – కారణాలు – నివారణ పద్ధతులు

### క్యాన్సర్స్

మన శరీరంలోని అవయవాలలో అసహజమైన కణాల వృద్ధి జరగడం, వృద్ధి చెందిన ఆ కణములు "కణితి" గా మారి సహజమైన శరీర కణాలతో సంబంధం లేకుండా ఉంటాయి. ఈ కణితినే "ట్యూమర్ అంటారు.

### కణితి రకాలు

కొన్ని ట్యూమర్లు హాని కలిగించవు (BENIGN TUMOUR). కొన్ని ట్యూమర్లు మాత్రం మన శరీరాని హాని కలిగిస్తాయి. దీనినే "క్యాన్సర్" (MALIGNANT TUMOUR) అంటారు.

### మ్యాలిగ్నంట్స్ ట్యూమర్ / క్యాన్సర్ లక్షణాలు

- విపరీతమైన పెరుగుదల, (కణముల వృద్ధి) చెందటం వలన కణితి ఉన్న అవయవంలో ఆకృతి, మరియు దాని సహజత్వంలో మార్పులు కలుగుతాయి.
- పరిసర అవయవాలను నాశనం చేయడం
- శరీరం అంతటా వ్యాపించి మరణానికి దారి తీస్తుంది.

### క్యాన్సర్ కణాల లక్షణాలు

- ఈ కణాలు మిగతా కణాల కంటే చాలా చిన్నవిగా లేదా పెద్దవిగా ఉండును.
- కణంలో ఉండే కేంద్రకం మరియు కణ ద్రవ్యము యొక్క నిష్పత్తి 1:1 గా ఉండును. (సాధారణంగా ఈ నిష్పత్తి Nuclear cytoplasma ratio 1:4 లేదా 1:6 గా ఉండును.)
- ఈ కణాలలోని కేంద్రకం యొక్క రూపం చాలా వేరుగా ఉండును. ఈ కణములో కేంద్రకములో కేంద్రకాంశం (Nucleoli) చాలా పెద్దదిగా ఉండును.
- ఈ క్యాన్సర్ కణములు శరీరంలోని వివిధ అవయవాలలోకి చొచ్చు కొని పోయి వాటి సహజ క్రియలను అడ్డుకొనును.

### క్యాన్సర్ కారణాలు

- వైరస్‌ల వలన
- అధిక సమయం వరకు అతినీల లోహిత కిరణములకు (UV light) బహిర్గతం కావటం వలన.
- అనేక రకముల రసాయనాలు
- సిగరెట్ త్రాగడం వలన (Lung Cancer)

క్యాన్సర్ ను కలిగించే వాటిని "కార్సినోజన్స్" (CARCINOGENS) అంటారు.

- ఆల్కహాల్ సేవించడం.
- వంశ పారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే (అనువంశికంగా) అవకాశం కలదు.

స్త్రీలలో కలిగే 'రొమ్ము క్యాన్సర్ ' గురించి చూద్దాం. క్యాన్సర్‌కు కారణములు అనేకం. వాటిలో కొన్నింటిని పూర్తిగా నివారించవచ్చు. మరికొన్ని కారణాలను మాత్రం దూరంగా పెట్టడం సాధ్యం కాకపోవచ్చు వయస్సు మీరిన కొద్దీ అవకాశాలు ఎక్కువ అవుతాయి. కానీ వయసు పెరగకుండా ఆపడం మనకు సాధ్యం కాదు. అదే విధంగా మహిళలకు "రొమ్ము క్యాన్సర్" అవకాశాలు ఎక్కువ. కానీ, 'మహిళ' గా పుట్టకుండా ఏం చేయలేం. కానీ, కొంతవరకు రొమ్ము క్యాన్సర్‌కు దూరంగా ఉండే ప్రయత్నం చేయవచ్చు.

### రొమ్ము క్యాన్సర్

"ఈస్ట్రోజన్ హార్మోన్" రొమ్ముల్లోని కణాలను ఉత్తేజ పరుస్తుంది. అలా ఈ ఈస్ట్రోజన్ హార్మోన్ దీర్ఘకాలం రొమ్మును ప్రభావితం చేయటం వలన రొమ్ములోని కణములు క్యాన్సర్ కణములుగా మారే అవకాశం ఉంటుంది.

- ఈ ఈస్ట్రోజన్ హార్మోనును ఎవరూ నియంత్రించలేం.
- తక్కువ వయసులో నెలసరి రావడం,
- 55 సంవత్సరాలు దాటినను మెనోపాజ్ చేరని స్త్రీలలో క్యాన్సర్ అవకాశం ఎక్కువ.
- రొమ్ము క్యాన్సర్ సహజంగా పెద్ద వయస్సు స్త్రీలలో కనిపించును.

### అధిక రిస్క్ గల స్త్రీలు

- వంశపరంపరగా క్యాన్సర్ కలిగి ఉన్న స్త్రీలు.
- అండాశయ క్యాన్సర్ (Ovariana cancer) నిర్ధారణ అయిన స్త్రీలు.
- సిగరెట్లు, ఆల్కహాల్ లాంటి అలవాటు గలవారు.

### నిర్ధారణ అయిన స్త్రీలు

- 60 సంవత్సరాల తర్వాత రొమ్ములలో గడ్డలు ఏర్పడిన స్త్రీలలో 50% మందిలో ఆ గడ్డలు క్యాన్సర్‌గా నిర్ధారణ అయినవి.
- పిల్లలు లేనివారు.
- వయస్సు పైబడిన తర్వాత అంటే 35 సంవత్సరాలు తర్వాత మొదటి కానుపు అయిన స్త్రీలు.
- పొగత్రాగే స్త్రీలు. (22% శాతం క్యాన్సర్ మరణాలు పొగాకు వాడకం వలననే అని అధ్యయనం).
- 25 సంవత్సరాల లోపు వయస్సు గల స్త్రీలు "COC" వాడటం (Combined Oral Contraceptives) 4 సంవత్సరాలు మించినచో,

ఈ COC లో అధిక శాతం ప్రొజెస్టాన్ హార్మోన్ కలిగి ఉండును.

### రొమ్ము క్యాన్సర్ లక్షణాలు

- కణితి రూపంలో బయట పడుతుంది.
- ఈ కణితి చాలా గట్టిగా, లేదా మెత్తగా సమాన అంచులు లేకుండా ఉండును.
- రొమ్ములలోని కణితులు నొప్పిగా ఉండవు.
- రొమ్మల్లో వాపు, ఇరిటేషన్ ఉండును.
- చనుమొనలలో నొప్పిగా ఉండి, ఆ చనుమొన లోనికి కుంగును.
- చనుమొన నుండి పాలు, ద్రవాలు స్రవించును.
- చంకలలో గడ్డలు గుర్తించగలము.

### పరిక్షా విధానం (INVESTIGATIONS)

**1. చేతితో పరీక్షించడం**

- ఈ పరీక్షా విధానంలో 100% క్యాన్సర్‌ను గుర్తించగలము.
- 40 సంవత్సరములలోపు స్త్రీలలో - 50% మిస్ అమ్యే అవకాశం కలదు.
- 40-49 వయస్సు స్త్రీలలో - 80% గుర్తించగలము.
- 50-59 వయస్సు స్త్రీలలో - 90% గుర్తించగలము.
- 60 వయస్సు స్త్రీలలో - 95% గుర్తించగలము.

### పరీక్షా విధానం

- ఎడమ రొమ్మును పరిక్షించేటప్పుడు, నిటారుగా పడుకొని ఎడమ చేతిని ఉంచి, కుడిచేతి 4 వ్రేళ్లతో (బ్రొటన వేలు మడచి వేయాలి) రొమ్మును గట్టిగా నొక్కుతూ 'కణితి'ని గుర్తించాలి.
- అదే విధంగా కుడి రొమ్మును, ఎడమ చేతితో కుడి చేయిని తలకింద ఉంచి పరిక్షించుకోవాలి.
- యుక్త వయస్సు గల స్త్రీలు 16-25 వయస్సు గల వారిలో చిన్న చిన్న కణితులు నేటి కాలంలో మనం చూస్తున్నాము. ఇవి FIBRO ADENOMA గా నిర్ధారణ అవుతున్నాయి. ఇవి ఈ, ఫైబ్రోఎడినొమా కణితులు హానికరంగా కావు కానీ, కణితి పరిమాణం పెరగక ముందే దానిని సర్జరీ ద్వారా తొలగించుకోవాలి. కనుక యుక్త వయస్సు గల స్త్రీలు 2 నెలలకు ఒకసారి ఈ విధంగా చేతితో వారి వారి రొమ్ములను పరీక్షించుకోవాలి.
- ఈ ఫైబ్రోఎడినొమాలు ఎందుకు ఏర్పడతాయో తెలియరాలేదు.

**2. మ్యాయోగ్రఫి**

- మ్యాయోగ్రఫి ద్వారా స్త్రీలలో 40 సంవత్సముల వారిలో - 50% నిర్ధారణ చేయవచ్చు
- 40-19 సంవత్సరముల లోపు - 75%
- ఈ విధానం ద్వారా మునుపు రొమ్ము ఆపరేషన్ అయిన స్త్రీలలో గుర్తించడం కష్టతరం.

**3. MRI**

- ఈ విధానం ద్వారా రొమ్ములోని కణతిని గుర్తించి దాని తీవ్రతను తెలుపగలదు.
- మునుపు రొమ్ము ఆపరేషన్ అయిన స్త్రీలలో కూడా క్యాన్సర్‌ను గుర్తించగలదు.

### క్యాన్సర్ నివారణా మార్గలు

- **కాపాడే అమృతసం.** గర్భం దాల్చడం, పిల్లలకు పాలు ఇవ్వడం, నెలసరుల సంఖ్యను తగ్గిస్తాయి. తద్వారా క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది.
- 30 సంవత్సరాలు పైబడే వరకు గర్భం దాల్చని స్త్రీలు, అస్సలు గర్భం దాల్చని స్త్రీలలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ.
- ఎక్కువ కాలం పాలిచ్చే తల్లులకు క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ.

కాని, నేటి తరం యుక్త తల్లులకు ఇది సాధ్యం కావడం లేదు.

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ, మన చేతుల్లో లేని అంశాల వల్ల కూడా రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

రొమ్ము క్యాన్సర్ వచ్చినప్పుడు అది మన తప్పిదం వలననే వచ్చినట్లు కుంగి పోవడం తగదు.

### ముందే పరీక్ష

- క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే అంత సులువుగా చికిత్స చేయవచ్చు.
- క్యాన్సర్‌ను గుర్తించడానికి సులువైన విధానం "ఎప్పటికప్పుడు పరీక్షించుకోవడమే" సరైన మార్గం.
- 20 సంవత్సరముల లోపు స్త్రీలు కూడా ప్రతి నెలా రొమ్ములను స్వయంగా పరీక్షించుకోవాలి.
- 20-30 సంవత్సరముల స్త్రీలు ప్రతి 3 సం॥ ఒకసారి డాక్టర్ ద్వారా రొమ్ము పరీక్షలు చేయించాలి.
- 40 సం॥ స్త్రీలు ప్రతి సంవత్సరం పరీక్ష చేయించుకోవాలి.
- 40-49 సం॥ స్త్రీలు ప్రతి 2 సం॥ ఒకసారి Digital mammography ద్వారా పరీక్ష చేయించుకోవాలి. (ఇది ఆధునిక ఎక్సరే మిషన్)
- ఈ డిజిటల్ మామోగ్రఫీ ద్వారా సులువుగా, వేగంగా బయాప్సీ చేయవచ్చును.

### క్యాన్సర్ - గెలుపు మంత్రములు

మహిళలకు 'రొమ్ముక్యాన్సర్' అవకాశం ఎక్కువ. కానీ కొంతవరకు రొమ్ము క్యాన్సర్‌కు దూరంగా ఉండే ప్రయత్నం చేయవచ్చును.

- ఆహారపు అలవాట్లు, సిగరెట్లు, అల్కహాల్ లాంటి అలవాట్లను

మార్చుకొని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా క్యాన్సర్‌ను జయించడం పెద్ద కష్టమేమీ కాదు.

**1. ఆరోగ్యకర ఆహారం**

మంచి ఆహారం తీసుకోవడం వలన క్యాన్సర్ రాకుండా పూర్తిగా నివారించవచ్చని చెప్పలేం కానీ, చాలా వరకు రిస్కు మాత్రం తగ్గుతుంది.

- పచ్చని ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను ఎక్కువ మోతాదులో సలాడ్స్ రూపంలో సేవించాలి.
- కొవ్వు పదార్థములు, మాంసం తగ్గించాలి. అధిక కొవ్వు ఉన్న ఆహారం స్థూలకాయం తద్వారా అనేక సమస్యలు వస్తాయి. వీటిలో "క్యాన్సర్ రిస్కు" పెరుగుతుంది.
- అల్కహాల్ వలన పరిమితి దాటితే పెద్దపేగు, కాలేయం, రొమ్ము ఊపిరితిత్తులు, కిడ్నీలకు క్యాన్సర్ సోకును.
- వ్యాయామం ద్వారా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలి.
- ఎక్కువ "ఫ్రీరాడికల్స్" గల ఆహార పదార్థములు, డీప్ ఫ్రై చేసిన వంటకాలను మానేయాలి.
- "టెఫ్లాన్ కోటింగ్" తో తయారైన నేటి "నాన్‌స్టిక్ పాత్రలు" మానేయాలి.
- రోజుకు రెండు సార్లు గ్రీన్ టీ సేవించడం ఆరోగ్యకరం.
- ప్రాబయాటిక్స్ కలిగిన ఆహారం (ఈ ప్రాబయాటిక్స్ యాంటిబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ ను తొలగించును) సేవించాలి.
- ప్రాబయటిక్ ఫుడ్ - పెరుగు అన్నం, కిమ్చి (క్యాబేజ్, మిరియాలు, నూరిన ముల్లంగి, క్యారట్, ఫిష్ సాస్ కలిపి ఫర్మెంట్ కోసం పక్కన పెట్టినవి)

**2. నో...టొబాకో**

ప్రపంచ వ్యాప్తంగా ఏటా సంభవిస్తున్న క్యాన్సర్ మరణాల్లో 22% పొగాకు వాడకం వలననే అని అధ్యయనం తెలుపుతుంది.

- చాలా రకాల క్యాన్సర్లు నోరు, ఊపిరితిత్తులు, బ్లాడర్, సర్విక్స్, పాంక్రియాస్ లాంటివి అనేక క్యాన్సర్లు పొగ తాగటం వలననే కలుగును.
- బీడీలు తాగడం వలన, పొగాకు తినడం వలన, క్యాన్సర్ అవకాశం తక్కువ అన్నది అపోహ.

అందుకే పొగాకుకు దూరంగా ఉండటం ముఖ్యమైన క్యాన్సర్ నివారణ మంత్రం.

**3. ఎండకు దూరం**

చర్మక్యాన్సర్ రిస్కు మనకు తక్కువే అయినను మధ్యాహ్న ఎండకు దూరంగా ఉండడమే మంచిది.

- చర్మాన్ని పూర్తిగా కప్పి ఉంచే వదులైన దుస్తులు ధరించాలి.
- సన్‌స్క్రీన్ లోషన్ వాడాలి.

**4. ఇమ్యూనైజేషన్**

- కొన్ని రకాల "వైరల్" ఇన్‌ఫెక్షన్లు క్యాన్సర్‌కు దారి తీయవచ్చు. అందుకోసం టీకాలు తీసుకోవడం మంచిది.
- **హెపటైటిస్ - బి** లివర్ క్యాన్సర్‌కు దారి తీయవచ్చు, అందుకు పిల్లలకే కాకుండా, పెద్దవాళ్లు కూడా హెపటైటిస్ - బి తీసుకోవాలి.
- **హ్యూమన్ పాపిలోమా వైరస్** లైంగిక సంబంధాల వల్ల వ్యాపించే ఈ వైరస్ ఈ గర్భాశాయ ముఖద్వార క్యాన్సర్ కు (Cervix) దారి తీస్తుంది.
- ఈ వ్యాక్సిన్ పురుషులకు కూడా అందుబాటులో ఉంది.
- 26 సం॥ లోపు స్త్రీలు తప్పని సరిగా ఈ టీకా తీసుకోవడం వలన సర్వికల్ క్యాన్సర్‌ను నివారించవచ్చు.
- టీకా తీసుకున్నప్పటికీ, అనుమానం కలిగినచో పరీక్ష చేయించుకోవడము అవసరమే.

**5. స్క్రీనింగ్**

క్యాన్సర్‌ను నివారించడానికి, పూర్తిగా నయం చేయడానికి ఉన్న మరో ముఖ్యమైన దారి స్క్రీనింగ్ లో గుర్తించవచ్చు. కాబట్టి తొలి దశలోనే స్క్రీనింగ్ పరీక్షలు రెగ్యులర్‌గా చేయించుకోవడం అవసరం.

- Mammography ద్వారా రొమ్ముక్యాన్సర్ .
- Pap smear ద్వారా సర్వికల్ క్యాన్సర్.
- Colonoscopy ద్వారా పెద్దపేగు క్యాన్సర్.

రక్తంలో పిఎస్ఎ మోతాదు ద్వారా ప్రోస్టేటు క్యాన్సర్ గుర్తించవచ్చు.

**7. కీమో ప్రివెన్షన్ (Chemo prevention)**

డాక్టర్ సలహాతో కొన్ని రకాల మందుల ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చు. ఇవి కార్సినోజెనెసిస్ (కణాలు క్యాన్సర్ కణాలుగా మారడం) ప్రక్రియను డిస్టర్బ్ చేస్తాయి.

- ఈస్ట్రోజెన్ రెసెప్టర్ మోడ్యులేటర్స్‌ను వాడటం ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్‌ను 5 ఏళ్లు వాయిదా వేయొచ్చు. అదే విధంగా ఇతర క్యాన్సర్ రిస్కు తగ్గించవచ్చు.

**8. ప్రివెంటివ్ సర్జరీ**

- క్యాన్సర్‌ను గ్యారెంటీగా నివారించగల పద్ధతి అవయువాన్ని తొలగించడం. "జన్యులోపం" వలన తప్పని సరిగా ఆ క్యాన్సర్‌కు గురవుతారని నిర్ధారణ అయినప్పుడు ఆ భాగాన్ని తీసివేయడం ఒక పద్ధతి.
- మాస్టెక్టమీ ద్వారా రొమ్ముక్యాన్సర్ నివారణ సాధ్యమవుతుంది.
- థైరాయిడ్ క్యాన్సర్‌ను కూడా ఇలా నివారించవచ్చు.
- విటమిన్లు, మినరల్ సప్లిమెంట్లు, యాంటాక్సిడెంట్లు క్యాన్సర్‌ను నివారిస్తాయి.

**H.C. సౌజన్యంతో**

# గోధుమ గడ్డితో ఆరోగ్యం



**అన్నం తింటున్నావా? గడ్డితింటున్నావా? అనేది మన తెలుగువాళ్లు వాడే సాధారణ తిట్టు. గడ్డిని మరీ ఇంత చులకనగా తీసి పారేయాల్సిన అవసరం లేదని పరిశోధకులు ఎప్పుడో నిరూపించారు. రోజు ఓ గ్లాసుడు గ్రాస్‌జ్యూస్ తాగితే సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చునట. ఆకుపచ్చని ఈ జ్యూసు ఎర్రని రక్తంగా ఎలా మారుతుందో ఏం మేలు చేస్తుందో తెలుసుకుందాం...**

- గోధుమ గడ్డి జ్యూస్ చిన్ననాటి నుంచే తాగడం అలవాటు చేస్తే రక్తహీనత అనే సమస్య ఉండదు. ఇది హిమోగ్లోబిన్ సరిపడినంత అందించ గలుగుతుంది.
- దీనివల్ల లభించే మరో ఉపయోగం ఏమిటంటే ఇది మన శరీరానికి కావలసినంత క్లోరోఫిల్ అందిస్తుంది. క్లోరోఫిల్ అందించే ఆహార పదార్థాలు చాలా ఉన్నా ఇందులో ఉండే క్లోరోఫిల్‌లో ప్రత్యేక కణాలు ఉన్నాయి. వీటిని క్లోరోప్లాసిస్ అంటారు. అవి ఆరోగ్యానికి చాలా మంచివి.
- దీన్ని గ్రీన్ బ్లడ్ అని కూడా నిపుణులు అభివర్ణిస్తారు. ఎందుకంటే హిమోగ్లోబిన్, క్లోరోఫిల్‌తో పాటు హైడ్రోజన్, ఆక్సిజన్, నైట్రోజన్‌లు ఒకేలా ఉంటాయి. కానీ ఒకటే తేడా అదేమిటంటే క్లోరోఫిల్‌తోపాటు మేగ్నీషియమ్, ఐరన్ లభిస్తుంది.
- రక్తంలో రసాయనాల చర్య అల్కలైన్‌లా ఉంటుంది. హైడ్రోజన్ మాలిక్యూల్‌కి వీట్‌గ్రాస్ రక్తంలో సులభంగా కలిసిపోతుంది.
- క్లోరోఫిల్ రక్తాన్ని శుద్ధిపరచడానికి, గుండె సరిగ్గా పనిచేయడానికి ఉపయోగపడుతుంది.
- రక్తనాళాలు, లంగ్స్, మూత్రపిండాల సమస్యల బారిన పడకుండా కూడా ఈ గ్రీన్ గ్రాస్ జ్యూస్ పనిచేస్తుంది.
- ఇంకా గోధుమగడ్డిలో విటమిన్ ఇ, ఎ, సి లు కూడా లభిస్తాయి. ఇదొక టానిక్‌లా పనిచేస్తుంది.
- స్కిన్ ఎలర్జీలకు, జుట్టు తెల్లబడడం, రాలిపోవడం, నీరసం, కిడ్నీలో రాళ్లు, చూపు మందగించడం, దంతాల బలహీనత తదితర సమస్యలకు కూడా మంచి మందులా పనిచేస్తుంది.
- ఇది జ్యూస్‌గా కాకుండా గుళికల రూపంలో కూడా తీసుకోవచ్చు.

| NUTRIENT | WHEAT GRASS JUICE | BROCCOLI | SPINACH |
|---|---|---|---|
| *Protein* | 860 mg | 800 mg | 810 mg |
| *Beta Carotene* | 120 IU | 177 IU | 2658 IU |
| *Vitamin E* | 880 mcg | 220 mcg | 580 mcg |
| *Vitamin C* | 1 mg | 25.3 mg | 8 mg |
| *Vitamin B12* | 0.30 mcg | 0 mcg | 0 mcg |
| *Phosphorus* | 21 mg | 19 mg | 14 mg |
| *Magnesium* | 8 mg | 6 mg | 22 mg |
| *Calcium* | 7.2 mg | 13 mg | 28 mg |
| *Iron* | 0.66 mg | 0.21 mg | 0.77 mg |
| *Potassium* | 42 mg | 90 mg | 158 mg |

### గోధుమ గడ్డి పెంచే పద్ధతులు

అతి తక్కువ స్థలంలో కూడా దీన్ని పెంచుకోవచ్చు. స్థలంలేని వాళ్లు పూల కుండీల్లోనూ వేసుకోవచ్చు. దాదాపు 100 గ్రాముల గింజల్ని మట్టిలో చల్లాలి. ఒక్కొక్క తొట్టె 3 అంగుళాల లోతు, 12 అంగుళాల వెడల్పు ఉండాలి మొలక లెత్తిన గడ్డిని 8-9 రోజులకు దాదాపుగా 7-8 అంగుళాల ఎత్తుకు పెరుగుతుంది. వాటిని కత్తెరతోగాని, చేత్తోగానీ కట్‌చేసి గ్రాస్ కడిగి వాటి వేర్లను కత్తిరించి మిక్సర్‌లో రుబ్బి జ్యూస్ తీసుకోవాలి. మూడు నాలుగు తొట్లలో వేసుకున్న గడ్డిని కట్ చేసుకుని వాడుతూ, ఖాళీ తొట్టెలో తిరిగి గోధుమలు చల్లి వాడుతుండాలి.

**సేకరణ : సి.ఎం.పి.**

మనిషి మనుగడ సాఫీగా సాగేందుకు తను జీవించుతున్న ప్రాంతం కూడా తోడ్పడాలి. అతడి ఆలోచన తీరునుకూడా తనున్న ప్రదేశం ఎంతగానో ప్రభావితం చేస్తుంది. నేటికి సరియైన గృహ సదుపాయం లేక గుడిసెల్లో, కాలువల చెంతన, మురుకి కాలువ ప్రక్కన షెడ్స్‌ల వేసుకొని జీవిస్తున్న ప్రజలు 30-40% పైగా ఉన్నారంటే నమ్మబుద్ధికాదు. కడుపు నిండినవారు ఎన్నైనా ఆలోచనలు చేయవచ్చు. కడుపు నింపుకోవడానికి ఆహార అన్వేషణలో ఉంటే మిగతా విషయాలు ఎలా ఆలోచిస్తారో ఊహించవచ్చు. ఇప్పటికీ



# భారత దేశంలో పారిశుద్ధ్యం కొరకు తీసుకోంటున్న చర్యలు

భారతదేశం లో కనీస అవసరాలు తీరని జనం 30% మందిపైగా ఉన్నారని ప్రణాళిక సంఘం అంచనావేసింది. అయితే పేదరిక దిగువనున్న వారి శాతం గ్రామాలలో 38%, పట్టణ ఏరియాలో 28%, గాప్రకటించింది. అంటే ప్రతివారికి కనీస అవసరాలైన కూడు, గుడ్డ, నీడ ఉంటే మీగతా విషయాలను గూర్చి ఆలోచించ గలడు. ఆ కనీస అవసరాలను తీర్చుకొనేందుకే తన కాలం నంతా వెచ్చించటం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పారిశుద్ద్యం కొరకు తీసుకొంటున్న చర్యలను గూర్చి చూద్దాం!

భారత ప్రభుత్వం 2013-14 కు గాను పారిశుద్ధ్యపు పనుల నిమిత్తం 2500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. నిర్మల్ భారత్ అభియాన్ క్రింద నివాస ప్రాంతాలలోను, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించు కొనే నిమిత్తం మరో 2500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. ఇదే విధంగా పాఠశాలలోను, అంగన్ వాడి ప్రదేశాలలో, ఇళ్ళలోను మరుగు దొడ్లను నిర్మాణానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు 45 లక్షల టాయిలెట్లు/మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు ప్రణాళికలను తయారు చేశాయి.



ఈ నేపథ్యంలో పారిశుద్ధ్యాన్ని పాటించెందుకు శ్రీ బిందేశ్వర్ పాదక్ తన ఉద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాడు. బ్లాకు స్థాయి వరకు చేరిందని చెప్పవచ్చు. ఈ పారిశుద్ధ్య ఉద్యమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అంతర్జాతీయ, జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జిఓ లు కూడా భాగం పంచుకొంటున్నాయి. భారత ప్రభుత్వం మాన్యువల్ స్కావెంజింగ్‌ను నిషేదించింది. అయినా ఉత్తర ప్రాంత రాష్ట్రాలలో ఇంకా కొనసాగుతూనే ఉంది. భంగీవృత్తి అంటే పారిశుద్ధ్య కార్మికులు ఇంకా పురాతన పద్ధతులలో మలం నెత్తి మీద పెట్టుకొని మోయడం. ఇది చాలా హీనమైన పద్ధతి. దాదాపు మాన్యువల్ స్కావెంజింగ్ వృత్తిలో 2.3 కోట్ల మంది కొనసాగుతున్నట్లు అనధికార అంచనాల ప్రకారం తెలుస్తుంది. ఈ వృత్తి మనిషి మానవ హక్కులను హరించి వేసినట్లే. డ్రై లెట్రిన్‌లు పద్ధతి ఇంకా కొన్ని చిన్న చిన్న పట్టణాలలో కొనసాగుతూనే ఉంది. అంతేకాక బహిరంగ ప్రదేశాల్లో మలమూత్రం చేయడం ఇంకా 50% మంది అనుసరిస్తున్నారు. కారణం ఇండియాలో బహిరంగ మల విసర్జనకు పాల్పడేవారు 50% పైగా ఉన్నారు. అదే మన కంటే బీద దేశం అయిన బాంగ్లాదేశ్‌లలో బహిరంగ లేవటరీ పద్ధతి తో చేసేవారు కేవలం 2% మందే నని గణాంకాలు తెలుపుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో డ్రై లెట్రిన్ పద్ధతి ఉత్తర తెలంగాణలో కొనసాగుతుంది. ముఖ్యంగా వరంగల్ జిల్లా హనుమకొండలో మరియు ఇతర చిన్న పట్టణాలలో మాన్యువల్ స్కావెంజింగ్ ఉంది. కనుక దానిని తొలగించుటకు కృషి జరిగింది. కాని వారికి ప్రత్యామ్నయ వృత్తులను ఏర్పరిచి జీవనోపాధిని కల్పించుట ద్వారా మాత్రమే తొలగించవచ్చును. ఇది అధికారుల చిత్త శుద్ధిపైన ఆధార పడుతుంది.

త్వరలో 2007 మాన్యువల్ స్కావెంజింగ్ నిషేద చట్టం పూర్తి స్థాయిలో అమలు చేసి వారికి విముక్తి కలిగిస్తారని ఆశిద్దాం.

\- సి.ఎం.పి.



# జిల్లా శిక్షణా సభ్యుల వర్క్‌షాప్

**పంచాయితీ రాజ్ శాఖలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వార్డు సభ్యులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాల నిర్వహణపై జిల్లా శిక్షణా సభ్యులతో ది. 6.12.2013 తేదీన అపార్డ్‌లో ఒక రోజు ఓరియెంటేషన్ వర్క్‌షాపును పరిపాలన వికేంద్రీకరణ కేంద్రం నిర్వహించింది. ఈ వర్కషాపుకు పంచాయితీ రాజ్ శాఖ డిప్యూటి కమిషనర్ శ్రీ కొండయ్య శాస్త్రి హాజరై వర్క్‌షాపును ప్రారంభించారు.**

ఈ సందర్భంగా శ్రీ కొండయ్య శాస్త్రి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పొందిన అవగాహన సేకరించిన సమాచార ఫలాలు సర్పంచులుకు వార్డుమెంబర్లకు అందేలా చూడాలని జిల్లా శిక్షణా సభ్యులను కోరారు. ఈ వర్క్‌షాప్‌లో వార్డు మెంబర్లుకు పంచాయితీ సర్పంచులకు అందించే ముఖ్యాంశాలలో శిక్షణపై అంటే త్రాగు నీరు, ఆరోగ్యం, రోడ్ల నిర్మాణ పథకాలు అమలు చేయు విధానాన్ని, రోడ్ మేప్స్‌ను తయారు చేయడం వగైరా వాటిపై చర్చించారు. వారు శిక్షణలో సంబంధిత మెటీరియల్‌ను జి.ఓలను యిచ్చి వారికి సరియైన అవగాహన కలిగించే విధంగా కృషి చేయాలని సూచించారు. వార్డు మెంబర్స్ పంచాయితీ సర్పంచులు స్థానిక మహిళా సంఘాలు, అంగన్ వాడి, వర్కర్స్ పనులను సమన్వయం చేసి ఫలితాలు అందేట్లు చూడాలన్నారు. ఈ వర్క్‌షాప్‌ను సిడిపిఏ హెడ్ ప్రొఫెసర్ ఆర్. సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిపారు. ఆయా జిల్లాల నుండి వచ్చిన సి.ఇ.ఓలు, డి.పి.ఓ. ఎం.పి.డి.ఓలు మొదలైన అధికారులు పాల్గొన్నారు.

**- సి.ఎం.పి.**

# రాష్ట్ర జి.ఓ. – ఎన్.జి.ఓ.ల సమావేశం




**ప్రభుత్వం - స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వద్దకు చేర్చే విధంగా ప్రయత్నించాలని జి.ఓ-ఎన్ జిఓ కేంద్రం, (అపార్డ్) ఛైర్మన్ టి. గోపాలరావు అన్నారు. ఆయన 16.12.2013 రోజు అపార్డు లో జిఓ-ఎన్‌జిఓల రాష్ట్ర స్థాయి అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. జిల్లా స్థాయిలో సంబంధిత శాఖల సమన్వయం - సహకారాలతో ఎన్‌జిఓలు స్వచ్ఛందంగా వెనుకబడిన గ్రామాలలో తమ చొరవ తో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు నివేదికలు అందాయని శ్రీ గోపాల రావు చెప్పారు. మరింత చొరవ చూపి ఎన్.జి.ఓలు తమ కార్యకలాపాలను విస్తరించి చురుకుగా పనిచేసి పేదలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అపార్డ్ సి.డి.పి.ఎ. సెంటర్ హెడ్ ప్రొఫెసర్ ఆర్. సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు అపార్డు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణను అందిస్తోందని ఆయన వివరించారు.**

ఈ కార్యక్రమంలో జిఓ-ఎన్‌జిఓ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగేంద్ర స్వామి "గ్రామీణాభివృద్ధిలో స్వచ్ఛంద సేవ" పై మాట్లాడుతూ ఎన్‌జిఓలు నేడు వృత్తి నైపుణ్యులతో పనిచేసి సరియైన కార్యక్రమాలకు సహాయకారిగా ఉన్నాయన్నారు. కాని కేవలం 40-45% ఎన్‌జిఓలు మాత్రం పూర్తిస్థాయిలో పని చేస్తున్నాయని అన్నారు. మిగతా ఎన్‌జిఓలు సరైనరీతిలో నడవటం లేదని, చర్చల్లో పాల్గొన్న సభ్యులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పలు జిల్లాల నుండి స్వచ్ఛంద సేవా సంఘాల కో-కన్వీనర్స్ సమావేశంలో పాల్గొన్నారు.

**- సి.ఎం.పి.**








# జార్ఖాండ్ పంచాయతీ సర్పంచులకు అపార్డ్‌లో శిక్షణ

**దేశ పురోభివృద్ధికి పంచాయతీలే పట్టుకొమ్మలు. ఏ కార్యక్రమమైన విజయవంతమవ్వాలంటే గ్రామ పంచాయతీ సర్పంచులే ఆ కార్యక్రమంను అమలు పరుస్తేనే అది ఫలవంతమౌతుందని సిడిపిఏ ప్రొఫెసర్ ఆర్. సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆయన ఈ రోజు హైదరాబాద్‌లోని ఎ.ఎం.ఆర్. అపార్డ్ నందు జార్ఖండ్ నుండి వచ్చిన 26 మంది సర్పంచులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. స్థానికపాలన విజయవంతమైయ్యేందుకు మొట్టమొదటి పారిపాలనా విభాగం పంచాయతీయే కనుక ఆ పంచాయతీ సర్పంచులకు ప్రభుత్వాలు అమలు చేయుచున్న కార్యక్రమాల మీద అవగాహన చాల ప్రాముఖ్యమైనది. అంతేగాక పంచాయతీకి కావలసిన నిధులను సేకరించుకొనే మార్గంను, అభివృద్ధి కార్యక్రమాల మీద అవగాహన, సర్పంచుల పని తీరును ఎంతో మెరుగుపరుస్తుందని అన్నారు.**

ఈ శిక్షణా ప్రక్రియను అపార్డ్ 2010 లో ప్రారంభించింది. ఇప్పటివరకు జార్ఖాండ్ నుండి వచ్చిన రెండు బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. జార్ఖాండ్ నుండి వచ్చిన మూడోబ్యాచ్‌కు సర్పంచులు 26 మంది పాల్గొంటున్నారు. గతంలో జిల్లా పరిషత్ ఛైర్మన్స్, ఉప-ఛైర్మన్స్ లకు శిక్షణ నివ్వడం జరిగిందన్నారు. జమ్ము & కాశ్మీరు, మధ్యప్రదేశ్ నుండి వచ్చిన పంచాయతీ ప్రతినిధులకు కూడా అపార్డ్ గతంలో శిక్షణ నిచ్చి మంచి పేరు తెచ్చుకొంది. స్థానిక ప్రభుత్వాల పాలన లోనే ఎ.ఎం.ఆర్ అపార్డ్ నెం.1 శిక్షణా సంస్థగా గుర్తింపుపొందింది. సర్పంచుల శిక్షణలో డాక్యుమెంటరీ చిత్రాలు, షార్టు చిత్రాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును వివరించడం జరుగుతుందన్నారు. సర్పంచులను పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతున్న గ్రామాలకు తీసుకెళ్ళి ఫీల్డు సందర్శనలను గూడ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ ఐదురోజుల శిక్షణలో స్థానిక పాలనా ప్రభుత్వాలను గూర్చి - రాజ్యంగ చట్టాలు - పంచాయతీల పనితీరును పంచాయతీ విస్తరణ షెడ్యూల్డు ఏరియా (పిఇఎస్ఏ) సమగ్ర నీటి మేనేజ్‌మెంటు, ఇందిరా అవాజ్ యోజన, ఎంజిఎన్ఆర్‌జిఎస్, ఎన్ఆర్‌హెచ్ఎమ్, తదితర అభివృద్ధి కార్యక్రమాల మీద ఉపన్యాసాలను ఏర్పాటు చేశారు. ఈ రోజు మొదటి ఉపన్యాసం శ్రీ కె. చంద్రమౌళి ఐఏఎస్ (ఆర్) ఏఎమ్ఆర్ - అపార్డ్ "నాయకత్వం - లక్షణాలు ఉద్దేశ్యాలను" గూర్చి చెబుతూ నాయకత్వం మనం చేసే పని, సాధించిన విజయాల మీద ప్రజలు మద్దత్తు ఉంటుందని, ఎన్నికైన సర్పంచులు వెనుక ఎంతో మంది వారు చేసే కార్యక్రమాల కొరకు ఎదురుచూస్తుంటారని అన్నారు. ప్రతి విజయం వ్యక్తి చొరవ, ఆచరణ, చిత్తశుద్ధితో చేసే పని మీద ఆధారపడి ఉంటుందని వివరించారు. ఉన్న పరిస్థితుల ఆధారంగా నిధులు సేకరించుకొని ప్రజల అవసరాలను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఏ' అధికారులు ఎల్.బి.స్వామి, డాక్టర్ అంజనేయులు, కె. మాధురి తదితరులు, ఎన్.ఐ.ఆర్.డి. నుండి నిపుణులు పాల్గొన్నారు.

**- సి.ఎం.పి.**



# ద్రాక్ష పంట ఎంతో లాభదాయకం

## రైతులకు సూచనలు

**మీకు తెలుసా! ద్రాక్ష పళ్ళతో తయారయిన సెంటును వాడటం వలన మహిళలు తమ అసలు వయసుకంటే తక్కువ వయసు వారి లాగా వీరు కనబడుతున్నారని ఒక అధ్యయనంలో తేలింది. సమ వయస్కులయిన పురుషుల కంటే 6,7 సంవత్సరాలు చిన్నవారి లాగా వీరు కనబడుతున్నారని తేలింది. అయితే ఈ ద్రాక్ష పళ్ళ సెంటు పురుషుల పై ఎలాంటి ప్రభావాన్ని చూపించడం లేదని కూడా అధ్యయనకారులు అంటున్నారు. చికాగోలో 'స్మెల్ అండ్ టేస్ట్' సంస్థ జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది.**

ఈ సంస్థ డైరెక్టరు అలెన్‌హిర్ప్ కొద్దిమంది మహిళలను గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు బ్రకోలి, అరటిపండు. పుదీనా ఆకులు, లావెండర్‌లతో తయారయిన సెంట్లను వాడమన్నారు. ఇవి వాడినప్పుడు ఆ మహిళల్లో కొన్ని మార్పులు వచ్చినప్పటికీ, పురుషులు ఆ విషయాన్ని సరిగ్గా గుర్తించలేక పోయారని పరిశోధకులు అంటున్నారు. అయితే ద్రాక్ష పళ్ళ సెంటును వాడిన మహిళలు వయసును చెప్పమంటే వారు చెప్పిన వయసు ఆ మహిళల అసలు వయసు కంటే చాలా తక్కువగా ఉంది.

### ద్రాక్షపండు సౌందర్యానికి ఎంతో మేలు

ద్రాక్ష ఒక రకమైన పండ్ల చెట్టు, ఇది పుష్పించే మొక్కలైన వైటేసి కుటుంబంలోని వైటిస్ ప్రజాతికి చెందినది. ద్రాక్షలో ఇంచుమించు 60 జాతులున్నాయి. ఇవి ఎక్కువగా ఉత్తరార్థ గోళంలో ఎక్కువగా పెరుగుతాయి. ద్రాక్ష పండ్లను అలాగే తినవచ్చును లేదా వాటి నుండి పానీయాలు, సలాడ్లు, వైన్ తయారు చేయవచ్చును. ద్రాక్ష తోటల పెంపకాన్ని 'వైటి కల్చర్' అంటారు.

ద్రాక్ష ఆరోగ్యానికి, సౌందర్యానికి ఎంతో మేలు చేస్తుంది. ద్రాక్ష పండ్లలోని టన్నిన్, పాలిఫినాల్స్ క్యాన్సర్ సంబంధిత కారకాల పై పోరాడతాయి. శరీరంలో కొవ్వు స్థాయిని తగ్గిస్తాయి. ఇందులో శక్తివంతమైన యాంటి అక్సిడెంట్లు లభిస్తాయి. అంతేకాదు రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా సాయపడుతూ, గుండె కవాటాల పనితీరును మెరుగుపరుస్తాయి. ద్రాక్ష గింజల్లో ఉండే ప్రొనాంధో సైనిడిన్ అనే పదార్థం కాలేయాన్ని సంరక్షిస్తుంది. పెద్ద వయసు వారిలో సహజంగా తలెత్తే దృష్టి లోపాన్ని నియంత్రించి కంటి చూపును మెరుగుపరుస్తుంది. తలనొప్పితో బాధపడే వారికి ద్రాక్షలోని సుగుణలతో ఉపశమనం లభిస్తుంది.

### సౌందర్యం

ద్రాక్ష పండ్లలోని పాలిఫినాల్స్ శరీరంలో కొల్లాజిన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది చర్మ సంరక్షణకు ఉపయోగపడుతుంది. మేనిని కాంతిమంతం చేస్తుంది. వీటిల్లోని ఫైటో కెమికల్స్ కణాల క్షీణతను తగ్గించడంతో పాటు, శరీరంలోని వ్యర్థ పదార్థాలను బయటకు పంపించి వేస్తాయి. జీవం కోల్పోయిన జుట్టుకు ద్రాక్ష గింజలు చక్కని ఔషధంలా పని

చేస్తాయి. వాటిల్లోని ఫ్యాటీ ఆమ్లాలు శిరోజాలకు పోషణకు అందించి జుట్టు రాలే సమస్యను తగ్గిస్తాయి. దాంతో శిరోజాలకు మంచి నిగారింపు వస్తుంది. చర్మ సంరక్షణకు ద్రాక్షపండ్లు ఎంతగానో ఉపకరిస్తాయి. అందుకే వీటిని స్క్రబ్, మాయిశ్చరైజర్‌ల తయారీలో ఉపయోగిస్తున్నారు.

తాజా ద్రాక్షపళ్ళను గుజ్జులా చేసి మసాజ్ చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ఉపయోగాలున్నాయని అతిగా తినడం, సౌందర్య పోషణకు వినియోగించడం మంచిది కాదు. తగిన మోతాదు వాడకంలోనే అన్ని విధాల ఆనందం.

తెల్ల ద్రాక్ష, నల్లద్రాక్ష - రంగేదైనా కానివ్వండి. తినడానికి రుచిగా ఉండటమే కాదు, సౌందర్య పోషణలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. ద్రాక్షపండ్లు సహజ క్లెన్సర్లుగా పనిచేసి చర్మంపై ఉండే మురికిని పోగొడతాయి. కాబట్టి సౌందర్య నిపుణులు వీటిని చర్మ సంరక్షణలో భాగంగా అనేక రకాలుగా ఉపయోగిస్తారు.

ఎండలో ఎక్కువగా తిరిగితే ముఖం వాడిపోయినట్లవుతుంది. అలాంటి సమయంలో ఒక కప్పు తెల్ల ద్రాక్ష తీసుకొని వాటిని మెత్తగా చిదిపేసి ఆ గుజ్జులో టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలపండి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసి 10-15 నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో కడిగేయండి. మురికి పోయి ముఖం తేటగా అవుతుంది. సైజులో పెద్దగా ఉండే గింజల్లేని తెల్ల ద్రాక్షను తీసుకొని సగానికి కొయ్యండి. ఆ ముక్కతో ముఖమంతా సున్నితంగా రాయండి. కళ్ల కింద, పెదవుల చివర ఇలా ముడతలు పడటానికి ఎక్కువ అవకాశం ఉండే ప్రదేశాల్లో ఇంకొంచెం ఎక్కువ సేపు రాయాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీళ్ళతో ముఖం కడుక్కుని పొడి గుడ్డతో తుడుచుకోవాలి.

వయసు పెరగడం వల్ల వచ్చే ముడతల్ని ద్రాక్ష పండ్లు సమర్థంగా నిరోధిస్తాయి. రెండు చెంచాల ద్రాక్ష రసానికి ఒక టేబుల్ స్పూన్ చొప్పున పెరుగు, తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రుద్దండి. పావు గంట తర్వాత గోరు వెచ్చటి నీళ్ళతో కడిగెయ్యండి. ఆ మాస్క్ ముఖ చర్మాన్ని శుభ్రపరచి మృదువుగా ఉంచుతుంది.

ఒక టేబుల్ స్పూన్ ద్రాక్ష రసంలో గుడ్డులోని పచ్చసొన బాగా కలిపి ముఖానికి రాయండి. పది నిమిషాల తర్వాత చల్లటి నీళ్ళతో కడుక్కోండి. పొడి చర్మం గల వారికి ఈ చిట్కా బాగా పనిచేస్తుంది. అదే మీది జిడ్డు చర్మమైతే, పచ్చసొన స్థానంలో తెల్లసొన వాడితే సరిపోతుంది.

ద్రాక్షపంట ఆంధ్రప్రదేశ్‌లోని రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, చిత్తూరు, అనంతపూర్, జిల్లాలలో సాగవుతోంది.

*నేలలు :* ఉదజని సూచిక 6.5 నుండి 7.5 మధ్య ఉండి, లవణ సూచిక 1.0 డి.ఎస్ /మీ., వినిమయ సోడియం 15 శాతం, సున్నం 8.0 శాతం కన్నా తక్కువగా ఉండి, నీరు నిలువని, కనీసం ఒక మీటరు లోతుగల నేలలు ద్రాక్ష పంటకు అనుకూలమైనవి. పాలచౌడు, కారుచౌడు, ఉప్పుచౌడు, అధిక సున్నంగల సమస్యాత్మకమైన నేలలు ద్రాక్షకు పనికిరావు.

*నీరు :* నాణ్యమైన ద్రాక్ష కోసం నాణ్యత గల సాగునీరు అవసరం. ఉదజని సూచిక 6.5 నుండి 7.5 మధ్య లవణ సూచిక/ డిఎస్‌మీ సోడియం/ కాల్షియం, మెగ్నీషియం సారూప్య నిష్పత్తి 8 meg/లీ., అధికంగా మిగిలి ఉంటే కార్బొనేట్లు 1.25 meg/లీ, క్లోరైడ్స్ 4 meg/లీ., కన్నా తక్కువ ఉండాలి.

నాణ్యతా ప్రమాణాలు లోపించిన నేలలు, సాగునీరు వున్న ప్రాంతాలలో వేరు మూలాలు (Root Stocks) వేసుకొని ద్రాక్షను అంటుకట్టుకున్నట్లయితే కొంతవరకు ఉపయోగంగా ఉంటుంది.

*ప్రవర్థనము :* బాగా వేళ్ళు వచ్చిన మొక్కల ద్వారా లేదా వేళ్ళు రాని ముదురు కొమ్మలను ఒక్కొక్క పాదులో 2-3 నాటటం ద్వారా ప్రవర్థనం చేయవచ్చును.

*మొక్కలను నాటటం :* గింజలేని రకాలను 1.8 x 2.4మీ దూరంలో 60 x 60 x 60 సెం.మీ గుంతలను, గింజలున్న రకాలను 4.5 x 4మీ దూరంలో 90 x 90 x 90 సెం.మీ గుంతలను తీసి నాటుకోవాలి. మొక్కలను నాటటానికి ముందు చెదల నివారణకు మిథైల్ పెరాథియాన్ 2 శాతం పొడిని ఒక్కోగోతిలో 100 గ్రా. చల్లాలి.

**సాగులో ఉన్న ముఖ్య రకాలు-లక్షణాలు**

| రకం | సరాసరి దిగుబడి (టి/ఎ) | ముఖ్య లక్షణాలు |
|---|---|---|
| 1. థాంప్సన్ సీడ్‌లెస్ | 8-10 | గింజలు లేని రకం. తినటానికి, ఎండుద్రాక్ష తయారు చేయటానికి ఉపయోగపడుతుంది. పక్వానికి వచ్చిన తర్వాత ద్రాక్ష గుత్తులు లేత పసుపు నుండి బంగారు వర్ణంలో ఉంటాయి. దీనిలో చక్కెర 20-27 శాతం, ఆమ్లం 0.5 నుండి 0.6 వరకు ఉంటుంది. |
| 2. తాస్ -ఎ-గణేష్ | 8-10 | గింజలేని రకం. ద్రాక్ష గుత్తిలోని కాయలు థాంప్సన్ సీడ్‌లెస్ కన్న పొడవుగా ఉంటాయి. మిగతా అన్ని లక్షణాలు థాంప్సన్ సీడ్‌లెస్‌ను పోలి ఉంటాయి. |
| 3. అనాబ్ -ఇ-షాహి | 20-26 | గింజ గల ద్రాక్ష గుత్తులు మధ్యస్థ సైజు నుండి పొడవుగా ఉంటాయి. తోలు గుజ్జుకు అంటుకొని ఉంటుంది. గుజ్జు బిరుసు (క్రిస్ప్)గా ఉంటుంది. దీనిలో చక్కెర శాతం 14-16 వరకు, ఆమ్ల శాతం 0.5 నుండి 0.6 వరకు ఉంటుంది. |
| 4. దిల్‌కుష్ | 18-22 | గింజ గల ద్రాక్ష. గుత్తిలోని కాయలు పొడవుగా ఉండి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. మిగతా లక్షణాలు అనాబ్.ఇ. షాహిని పోలి ఉంటాయి. |
| 5. కిస్‌మిస్ చర్ని | 8-10 | గింజలే కాకుండా, నల్లరంగులో ఉంటుంది. తినటానికి అనువైన రకం. మంచి నాణ్యత ఉంటుంది. దీనిలో చక్కెర శాతం 20-22 శాతం, ఆమ్లం 0.5 నుండి 0.8 శాతం వరకు ఉంటుంది. |

| | | |
|---|---|---|
| 6. కిస్మిస్ రోజ్‌విజ్ | 7-8 | గింజలేకుండా, గులాబి రంగులో ఉంటుంది. తినటానికి అనువైన రకం. నాణ్యత బావుంటుంది. దీనిలో చక్కెర శాతం 18-20 శాతం, ఆమ్ల శాతం 0.7-0.8 వరకు ఉంటుంది. |
| 7. ఫ్లెమ్ సీడ్‌లెస్ | 8-9 | గింజలేకుండా ముదురు గులాబి రంగులో ఉంటుంది. మంచి నాణ్యతతో తినటానికి అనువుగా ఉంటుంది. దీని గుజ్జు తియ్యగా, పండు గుండ్రంగా ఉంటుంది. చక్కెర శాతం 20-22, ఆమ్ల శాతం 0.3-0.5 వరకు ఉంటుంది. |
| 8. బెంగ్లూర్ బ్లూ | 10-11 | గింజతో గల నీలం రంగులో ఉంటుంది. రసాయనికంగా ఉపయోగపడే రకం. చక్కెర శాతం 16-18 శాతం, రసం 70-75, ఆమ్లశాతం 0.8-1 వరకు ఉంటుంది. |
| 9. పూస నవరంగా | 9-10 | గింజతో, నీలంరంగులో ఉండే సంకర జాతి రకం. నాణ్యత బాగుంటుంది. రసానికి అనువైనది. రసం శాతం 65-70 శాతం, ఆమ్లశాతం 0.7 నుండి 0.8 వరకు ఉంటుంది. |
| 10. జిన్‌ఫాండెల్ | 6-7 | గింజతో, ఎరుపు రంగులో ఉంటుంది. వైన్ తయారీకి అనువైనది. |
| 11. షిరాజ్ | 6-8 | గింజలతో, ఎరుపు రంగులలో ఉండే ఈ ద్రాక్ష వైన్ తయారికి అనువైన రకం. |

*తీగలను పాకించే విధానం :* ద్రాక్ష తీగలను పాకించడం వలన మొక్కలు కత్తిరించడానికి, సస్యరక్షణ మందులను పిచికారి చేయటానికి, పండ్లు కోయటానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో 'వై' పద్ధతి, మాములు పందిరి పద్ధతి కన్న అనువుగా ఉంది. బాగా ధృడంగా, ఏపుగా పెరిగే తీగెను ఎన్నుకొని, దానికి ఒక బొంగును ఊతమిచ్చి పందిరి మీదికి ఎక్కించాలి. ఆకు మొదలులో వచ్చే చిరు కొమ్మలను (చిగురు) త్రుంచాలి. ముఖ్యంగా పాకించే (ఆకుమొగ్గ) తీగను, పందిరికి 15 సెం.మీ దగ్గరలో ఉన్నప్పుడు కాండపు కొనను గిల్లాలి. రెండు తీగలు వస్తే వాటిని ఎదురెదురుగా ఉండేటట్లు పందిరి ఇనుప తీగల మీదకు పాకించాలి. ఈ రెండు పిలకలు ముఖ్యమైన కొమ్మలుగా తయారవుతాయి. వీటి నుండి మరల ప్రక్క కొమ్మలు 40-45 సెం.మీ దూరంలో ఉండేటట్లు పెంచాలి. ముఖ్య కొమ్మలను తూర్పు-పడమర దిశల్లో ప్రాకించటం వలన సూర్యరశ్మి తాకిడి నుంచి పంటను రక్షించవచ్చును.

*కొమ్మలు కత్తిరించటం (ప్రూనింగ్)* : హైదరాబాద్ చుట్టు ప్రక్కల సంవత్సరానికి రెండుసార్లు అనగా ఒకసారి వేసవిలోను (మార్చి - ఏప్రిల్ మాసాల్లోను) కొమ్మలను కత్తిరించాలి. శీతాకాలం కత్తిరింపులు అయిన తర్వాత హైడ్రోజన్ సైనమైడ్ (డార్మెక్స్) 1.5-2.0% చొప్పున కొమ్మల చివరి మూడు కణుపుల మీద పూయాలి. కొమ్మలు కత్తిరించిన 40 నుంచి 60 రోజుల లోపల పూలో గెలల (ఫ్రూట్‌బడ్) వ్యత్యాసాలు ఏర్పడతాయి. కావున ఈ సమయంలో నత్రజని ఎరువులు వేయరాదు. సెప్టెంబర్-అక్టోబరు మాసాల్లో కాపు కోసం కొమ్మలను కత్తిరించాలి. బాగా ముదిరిన కొమ్మలను కత్తిరించి ఆకులను పూర్తిగా తీసివేయాలి. అనాబ్ -ఇ-షాహి రకానికి 5 నుండి 7 కణుపులు ఉండేటట్లు, సీడ్ లెస్ రకానికి 5-12 కణుపులు ఉండేటట్లు కత్తిరింపు చేయాలి. మబ్బులు, వర్షంలేని వాతావరణంలో ఈ కత్తిరింపులు చేయాలి. లేకపోతే త్వరగా వ్యాప్తి చెందుతాయి.

### కాపు కొచ్చిన తోటలకు ఎరువులు కిలోల్లో సంవత్సరానికి

| ఎరువులు | నత్రజని | భాస్వరం | పొటాష్ |
|---|---|---|---|
| 1. సేంద్రియపు ఎరువులు | 80 కేజి | 80కి॥ | 160 |
| 2. రసాయనిక ఎరువులు | 120 | 120 | 240 |
| మొత్తం పోషక పరిమాణం | 200 | 200 | 400 |

### పంట వివిధ దశలలో వేయాల్సిన ఎరువుల మోతాదు

| వివిధ దశలు | నత్రజని కేజీ/ఎ | భాస్వరం కేజి /ఎ | పొటాష్ కేజి /ఎ |
|---|---|---|---|
| *వేసవి కత్తిరింపుల తర్వాత* | | | |
| 1. కొమ్మ పెరుగుదల (0-30 రోజులు) | 40 | 40 | - |
| 2. పూమొగ్గ వ్యత్యాసం (31-60 రోజులు) | 20 | 80 | 40 |
| 3. కొమ్మ ముదురు దశ (61-120 రోజులు) | - | - | 80 |
| *శీతాకాలం కత్తిరింపుల తర్వాత* | | | |
| 4. కొమ్మ పెరుగుదల (1-40 రోజులు) | 40 | 20 | - |
| 5. పూ మొగ్గలు విచ్చుకున్నప్పటి నుంచి పిందె కట్టే వరకు (41-71 రోజులు) | 20 | 40 | 80 |
| 6. పిందె పెరుగుదల (71-105 రోజులు) | 60 | - | 80 |
| 7. పిందె మెత్తబడినప్పటి నుంచి కోతవరకు | - | - | 80 |
| 8. కోతతర్వాత (720 రోజులు) | 20 | 20 | 40 |
| ఈ ప్రాంతానికి సిఫార్సు చేయబడిన మోతాదు కిలోలు /ఎకరానికి | 200 | 200 | 400 |

ఈ ప్రధాన పోషకాలే కాకుండా, అవసరం మేరకు జింకు మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాలు కూడా వేసుకోవాలి.

*ద్రాక్ష గుత్తుల పరిమాణం, నాణ్యత పెంచటం :* థాంప్సన్ సీడ్‌లెస్‌లో పండు పరిమాణం, నాణ్యత పెంచడానికి జిబ్బరిలిక్ యాసిడ్ అనే హార్మోన్‌ను పంటపై సిఫార్సు చేసిన విధంగా ఉపయోగించాలి.

మొగ్గలు చిలకపచ్చరంగులో ఉన్నప్పుడు (శీతాకాల కత్తిరింపుల నుండి 20-25 రోజుల తర్వాత) 10 పి.పి.యం. జి.ఎ. పిచికారి చేయాలి.

ఆ తరువాత 5-6 రోజులకు మరల పూమొగ్గలను 15 పి.పి.యం. జి.ఎ. ద్రావణంలో ముంచాలి.

పూమొగ్గలు విచ్చుకొనే దశలో వాటిని 40 పి.పి.యం.జి.ఎ ద్రావణంలో ముంచాలి. పండ్ల పరిమాణం 7-8 మి.మీ. ఉన్నప్పుడు 2 పి.పి.యం, సి.పి.పి.యు మరియు 40 పి.పి.యం జి.ఎ ద్రావణంలో గుత్తులను ముంచాలి. ఇలా చేయటం వలన పండ్ల రంగును, పరిమాణాన్ని పెంచవచ్చు.

కాండం పై 0.5 నుండి 1 సెం.మీ వెడల్పు బెరడు తీయటం వలన పండ్ల పరిమాణం, గుత్తి నాణ్యత కూడా వృద్ధి అవుతుంది. ఈ పద్ధతినే 'గర్డిలింగ్' అంటారు.

*కోత మరియు ప్యాకింగ్ :* ద్రాక్ష పండ్లు తీగపైనే పక్వానికి వచ్చినప్పుడు కోస్తారు. ఎందుకంటే పండ్లు కోసిన తర్వాత దాని పక్వ దశలో ఏమీ మార్పు రాదు. పిందె పడినప్పటి నుండి పక్వానికి వచ్చే కాల వ్యవధి రకం, పంట దిగుబడి వాతావరణం మొదలైన అంశాలపై ఆధారపడి ఉంటుంది.



సాధారణంగా ద్రాక్ష గుత్తిలోని చివరి పండు మెత్తగా, తీయగా ఉంటే గుత్తి కోతకు వచ్చినట్లు సూచన. తెల్ల ద్రాక్ష బాగా తయారయినప్పుడు అంబర్ రంగులోకి మారుతుంది. అలాగే రంగు ద్రాక్ష బాగా రంగు వచ్చిపైన బూడిద వంటి పొడితో సమానంగా కప్పబడినట్లు కనబడుతుంది. పండ్లలో మొత్తం కరిగే ఘన పదార్థాలు కూడా పండు పరి పక్వాన్ని సూచిస్తాయి. అనాబ్ఇ-షాహి 18-20 డిగ్రీలు, థాంప్సన్ సీడ్‌లెస్ 21-22 బ్రిక్స్ రాగానే కోయవచ్చును.

## సస్యరక్షణ చర్యలు

*1. ఫ్లీ బీటిల్స్ :* వీటి ఉధృతి సెప్టెంబరు - నవంబరు మాసాల్లో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలపు కత్తిరింపుల తర్వాత వచ్చే చిగుర్లను తినటం వలన పంటకు నష్టం కలుగుతుంది. వీటి నివారణకు వర్షాకాలంలో వదులుగా ఉన్న బెరడును తీసి వేయాలి. క్లోరోపైరిపాస్ 2.0 మి.లీ లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలి.

*2. పిండి పురుగులు (మీలీ బగ్) :* జనవరి-మార్చి మాసాలలో ఎక్కువగా ఆశిస్తుంది. ఈ పురుగు రసం పీల్చటం వలన కొమ్మలు పెరగవు. ఆకులు ముడతలు పడి ఉంటాయి. వీటి నివారణకు డైక్లోరోవాస్ 2 మి.లీ.ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

*3. లద్దె పురుగు (శనగ పచ్చ పురుగు మరియు పొగాకు లద్దె):* వీటి ఉధృతి నవంబరు - మార్చి మాసాల్లో ఎక్కువగా ఉంటుంది. ఇవి గెలలను, కాయలను, కత్తిరిస్తాయి. కాయలకు రంధ్రాలు చేస్తాయి. వీటి నివారణకు పొగాకు లద్దె పురుగు గ్రుడ్ల సముదాయాన్ని గుర్తించి ఏరి వేయాలి. కొమ్మ చివరి భాగాన్ని త్రుంచాలి. లద్దె పురుగులను చేతితో ఏరివేయాలి. లింగాకర్షణ బుట్టలను ఎకరానికి 4 వంతున పందిరిపైన 1.5 అడుగుల ఎత్తున కట్టుకోవాలి. క్లోరోపైరిపాస్ 2.5మి.లీను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

*4. కాండం తొలిచే పురుగు :* దీని ఉధృతి జూలై-ఏప్రిల్ మాసాల్లో ఎక్కువగా ఉంటుంది. దీని వలన మొక్కలు బలహీనపడి కాపు తగ్గుతుంది. దీని నివారణకు డైక్లోరోపాస్ 5 మి.లీ.ను రంధ్రానికి ఇంజెక్ట్ చేసి మూసి వేయాలి.

## తెగుళ్ళు

*1. పక్షి కన్ను తెగులు (ఆంత్రాక్నోస్) :* ఈ తెగులు 20 రోజుల కన్నా తక్కువ వయస్సు కలిగిన ఆకులను, ఆకు తొడిమలను, కొమ్మలను, తీగలను ఆశిస్తుంది. తెగులు సోకిన ఆకుల మీద గుండ్రని చిన్న మచ్చలు ఏర్పడి, వీటి మధ్యభాగం నల్లగాను, మచ్చల అంచుల భాగం పసుపురంగులో ఉంటుంది. తీగల మీద, లేత కొమ్మల మీద గుండ్రని లేత గోధుమ రంగు మచ్చలు ఏర్పడుతాయి. దీని నివారణకు కార్బండిజమ్ 1గ్రా/1లీ, కాపర్ ఆక్సిక్లోరైడ్ 50wp - 3 గ్రా / 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

*2. మజ్జిగ తెగులు (డౌనీ మిల్డ్యూ) :* ఈ తెగులు కత్తిరింపులు చేసిన 20-75 రోజుల వయస్సు కలిగిన ఆకులను, కొమ్మలను ఆశిస్తుంది. ఆకుల క్రింది భాగాన తెల్ల బూజు ఏర్పడుతుంది. మచ్చలు పెరిగి పెద్దవై ఒకదానిలో ఒకటి కలిసి పోయి, ఆకు అంతటా వ్యాపించి ఆ తర్వాత ఆకులు ముదురు గోధుమ రంగుగా మారి ఎండి రాలిపోతాయి.

దీని నివారణకు 1) కాపర్ ఆక్సిక్లోరైడ్ - 50wp - 3 గ్రా / 1 లీటరు, 2) ఒక శాతం మిశ్రమాన్ని ఒక కిలో కాపర్ సల్ఫేట్‌ను 50 లీటర్ల నీటితో, ఒక కిలో సున్నం 50 లీటర్ల నీటితో విడివిడిగా కలిపి 1 శాతం బోర్డు మిశ్రమం వాడాలి.

- ఎమ్. మొగలయ్య
*సిఎన్ఆర్ఎమ్, అపార్డ్*

# బంజరు భూముల్లో బంగారం పండును.... ఇందిర జలప్రభ ఓ సామాజిక ప్రగతి



**భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలలోని 80% పేదలు భూమి (వ్యవసాయం) ప్రధాన జీవన వనరుగా జీవిస్తున్నారు. భూమి ప్రకృతి సహజంగా లభించిన వనరు. జనాభాతో పాటు ఇది పెరగదు కాబట్టి అందుబాటులో, నిరుపయోగంగా వున్న భూమిని సాగుకు యోగ్యంగా చేయటంతోపాటు దానిలోనే అధిక ఉత్పాదకత వచ్చే విధంగా వ్యవసాయ విధానాలను రూపొందించడం చాలా అవసరం.**

గ్రామీణ ప్రాంతాలలో భూమిని కలిగి వుండడం సమాజంలో ఆదాయానికి, స్తోమతకు, సంపదకు రైతు గౌరవం పొందడానికి చిహ్నంగా భావిస్తారు.

భూమి సహజంగా తాత తండ్రుల నుండి వంశపారంపర్యంగా గానీ, రాజుల నవాబుల కాలంలో అందించిన సేవలకు బహుమతిగా ఇచ్చిన ఇనాం భూములుగా గానీ, ఇతరుల నుండి సొంతంగా కొనుగోలు చేయడం ద్వారా గానీ, ప్రభుత్వం ద్వారా చట్టబద్ధ హక్కుగా అయిన పేద ప్రజలకు పంపిణీ భూమిగా గానీ లభిస్తుంది.

ఈ విధంగా లభించిన వీటిలో చాలా వరకు సాగుకు యోగ్యంగా లేకపోవడం, ఒకవేళ సాగులో వున్నా సరియైన నీటి లభ్యత లేక తక్కువ దిగుబడి ఇచ్చే భూములు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల భూములను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో 2005లో "సమగ్ర భూమి అభివృద్ధి పథకం" ఇందిర ప్రభపేరుతో వేలాది ఎకరాలను 9, 10, 13 వంటి వార్షిక ప్రణాళికల ద్వారా అభివృద్ధి చేసింది.

### ఎక్కడ మొదలైంది?

ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలలో అత్యధిక నీటి వినియోగం, రసాయనిక ఎరువుల వాడకం, అధిక పెట్టుబడులతో వ్యవసాయం భారం అవుతున్న దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం నీటి వసతితో కూడిన సుస్థిర వ్యవసాయ విధానాలకు అనుసంధానం చేస్తూ 2011 అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా "ఇందిరజలప్రభ బృహత్తరమైన సమగ్ర భూమి" అనే అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెం మండలం కాసిగుండ్ల తండాలో ప్రారంభించారు.

### ఇందిర జలప్రభ దేనికి ?

- షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అసైన్డ్ వ్యక్తిగత భూములను సాగుకు అనువుగా అభివృద్ధి పరచడం.
- నీటి వసతులు కల్పన, తద్వారా భూములలో ఉత్పాదకత పెంచుకునే విధంగా తయారుచేయడం.
- సహజ వనరులను సక్రమంగా వినియోగించుకునే దశలో మైక్రో ఇరిగేషన్ పద్ధతులైన బిందు సేద్యం, తుంపర సేద్యం విధానాలను అమలుచేయడం.
- సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా భూమి, నేలలో తేమ సంరక్షణ, ఆహార భద్రతలను అందించే విధంగా స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఆదాయాలను దృష్టిలో వుంచుకుని పంటలను ఎంపిక చేసి సమిష్టి వ్యవసాయ విధానాలను, అనుసరించేలా లబ్ధిదారులను ప్రోత్సహించడం.
- నీటి వనరులను సమష్టిగా ఉపయోగించుకుని ఉమ్మడి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం.

దళితులు (ఎస్సీ, ఎస్టీ)లకు చెందిన అసైన్డ్ భూములు, బంజరు భూములు, సాగులో వున్న పట్టా భూములు ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పరచిన సొంత భూములను తీసుకుంటారు.

### ఆశిస్తున్న ఫలితాలు

పథకం పరిధిలోని భూములు చెట్ల పచ్చదనంతో నిండి, భూములు ఉత్పాదకతను పెంపొందించటానికి అవసరమైన అన్ని పనులు చేపట్టే పరిస్థితి ఉండాలి.

పథకం పరిధిలోని భూములన్నీ కుటుంబ ఆహారం, పంట చెరకు, పశుగ్రాసం వంటి అవసరాలను తీర్చేలా పశుపోషణతో కూడిన వైవిధ్య వ్యవసాయ విధానంలో వుంటాయి.

- జీవనోపాధులు పెంపొందించడం
- వలసలు పూర్తిగా తగ్గించడం
- ఏడాదికి ఎకరాకి రూ. 25,000/- తగ్గకుండా ఆదాయం

### ఎవరికోసం ఈ కార్యక్రమం...?

- లబ్ధిదారులు తప్పనిసరిగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు వర్గాలకు చెందిన వారై ఉండాలి. ఈ లబ్ధిదారులు భూములు ఉపాధి హామీ పథకం భూమి విలువ తెలిపే జాబితా నందు గుర్తించబడి ఉండాలి.
- నేడు సాగు భూములను కూడా తీసుకోచ్చు.
- ఇందిరప్రభ లబ్ధిదారులు ఆర్ఐడిఎఫ్, 13,15 నందు గుర్తించబడిన రైతులై

ఉండి, ఇందిర జలప్రభ పథకం నందు పేర్కొన్న పనులను పొందలేని వీరు కమీషనర్ గ్రామీణాభివృద్ధి సంస్థ, హైదరాబాద్ వారి ప్రత్యేక అనుమతితో ఇందిరజలప్రభ లబ్ధిదారులుగా గుర్తించబడతారు.

- గిరిజన ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యాలు ఉన్న భూములను తీసుకోవచ్చు.
- షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు లాండ్ ఇన్వెంటరీకి బయట ఉన్న భూములను తీసుకోవచ్చు.

## బీడు భూములు గుర్తింపు

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు వర్గాలకు చెందిన బీడు భూములు, సాగులో ఉన్న భూములు, ఉపాధి హామీ కింద అభివృద్ధి చేసిన సొంత భూములును ఒకే క్షేత్రంగా ఏర్పరచాలి. ప్రతి క్షేత్రం సుమారు 10 నుండి 250 ఎకరాలు పరిధిలో ఉండాలి. 250 ఎకరాల కంటే ఎక్కువగా ఉన్నచోట అనువుగా క్షేత్రాలు తయారు చేసుకోవాలి. ప్రతి క్షేత్రంలో ఉమ్మడి ప్రయోజన బృందాలు (సిఐజి) ఏర్పాటు చేయాలి. ఆ బృందం ద్వారా క్షేత్రంను గుర్తించాలి. ఈ బృందం ప్రతి క్షేత్రంలో జరగవలసిన భూమి అభివృద్ధి పనులను గుర్తిస్తారు. ప్రతి క్షేత్రం కనీసం ఇద్దరు లబ్ధిదారులు ఉండాలి. ప్రతి సిఐజి నుండి నీటి వసతి (బోర్‌వెల్) పరిధిలో ఉన్న రైతులను బోర్‌వెల్ వినియోగదారుల బృందాలుగా పిలుస్తారు. ప్రతి బియుజి నీటి వసతిని ఉమ్మడిగా వాడుకోవాలి. ప్రతి బృందానికి ఒక నాయకుడిని ఎన్నుకోవాలి.

## అమలు చేయడం ఎలా?

అమలు ప్రక్రియ సమర్థవంతంగా ఉండేందుకుగాను కార్యక్రమంలో దశలవారీ అమలు విధానం పాటించడం అవసరం. ఆ మేరకు ప్రతిపాదిస్తున్న నాలుగు కీలక దశలు :

1. సన్నాహక దశ, 2. ప్రణాళిక దశ,
3. అమలు దశ, 4. పటిష్టపరిచే దశ

## ఉమ్మడి ప్రయోజనాల బృందం

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన వారి బీడు భూములకు అభివృద్ధి చేసేందుకు ఉమ్మడి చర్య అవసరం, కాబట్టి పథకం అమలవుతున్న క్షేత్రాలలోని లబ్ధిదారులందరు ఒక ఉమ్మడి సంఘంగా ఏర్పాటు కావలసిన అవసరం ఉన్నది. ఈ ఉమ్మడి చర్య ద్వారా క్షేత్రాల్లో వున్న భూమి యజమానులందరినీ కలిపి అందరికీ ఆమోద యోగ్యమైన గ్రూపు ఏర్పాటు చేయాలి. వీటినే "ఉమ్మడి ప్రయోజనాల బృందాలు" లేదా 'సిఐజి' లు అని అంటారు. ఇలా ఏర్పడిన ఉమ్మడి ప్రయోజనాల బృందాలు భూమి అభివృద్ధి బాధ్యతలను వ్యక్తిగతంగానూ, ఉమ్మడిగానూ పంచుకోవడం జరుగుతుంది. ఉమ్మడి ప్రయోజనాల బృందం నుండి ఒకరిని నాయకుడుగా ఎన్నుకుంటారు. ఆ గ్రూపులో మహిళా లబ్ధిదారులు ఉన్నట్లయితే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి.

- ఉమ్మడి ప్రయోజనాల బృందం 15 రోజులకొకసారి సమావేశం కావాలి.
- తమ క్షేత్రాలలోజరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించుకోవడం తోపాటు జరగాల్సిన పనులకు ప్రణాళిక తయారుచేసుకోవాలి.
- బోరుబావి వినియోగ దారుల సంఘాలను సరియైన పద్ధతిలో సమన్వయపరచాలి.



- క్షేత్రాలలోని సభ్యులందరూ నీటి వనరులను ఉమ్మడిగా వినియోగించుకోవడానికి ఒక ఒప్పందం చేసుకోవాలి.
- క్షేత్రాలకు సంబంధించి ఎన్ని బోర్లు ఉన్నా అది ఉమ్మడి ఆస్తిగా భావించి ఉపయోగించుకోవాలి.
- క్షేత్రాలలోని భూముల అభివృద్ధి సరిగా జరుగుతున్నదా లేదా అని సమీక్షించుకోవాలి.
- బియుసి గ్రూపుల నిర్వహణ తమ విధులను సక్రమంగా వినియోగించుకొంటున్నదీ లేనిదీ పర్యవేక్షణ చేసుకుంటూ వుండాలి.
- బియుజి వారు తమ భూములలో వేసే పంటలు ఎంపిక చేసుకొనే సమయంలో ఎక్కువ నీరు వినియోగించుకునే పంటలు ఎంపిక చేసుకోకుండా తక్కువ నీటినే వినియోగం, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకొనే విధంగా బియుజి వారికి అవగాహన కల్పించాలి.

## ఉమ్మడి ప్రయోజనాలు ఉన్న బృందం

బోర్‌వెల్ పంప్‌సెట్ ఫల, పుష్ప వనాల పెంపకం ఎం.ఐ.పి. ప్రజలు, భూమి, నీరు అందరూ కలిసి ఉపయోగించుకొనేటట్లు చూపించాలి.

## బోరు బావి వినియోగదారుల సంఘం

ఒక బ్లాకులోని లబ్ధిదారులందరూ ఒక గ్రూపుగా ఏర్పాటు అవుతారు. అలాగే ఒక బోరుబావికి ఎంత నీటి లభ్యత ఉన్నదో అంచనా వేసుకుని ఆ నీటి ద్వారా ఎంత భూమిని సాగు చేయవచ్చో ఆ క్షేత్రం పరిధిలోని రైతులందరూ ఆ బోరుబావి క్రింద గ్రూపులుగా పరిగణణలోనికి తీసుకొనవచ్చు. వీరినే ఆ బోరుబావికి సంబంధించిన "బోరుబావి వినియోగదారుల సంఘాలుగా" ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీటిని 'బియుజి' గ్రూపులు అంటారు.

## బియుజి గ్రూపుల ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ముందుగా భూమి ఎంత విస్తీర్ణం ఉన్నది, ఎన్ని బోర్లు విజయవంతం అయ్యాయి. నీటి వనరుల లభ్యత ఎంత ఉన్నది అన్నదానిని బట్టి బియుజి గ్రూపులను రూపొందించాలి.

***ఉదా:*** ఒక క్షేత్రంలో 40 ఎకరాల భూమి ఉన్నట్లయితే అందులో 4 బోరు పాయింట్లకు గానూ, 3 పాయింట్లు మాత్రమే విజయవంతం అయినట్లయితే ఆ మూడు పాయింట్లలో ఏ బోరు బావి క్రింద ఎంత నీటి సామర్థ్యం ఉన్నదో తెలుసుకుని ఆ నీటి సామర్థ్యాన్ని బట్టి ఆ బోరు బావి గ్రూపును ఏర్పాటు చేయాలి. వీరు ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలి. బోరు బావిని బట్టి ఏర్పడిన సంఘాలు ప్రతి ఒక్కటి ఒక్కొక్క బ్యాంకు ఖాతా నిర్వహించాలి. బియుజి గ్రూపులను ఏర్పాటు చేసుకున్న తర్వాత గ్రూపుకు ఇద్దరు లీడర్లను ఎన్నుకుని గ్రూపుకు ఒకే పేరు నిర్ణయించుకోవాలి.

**సమాచారసేకరణ,**

**మాలతి, (రూరల్‌మీడియా) ఫోన్... 9440595858**

Printed & Published by: G.D. Priyadarshini, Director, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : G.D. Priyadarshini**



ఇందిరమ్మ పచ్చతోరణం కార్యక్రమంలో గుంటురు జిల్లా, పిరింగి పురం మండలం మునగపాడు గ్రామంలో
లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్





డిసెంబర్ 19-23 తేదిలలో అపార్డులో జరిగిన జార్ఖండ్ రాష్ట్ర గిరిజన సర్పంచుల శిక్షణా ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న
అపార్డు డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఏ.ఎస్. వేదికపై అపార్డ్ సి.డి.పి.ఏ. సెంటర్ హెడ్ ప్రా॥ ఆర్. సూర్యనారాయణ రెడ్డి



22-12-2013 తేదిన నూతనంగా ఎంపికైన ఆర్.డబ్ల్యు.ఎస్.& ఎస్ అసిస్టెంట్ ఎగ్జికూటివ్ ఇంజినీర్లకు
ఇండక్షన్ శిక్షణా ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా॥ సి. నాగరాజు.

Regd. No. HSE/929/2014-2016
Sthanika Palana
RNI No. APTEL /27888/ 2009
No. AP/HSE-03/WPP/2013-2014




# గ్రామాలకు చేయూతనిచ్చిన గణతంత్ర్యం

తాజా సమాచారం కోసం www.apard.gov.in
మరియు YouTube facebook /amrapard
టోల్ ఫ్రీ నెం.: 1800 425 7070